Issued on 9—8—1956

6 SEP 1956
ANDH[illegible] [illegible]LATURE

THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

DEBATES

OFFICIAL REPORT

FRIDAY, 29TH JULY, 1955.

VOLUME VI— No. 2.

CONTENTS

			Pages
I.	QUESTIONS AND ANSWERS	...	151 — [illegible]
II.	ADJOURNMENT MOTION RE:		
	EVICTION OF TENANTS FROM TEMPLE LANDS		[illegible]
III.	BUDGET FOR THE YEAR 1955—56:		
	VOTING OF DEMANDS FOR GRANTS—(contd.)		
	DEMAND No. XXVII — ELECTRICITY	...	[illegible] — [illegible]
	DEMAND No. XXIV—CIVIL WORKS-WORKS		[illegible] — [illegible]
	Paper laid on the table of the House	...	[illegible] — [illegible]

PRINTED BY DALTON & [illegible]
FOR THE SUPERINTENDENT, [illegible]
ANDHRA STATE, [illegible]

[illegible]

THE ANDHRA LEGISLATIVE ASSEMBLY.

Friday, 29*th July* 1955.

The House met in the Assembly Hall, Kurnool, at eleven of the clock, Mr. Speaker (The Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

QUESTIONS AND ANSWERS.

Short Notice Starred Questions.

73A—

*1279-A. Q.—SRI V. VISWESWARA RAO :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:—

(a) whether the Government have received reports from the Collector on Budameru Floods and the breaches caused to the Budameru bunds; and

(b) if so, the steps taken by the Government to repair these breaches ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) Yes.

(b) Instructions were issued by the Government to the Chief Engineer (Irrigation) to close the breaches and to strengthen the flood banks immediately. All breaches closing works and strengthening low places would have been completed in all respects by now.

SRI V. VISWESWARA RAO :—మీకు కలెక్టరుగారి దగ్గరనుండి ఎప్పుడు reports వచ్చినాయి? Reports వచ్చినప్పటికీ జూన్ ఆఖరువరకు కూడా ఎందుకు చర్య తీసుకోలేదు? ఈ లోపున వచ్చినటువంటి వర్షాలు గ్రామాలలో కొన్ని నష్టాలుకూడా కలుగజేసినవి. వాటివిషయము మేమైనా వివరాలు చెప్పతారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఇప్పుడీ పనంత పూర్తి అయి పోయింది. ఎప్పుడో డిసెంబరు నెలలో instructions యిచ్చినారు. కాని, పని చురుకుగా జరిగింది. ఈమధ్యనే పూర్తిఅయింది.

MR. SPEAKER :—As these two questions Q. 73-B and Q. 73-C, relate to assignment of lands to political sufferers,

the Hon. Minister may give the answers to both and then supple mentaries will follow.

Assignment of lands to Political Sufferers.

73 B—

*1397-E. Q.—SRI P. SUNDARAYYA :—Will the Hon. the Minister for Revenue be pleased to state—

(a) the number of political sufferers for whom so far the land has been allotted; and

(b) the number of those political sufferers whose applications are still pending on 1—7—1955 ?

THE HON. SRI K. CHANDRAMOULI :—

(a) 1898

(b) 3777

Assignment of lands to Political Sufferers.

73-C.—

*400 Q.—SRI P. RANGA REDDI :—Will the Hon. the Minister for Revenue be pleased to state—

(a) whether a Special Collector has been appointed to look to the assignment of lands to political sufferers;

(b) whether the assignment of lands to political sufferers is completed in all the Districts; and

(c) if not, how many cases in each district are still pending ?

THE HON. SRI K. CHANDRAMOULI :—

(a) The answer is in the affirmative.

(b) The answer is in the negative. The Government have however directed that the work relating to assignment of lands to political sufferers should be completed before the end of October, 1955.

(c) The number of applications of political sufferers pending in each district on 1—7—1955 is as follows :-

Srikakulam	25
Visakhapatnam	113
East Godavari	182
West Godavari	600
Krishna	469
Guntur	1,653
Nellore	324
Chittoor	131
Cuddapah	97
Anantapur	88
Kurnool	95
Total ...	3,777

SRI P. SUNDARAYYA :—ఈ 1893 మందియొక్క, ఇంకా Pending లో వున్న 3777 మందియొక్క పేర్లు, అడ్రసులు, వారికి యిదివరకే ఎంతెంత భూమివున్నది, యీ వివరాలు ఎంతత్వరలో సప్లయి చేయగలరు ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఇక్కడ individual cases గా కావాలంటే వివరాలు supply చేయడానికి ఏమీ అభ్యంతరములేదు. కాని చాల ఆలస్యమౌతుంది. అంతేగాని వివరాలు supply చేయడాని కట్టి అభ్యంతరము లేదు.

SRI P. SUNDARAYYA:— 15 రోజులలోనైన లేక నెలరోజులలో నైన సప్లయిచేయగలరా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—కట్టిగా నేను టైముచెప్ప లేను. ప్రతి జిల్లా కలెక్టరును కనుక్కోవలసి ఉంది. ఒకజిల్లాకు సంబంధించినవిషయం కాదు. అందువల్ల పేర్లుకావాలి, అడ్రెస్సులు కావాలి, ఎంత assign చేశారో, ఈ వివరాలన్ని కావాలంటే, time fix చేసేకన్న సాధ్యమైనంత తొందరగా నేను వివరాలు సప్లయిచేస్తానని మాత్రము Hon. Members కు assurance యిస్తున్నాను.

SRI P. SUNDARAYYA :—ఈ రాజకీయ బాధితులకు ఇవి ఇచ్చే టప్పుడు వారు స్వంతముగా ఆ గ్రామాలలోనే వుండి భూమిని స్వంతంగా సాగు చేయాలనే నిబంధనలు ఏమైన వున్నాయా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—స్వంతంగా సాగుచేసుకోవాలని షరతు వుందండి.

SRI P. SUNDARAYYA :—స్వంతంగాఅంటే 5 ఎకరాలు మాగాణిగాని, 10 ఎకరాలు మెట్టగాని యివ్వాలనిచెప్పి మీనిర్ణయ మైనపుడు వారు స్వంతంగా దుక్కిదున్నిసాగుచేసుకోవాలనా లేకుంటే నిగామణీలనుపెట్టి వారిచేత చేయించుకో వచ్చునని మీ అభిప్రాయమా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఆ నియమము రాజకీయ బాధితులకే కాదు. వ్యవసాయదారుడంటే కేవలము తానే దున్నాలి, తానే మొక్క వెయ్యాలి, తానే నీళ్లుకట్టాలి, అనేదికాదు. తాను వ్యవసాయదారుగా వుండి యితరులనుపెట్టించుకొనికూడా వ్యవసాయము చేయవచ్చును.

SRI P. SUNDARAYYA :—ఎక్కడనో దూరముగావుండి ఇంకొకరికి కవులుకు యివ్వడముగాని లేకుంటే కవులుకిచ్చి, అది ప్రభుత్వానికి లెక్కలలో అంతు తెలకుండావుండేదానికొఱకు స్వంతము సాగుచేసేటట్లుగా మధ్య యింకెవరినైన పెట్టిచేయించడము. ఇటువంటి విధానాలను ప్రభుత్వము ఒప్పుకుంటుందా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—సహజంగా తాను వ్యవసాయములో interest తీసికొంటూ యింకాకొంతమందిని పెట్టి చేయించుకో వచ్చును.

SRI P. RANGA REDDI :—ఇప్పుడు అక్టోబర్ వరకు కాలనిర్ణయము చేశామన్నారు. ఈలోపుగా యిదివరకు applications పెట్టి ఆ applicationsలో అడిగినటువంటి భూమిని యివ్వకపోతే మరి క్రొత్తగా యెన్ని యెకరాలు యివ్వడానికి తనకు హక్కువుంటుందో ఆ హక్కుకొరకు క్రొత్తగా Survey Nos. పెట్టడానికి వీలువుంటుందా ?

THE HON. Sri N. SANJEEVA REDDI :—అటుల చేసుకో వచ్చును.

SRI P. SUNDARAYYA :—రాజకీయబాధితులకు భూములుయిచ్చేదాకా యితరప్రజానీకానికి భూములు యివ్వడము ఆపుచేయమని యీ మధ్యన ప్రభుత్వము order చేసినమాట నిజమేనా ?

THE HON. Sri K. CHANDRAMOULI :—ఆపు చేయమని చెప్పలేదుకాని, యిద్దరు దరఖాస్తులుపెట్టుకొన్నప్పుడు రాజకీయబాధితునికి ముందు preference యివ్వమని చెప్పారు.

29th July 1955]

SRI P. SUNDARAYYA:—ఈ అక్టోబరు 1 వ తేదీ లోపల రాజకీయ బాధితులకు భూములుయిచ్చేపని పూర్తి కావాలి గనుక ఆపని పూర్తి అయ్యేదాకా యితరబీద ప్రజానీకానికి బంజరుభూమి యిచ్చేవిషయాన్ని ఆపు చేయమని పత్రికలలో వచ్చినమాట నిజము కాదా?

THE HON. SRI K. CHANDRAMOULI :—పత్రికలలో వచ్చినవాటికి ప్రభుత్వమువారు బాధ్యులు కాదండి. ఈ సంగతి నేను యిదివరకే మనవిచేశాను. అటుల యితరులకు యివ్వవద్దని చెప్పి ఆపుదల ఎక్కడ చేయలేదు.

SRI P. SUNDARAYYA :— ఈలోపల రాజకీయబాధితులకు యివ్వడముతో బాటు మిగిలినభూములు అంటే రాజకీయబాధితులకుపోగా మిగిలినభూములు వుంటే ఆభూములనైనా బీదప్రజలకు యిచ్చుటకైనా ప్రభుత్వము orders జారీ చేసినదా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఏ ఏ భూములు ఎక్కడెక్కడ available గా ఉన్నవో తాలూకా వారీగా list వేసి ప్రకటనచేయమన్నాము. రాజకీయబాధితులను application పెట్టుకోమన్నాము. ఇతరులు కూడా application పెట్టుకోవచ్చును. అందరికి భూములుయిస్తాము. ఇద్దరు ఒకే భూమికి application పెట్టుకొన్నప్పుడు రాజకీయబాధితునికి ముందు యివ్వమని అన్నాము. అంతే.

Sri.P. SUNDARAYYA :—భూమి శివాయి జమాగావుండి, B Form వుండి, Grow More Food Compaign క్రిందగాని యితర campaign క్రిందగాని సాగుచేసుకుంటున్న బీదప్రజానీకము దగ్గరనుంచి భూములు తీసుకోకుండా తర్వాతనే రాజకీయబాధితులకు భూము లివ్వమని orders ఏమైన వున్నాయా ?

THE HON. Sri K. CHANDRAMOULI:—శివాయి జమాదారుల భూములను తీసుకోమనలేదు. శివాయిజమాదారులకు యిస్తారు. వాండ్లకు యివ్వవద్దనిచెప్పి ఎక్కడాలేదు. అయితే political sufferers కు assign చేసిన భూములు ఏవైన వుంటే తర్వాత శివాయి జమాదార్లువస్తే వాండ్లను తీసివేయమన్నారు.

Sri P. SUNDARAYYA :—ఇదివరకు శివాయి జమాదార్లు వుండి, దానితర్వాత రాజకీయ బాధితులెవరైనవచ్చినట్లయితే అంతవరకే శివాయి జమాదార్లుగా ఉన్నవారి భూములతీసి రాజకీయ బాధితులకు యివ్వారన్నమాటే కదా ?

THE HON. Sri K. CHANDRAMOULI :—ప్రస్తుత ప్రభుత్వ విధానము, ఒక భూమి రాజకీయబాధితునికి assign చేసినప్పుడు, తర్వాత ఎవరైన అవి ఆక్రమించుకుంటే వాండ్లను తీసివేయమని.

SRI P. SUNDARAYYA :—అంటె ఇదివరకు ఆక్రమించుకొన్న శివాయి జమాదార్ల భూములను రాజకీయ బాధితులకు యివ్వరన్న మాటేనా?

THE HON. Sri K. CHANDRAMOULI :—రాజకీయబాధితులకు assign చేసిన భూములు తప్ప తక్కినవి యివ్వమని చెప్పాము కాదండీ. అవి assing చేసిఉన్నాయి. వాటిని మేమేమి చేయగలం ?

SRI A. KALESWARA RAO :—ఇదివరకు యీ ప్రభుత్వము జారీచేసినటువంటి G.O's. లో ఒకప్పుడు రాజకీయబాధితులు ధరఖాస్తులు పెట్టుకొన్న తర్వాత ఎవరైన ప్రవేశిస్తే వాండ్లను ఉండనివ్వమని, ఒకప్పుడు రాజకీయ బాధితులకు అవి assign చేసిన తర్వాత అటువంటివాండ్లను వెళ్లగొట్టుతామని, అనేకవిధాలుగా అసలు రాజకీయబాధితులస్వభావాలను స్వరూపాలను గురించికూడా అనేక రకములైన G.Os. వచ్చినాయి గనుక ఇప్పుడు అన్నిటిని క్రోడీకరించి ఒక ఆఖరు G.O.ను, మళ్లీ వెనుకకు పోకుండా, Board Standing Orders ను refer చేయకుండా వుండేటటువంటి G. O. ను, యీ ప్రభుత్వమువారు జారీచేస్తారా ? అట్లుచేయవలసిందని Provincial Congress Committee కూడ తీర్మానించినది కదా ?

THE HON. Sri K. CHANDRAMOULI :—ఇదివరకు ప్రభుత్వము వారు, యీ ప్రభుత్వము వచ్చినతర్వాత ఒక G. O. ను జారీచేశారు. దానిలో policy అంతా స్పష్టంగా వివరించబడినది. ఆ policy ప్రకారమే ఇప్పుడు ఆచరణలో జరుగుతూ వుంది.

SRI A. KALESWARA RAO :—ఇదివరకు కొంత మంది రాజకీయ బాధితులకు అక్కడక్కడ భూములు దొరకలేదని చెప్పి చాలదూరముగావున్న భూములను యిచ్చారు. వాండ్లక్కడ మేము చేసుకోలేమంటే కొంచెము దగ్గరగా వున్న భూము లేవైన యిస్తారా ? జమీందారీ భూములలో చాల vacant భూములు వచ్చినాయి కదా ?

THE HON. Sri K. CHANDRAMOULI :—జమీందారీ భూములు వస్తే ఇంకా అన్నీ నిర్ణయము కాలేదు. ఎక్కడైన ఖాళీ వున్నచోట యిస్తారే కాని, లేనిచోట యివ్వడానికి అవకాశము లేదు.

SRI A. BAPINEEDU:—కొన్ని జిల్లాలలో condemned tanks గా ఉండేటటువంటివి రాజకీయబాధితులకు ఇవ్వకుండా చేయాలని కొంతమంది ప్రభుత్వోద్యోగులు ప్రయత్నిస్తున్నారు. అవి మన మంత్రిగారు స్వయంగా విచారించి పంటకాలవలు వచ్చేచోట, condemned tank ను త్వరితంగా ఇవ్వడానికి ఈ మధ్యన pass చేసిన G. O అడ్డువస్తుంది కాబట్టి condemned tanks గా ఉన్నవాటిని త్వరితంగా సాగుకు ఇవ్వటానికి ప్రయత్నిస్తారా ప్రభుత్వంవారు ?

THE HON. SRI K. CHANDRAMOULI :— ఇప్పటి విధానం ప్రకారం చెరువులుగాని, పోరంబోకులుగాని, communal purposes కు వినియోగించేవిగాని ఇవ్వవద్దని స్పష్టంగా ఉన్నది. ఆ విధానానికిలోబడే భూములు ఇవ్వమని ప్రభుత్వంవారు orders ఇచ్చారు.

SRI P. SUNDARAYYA :—శివాయి జమాభూములు చేసుకుంటూ ఉన్నవారుండగా, ఆ భూములను రాజకీయబాధితులు అనేపేరుతో assignment చేయడం జరిగిందా ? అది జరిగినట్లయితే, ఇంతవరకు వారు చేసుకోకుండా ఉంటే, ప్రభుత్వం assign చేసిన తరువాత దానికి బీదలెవరైనా దరఖాస్తు పెట్టుకున్నా, లేక దరఖాస్తు పెట్టుకోకుండా ఆక్రమించుకున్నా, వాళ్లను తొలగించే విషయంవేరు కాని ప్రభుత్వం assign చేసేదానికి ముందుగానే - అది 1950 లో చెయ్యండి, 1948 లో చెయ్యండి, లేకపోతే 1954 లో చెయ్యండి, - దానికి ముందుగానే ఎవరైనా ఆక్రమించుకుని శివాయిజమాగా చేసుకుంటూ ఉన్నట్లయితే అటువంటి భూములను రాజకీయబాధితులకు assign చేయరుగదా ? ఒకవేళ ఎక్కడనైనా చేసినట్లయితే వాటిని గురించి తిరిగి ఆలోచిస్తారా.

THE HON. Sri K. CHANDRAMOULI :—ఇదివరకు రాజకీయ బాధితులకు assign చేసిన భూములు అవి రాజకీయబాధితులకే ఉంటాయి. అంతకుముందు వెళ్ళగొట్టారా అనేదంతా ఇప్పుడు ప్రభుత్వంయొక్క విధానం కాదు. ఇదివరకు assign చేసినవి ఉంటాయి. ఇకముందు ప్రభుత్వ విధానం ఏమిటంటే, ఎవరైనాసరే శివాయిజమాదార్లుంటే వారిని వెళ్ళగొట్టిమాత్రం రాజకీయబాధితులకు ఇవ్వరు.

Mr. SPEAKER:—It is clearly said by the Hon. Minister.

Sri P. SUNDARAYYA :—అంటే నాకు అర్థంకావడంలేదు. అందువల్ల అడగవలసివచ్చింది. Position ఏమిటో స్పష్టంగా చెప్పమనికోరాను. రాజ

కీయబాధితులకు ఏ సంవత్సరమైనాసరే, ప్రభుత్వం assignment చేయకముందు, అంతకుముందెవరైనా వాటిని ఆక్రమించుకుని సాగుచేస్తూఉన్నట్లయితే, అటువంటి భూములను వారికి assign చేసిన ఘటనలు ఏమైనాఉన్నాయా ? ఉంటే ఇది వఱకు సాగుచేసుకుంటూ ఉన్నవాటిని, తరువాత మీరు Assign చేశారు. కాబట్టి అటువంటి కేసులు పునరాలోచించి ముందు సాగుచేసుకుంటున్న బీదప్రజలకే ఆ భూములనుఇచ్చి రాజకీయబాధితులకు ఇంకోచోట భూములు చూపిస్తుందా ?

THE HON SRI K. CHANDRAMOULI :—సుందరయ్యగారు చెప్పిన కేసులు కొన్నిఉన్నాయి. భూములను మొదటిలో రాజకీయ బాధితులకు ఇవ్వాలన్నప్పుడు అంతకుముందు భూములలో temporary గా Grow More Food Campaign క్రిందో దేనిక్రిందో ఆక్రమించుకొన్నవారిని తీసివేసి assign చేసినటువంటివి ఉన్నాయి. ఇప్పుడు ప్రభుత్వము policy ఏమిటంటే, అట్లా assign చేసినటువంటి వాటికి మేము జోక్యం కలుగజేసుకోం. ఇకముందు, ఇప్పటినుండి ఎవరైనాసరే భూముల ఆక్రమణలో ఉండేటట్లయితే వారిని వెళ్లగొట్టి రాజకీయ బాధితులకు ఇవ్వం.

MR. SPEAKER :—It is not retrospective. Assignments which have already been made to political sufferers will be upheld. That is how I understand the Hon. Minister.

SRI P. SUNDARAYYA :—My point is, how could it be upheld ?

MR. SPEAKER :—That the Hon. Minister has replied.

SRI P. SUNDARAYYA :—I want to know the policy.

MR. SPEAKER :—I am afraid we cannot go into policy or reasons.

SRI P. SUNDARAYYA :—Then, I would request the Hon. Speaker to allow half-hour debate on this.

MR. SPEAKER :—Now we have only two days left for the budget and one day for guillotine. We will consider it some time later in the next meeting.

SRI PILLALAMARRI VENKATESWARLU :—Assign చేసి నప్పటికీకూడా, అవి assignees occupy చేయకుండా ఉండి ఇప్పటికీకూడా

29th July 1951]

occupancy rights, agricultural labour ఉంటే చోట్లలో వాళ్ళకే అట్టి పెడతారా, లేక పోతే, assign ఇదివరకే చేశామని వాళ్ళను వెళ్ళగొడతారా ?

THE HON SRI K. CHANDRAMOULI :— Occupy చేసుకుండా వున్న దేముంది? occupy చేసుకపోతే అసలు ప్రశ్నే రాదుకదండి.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఇది చాలా serious question అక్కడ తగాదాలు వస్తున్నటువంటి సమస్య కనుక clear గా answer చెప్పడం మంచిది. Assign చేశారు. Assignees cultivate చేయడంలేదు. ఆ cultivating right ఇప్పటికికూడా agricultural labour లో ఉన్నది. అలాంటి cases లో వాళ్ళను వెళ్ళగొట్టకుండా అట్టే పెడతారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—బలవంతంగా, దౌర్జన్యంగా ఆక్రమించుకొనిఉంటే, వీళ్ళను రానియకుండా ఉంటే ఏమిచేయాలి. ?

SRI PILLALAMARRI VENKATESWARLU :— అటువంటివి రాకముందు వీళ్ళకు assign చేశారు. Cultivate చేయడం లేదు. అటువంటి కేసులలో ఇప్పుడు ఎవరి occupation క్రింద ఉన్నదో వాళ్ళనే అట్టేపెడతారా లేక వాళ్ళకు ఇదివరకే ప్రత్యేకంగా assign చేశామని వారిని రండని పిలుచుకు వచ్చి వారికే cultivation rights ఇస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—మేము రండని పిలుచుకు రాము. Assign చేసినవాళ్ళు కావాలంటే వారికియిస్తాం.

SRI P. SURYANARAYANA :—అధ్యక్షా ! పనికివచ్చే కోనేర్లు రాజకీయ బాధితులనిచెప్పి వాళ్లు application పెడితే అవి ఇచ్చేస్తున్నారు. మా శ్రీకాకుళం జిల్లాలో చెరువులు చాలాముఖ్యం. ఆ చెరువు గర్భాలుకూడా ఇచ్చేస్తున్నారు. వాటిలో పనికివచ్చేవి యివ్వకుండా చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—Agricultural purposes కి ఉపయోగించేటటువంటివి ఏమైనావుంటే అవిఇస్తే వాటినిమాత్రం రద్దుపరుస్తారండి. అటువంటికేసు లేమైనావుంటే గౌరవనీయులైన సభ్యులు ప్రభుత్వంవారిదృష్టికి తీసుకురావాలని కోరేది.

సించేకాని, బహిరంగంగా పత్రికలలో వచ్చేటట్లుగా చేయడానికి వీలులేని ఒక సున్నితమైన విషయంగా చేశాం, చేయదలచుకున్నాం.

SRI A. KALESWARA RAO :—ఆ ప్రకారంగా చేస్తున్నారా, చేయదలచుకొన్నారా ?

THE HON. SRI B. GOPALA REDDI :—చేశాము, చేయదలచుకొన్నాము.

SRI L. LAKSHMANA DAS :—అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైన సమస్య, దీన్నిగురించి ఆంధ్రప్రభుత్వముగూడ ఒక తీర్మానంచేసింది. అందుచేత, ఇప్పుడు details లోకి పోకపోయినా, ముఖ్యముగా, ముఖ్యమంత్రి ప్రత్యేకమైన శ్రద్ధతీసుకొని, తన పలుకుబడిని ఒరిస్సా ప్రభుత్వములో వినియోగించి ఇప్పుడున్న కేసులు అన్నీ withdraw చేసేదానికి ప్రయత్నం చేస్తారా ?

MR. SPEAKER :—The same question is reiterated.

Recognition of the Andhra Engineering Association.

75—

*55-A Q.—SRI S. VEMAYYA :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) whether the Government have received the representation from Andhra Engineering Association in January 1955 for the recognition of their Association; and

(b) if so, the action taken thereon ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) No representation was received in January 1955.

(b) Does not arise.

SRI S. VEMAYYA :—జనవరిలో representation రాలేదని అన్నారు. కాని దానికి కొంచెముందు వెనుకగా వచ్చిందా ? వచ్చినట్లయితే అది recognise చేయడానికి ప్రభుత్వానికేమైనా ప్రాతిపదికలున్నాయా?

THE HON. SRI N. SANJEEVA REDDI :—అంతకు ముందే చేసిఉంటారు. అయితే direct గా ప్రభుత్వానికి చేసి ఉండరు. Association, Chief Engineer ను contact చేస్తుంది, వారు ప్రభుత్వానికి తెలిపి ఉంటారు. తరువాత, ప్రభుత్వము దానిని వారికి ఏదో కారణంతోనైనా వెనుకకు పంపి ఉంటే అది ఇంకా మరల వెనుకకు వచ్చినట్లు లేదు.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఈ ప్రశ్న తర్వాత ఎట్లాగో N. G. Os, Association ను recognise చేశారు. కనుక ఈ Government Employees Association కూడ recognise చేయడానికి ఆలోచిస్తారా?

The Hon. Sri N. SANJEEVA REDDI :—ఈ ఉద్యోగాల Association ను recognise చేయడంలో ఏమి ప్రమాదంలేదు. ఇది మద్రాసులో ఉన్నదే. ఇప్పుడు యిక్కడ Andhra branch ఒకటి ఏర్పాటు చేసుకొంటున్నారు. ఏదో ఫలానిది చేయమనిచెప్పి ఆ కాగితాలు వెనుకకు పంపిస్తుండవచ్చును. అంతేగాని కొత్తగా చేసేదేమీ లేదు. మద్రాసు ప్రభుత్వము ఇదివరకే చేసింది. Only Andhra Branch is being opened here. That is what exactly I said. The papers have gone back to the Chief Engineer. The Chief Engineer will be consulted. In due course it will be done.

Committee to investigate into Rural Indebtedness.

76—

*115 Q.—SRI S. VEMAYYA:—Will the Hon. the Minister for Revenue be pleased to state—

(a) whether there are proposals with the Government to set up a Committee to investigate as to the rural indebtedness of the Agriculturists in the State; and

(b) if so, when it will be set up ?

THE HON. SRI K. CHANDRAMOULI :—

(a) No, Sir.

(b) Does not arise.

SRI S. VEMAYYA :—పోనీ ఇక rural indebtedness ను గురించి ఒక committee ని వేయడానికి ప్రభుత్వమేమైన ఆలోచిస్తున్నదా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఈమధ్యనే కొంత ఆలోచన జరిగింది.

SRI G. YELLAMANDA REDDI :—కేంద్రప్రభుత్వం నియమించిన committee తయారుచేసిన రిపోర్టును ఈ ప్రభుత్వము పరిశీలించిందా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—పరిశీలనలో ఉన్నది.

SRI P. VENKATASUBBAYYA :—1951 - 52 వ సంవత్సరం ప్రాంతములో Reserve Bank of India తరఫున కొంతమంది co-operative officials ను నియమించారు. వారు గ్రామాలలో రైతులయొక్క ఆస్తిపాస్తుల విషయమంతా విచారించారు. వారు ప్రభుత్వాని కేమైనా recommend చేశారా? వాటిని ప్రభుత్వము ఏమిచేయదలచుకొన్నదో సెలవిస్తారా?

THE HON. SRI K. CHANDRAMOULI:—వారు కొన్ని proposals పంపించారు. అవి Co-operative Registrar కూడ విచారించారు. ప్రస్తుతం అవసరం లేదని చెప్పారు.

SRI S. NARAYANAPPA :—పల్లెలలో ఉన్నటువంటి బాకీదార్ల విషయం ప్రభుత్వము సానుభూతితో ఆలోచిస్తున్నదని చెప్పారు. అవిధంగా ఇంక ఎంతకాలములో నిర్ణయం తీసుకొంటారో మంత్రిగారు సెలవిస్తారా?

MR. SPEAKER :—ఇందులో నిర్ణయాలు ఏవీలేవండి.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— ఋణములకు relief యివ్వడానికోసం Reserve Bank తయారుచేసిన రిపోర్టులో వచ్చినటువంటి సలహాలు, మనదేశంలో ఋణబాధతో ఎవరులేరనే ఉద్దేశంతోనే reject చేశారా లేకపోతే మరేకారణంతో చేశారు?

THE HON. SRI K. CHANDRAMOULI:—ఋణములు లేవని ఎవరూ అనడం లేదు. కాని ప్రస్తుతం అది అవసరంలేదని అనుకొన్నారు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఋణగ్రస్థుల సమస్య తీవ్రంగా వున్నట్లయితే, అది అవసరములేదని ప్రభుత్వము భావిస్తున్నదా?

THE HON. SRI K. CHANDRAMOULI :—తీవ్రం గావున్నదని నేను అనలేదు. ఋణగ్రస్థులు ఉన్నారని చెప్పాను.

SRI A. KALESWARA RAO :—ఇదివరకు ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో Madras Agricultural Relief Act ఒకటి pass అయింది. అది ఇప్పటికీ అమలులో ఉన్నదని తెలుస్తున్నది. ఇప్పుడు ధరలు పడిపోవడం వల్ల ప్రత్యేకంగా యీవేళ ధరలు నిలబెట్టుకోడానికిగాని, ఇంకా ఋణాలవిషయంలో, వడ్డీలు తగ్గించడానికిగాని ప్రభుత్వము ఏమైనా ఆలోచిస్తున్నదా?

THE HON. Sri K. CHANDRAMOULI :—ఇంత వరకు Madras Agriculturists Relief Act అమలులో ఉన్నది. ధరలు పడిపోవడం fluctuations ఇవన్నీ చూచి, పరిస్థితులనుబట్టి ఆలోచనలు జరుగుతూ ఉంటాయి.

Public and Private Industries.

77—

*84 Q.—SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) the number of industries under public sector; and

(b) the number of industries under private sector now in the State ?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) Two, Sir.

(b) The total number of industrial units under the private sector in this State is 1940 covering 62 kinds of industries.

SRI S. VEMAYYA :—కేంద్రప్రభుత్వం ఈ విషయంలో subsidy ఇస్తున్నది కదా! 1940 నుండి private వాళ్ళకు ఇచ్చేదానికంటె, కొద్ది industries ప్రభుత్వమే experimental గా నడపడానికి పూనుకోరాదా ?

THE HON. Sri K. VENKATA RAO :—ఇది ఎవరు ఇచ్చింది కాదు. వారంతట వారు పెట్టుకొన్నదే.

SRI T. LAKSHMINARAYANA REDDI :—మంత్రిగారు private sectorను, public sectorను గురించి చెప్పారు. ఇక mixed sectorsను గురించి ఏమైనా చెప్పుతారా ?

THE HON. SRI K. VENKATA RAO :—Mixed sectors ను సృష్టిస్తాము. అందుకు ప్రయత్నం చేస్తున్నాము.

Report of the Backward Classes Commission.

78—

*508 Q.—SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state—

(a) whether the copy of the report of the Backward Classes Commission has been received by the State; and

(b) if so, whether it will be made available to M.L.As.?

THE HON. SRI G. LATCHANNA :—

(a) No, Sir.

(b) Does not arise.

SRI S. VEMAYYA:—ఈ Backward Classes Commission కు ప్రభుత్వము ఏవైనా recommendations పంపి ఉన్నారా ? పంపిఉంటే, ఫలానా కులాలవారిని ఆ Backward Classes list లో కలపమనిగాని, తీసి వేయమనిగాని సలహా ఇచ్చిందో సెలవిస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :—ఇదివరకే ఈ ప్రభుత్వము రిపోర్టేమో ఇచ్చింది. కాని వారి రిపోర్టు అతిత్వరలోనే ప్రకటన అవుతున్నది గనుక, అదివచ్చినప్పుడు, దాన్నిగురించి వివరాలు తెలియజేస్తాము.

Sri S. VEMAYYA :—మన ప్రభుత్వము ఈ Backward Classes Commission కు, ఏఏ recommendations పంపిందో తెలుసుకోడానికి అవకాశమున్నదా ?

THE HON. SRI G. LATCHANNA :—ప్రస్తుతము అది చెప్పడానికి అవకాశములేదు.

MR. SPEAKER :—The question is about the report received by the Government and not about what this Government submitted to the Backward Classes Commission.

Filling of vacancies on Regional Transport Authorities.

79—

*118 Q.—SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state—

(a) whether the non-official vacancies caused on account of the discontinuance of District Board Presidents, on District Road Traffic Authorities have been filled up now; and

(b) if so, who they are ?

THE HON. SRI D. SANJIVAYYA :—

(a) The Regional Transport Authorities of this State as constituted in July 1954 do not include either Presidents of District Boards or any other non-official members. The question of filling up non-official vacancies does not therefore arise.

(b) In view of the answer to Clause (a) this does not arise.

29th July 1955]

SRI S. VEMAYYA :—ఇప్పుడు non-officials లేకుండానే వారి స్థానములలో ఎవరు ఈ బాధ్యత తీసుకొని ఈ పని జరిపిస్తున్నారో తెలుసునా ?

THE HON. SRI D. SANJIVAYYA :—కలెక్టరు Chairman గాను, D. S. P. Vice chairman గాను, Divisional Engineer, High-Ways, మెంబరుగాను ఉన్నారు.

SRI S. VEMAYYA :—District Board Personal Assistantకు కూడ కనీసం దానిలో ప్రాతినిధ్యంలేదా!

THE HON. SRI D. SANJIVAYYA :—లేదండీ.

SRI S. JAGANNADHAM :— District Board Presidents. కాకుండా, ఇంకొక non-official మెంబరు ఉండడము జరిగిందా ? వాళ్ళను ఎందుకు తీసివేశారు ?

THE HON. SRI D. SANJIVAYYA :—ఉండడం మంచిదికాదని భావించి తీసివేశాము.

MR. SPEAKER :—As the two questions Nos. 80 and 81 relate to Prohibition, the answers may be given together and supplementaries will follow.

Amount spent on enforcement of prohibition.

80—

*190-B Q.—SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state the amount of money spent for the enforcement of the Prohibition Law in the State for 1954?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—

The total expenditure incurred in connection with the enforcement of Prohibition in this State during the year 1954 was Rs. 31,29,167-4-3.

Report on Prohibition.

81—

*217-A Q.—SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state—

(a) whether this Government submitted any report other than the Ramamoorthy Committee Report to the

Government of India in pursuance of the directions of the Centre to submit the same; and

(b) if so, whether it will be placed on the Table of the House ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—

(a) Yes.

(b) A copy of this Government's letter* No. 46739-L/54-10, Revenue Department, dated 4th August 1954 to the Secretary, Planning Commission, Government of India, New Delhi is placed on the table of the House.

SRI S. VEMAYYA :—ఈ Prohibition శాఖక్రింద ఇంతడబ్బు ఖర్చుఅవుతున్నదికదా! అయితే ఈ చట్టము అమలు జరగడంలేదని ప్రభుత్వానికి తెలుసునా? దానిని సక్రమంగా అమలు జరపడానికి ఏదో క్రొత్త పథకాలు ఆలోచిస్తున్నారో ప్రభుత్వము, తెలుసుకోవచ్చునా ?

SRI A. B. NAGESWARA RAO :—క్రొత్తపథకాలకోసమై, ఇప్పుడు prohibition department ను ఎత్తివేసి ఇదంతా police department వారికే ప్రభుత్వం అప్పజెప్పుతున్నది. అది January నుంచి అమలులోకి వస్తుంది.

SRI P. SUNDARAYYA :—పోలీసువారికి ఇచ్చిన తరువాత కేసులు ఇంకా పదిరెట్లు ఎక్కువ అవుతాయనా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—కేసులు ఎక్కువ కావు. తగ్గుతాయనే ప్రభుత్వముయొక్క అభిప్రాయము.

SRI G. YELLAMANDA REDDI :—అధ్యక్షా, మంత్రిగారు దీనిని ఖచ్చితంగా అమలు జరుపడానికి S. A. P. ని ప్రవేశపెట్టడానికి ఏమి ఆక్షేపణ లేదు. ఇల్లు శోధించడానికి, అని చెప్పారు నిజమేనా?

THE HON. Sri A. B. NAGESWARA RAO :—అది సరియైనది కాదు. దానినిగురించి Excise demand వచ్చినప్పుడు మరల వివరంగా సమాధానం చెప్పుతాను.

SRI A. KALESWARA RAO :—ఒక సంవత్సరంక్రిందట ఈ Government report శాసనసభయొక్క బల్లమీద పెట్టారు. అందులో "మాచేత కాకపోయింది, మేము దీనిని enforce చేయలేక పోయినాము, మాకు

*Vide Appendix at pages infra.

public co-operation లేదు, అని ఆ విధంగా చెప్పకోవాలేగాని, తను ఉద్యోగస్థులయొక్క లంచగొండితనమువల్ల ఇది fail అయిందని చెప్పలేదు. దాని విషయమై ప్రభుత్వము ఏమిచర్య తీసుకొంటున్నారు అనేది ప్రధానకారణమని తెలుసునా? అందువల్లనే non-officials కూడ, ఈ ఉద్యోగస్థులతో చెప్పి లాభం లేదని చెప్పకోడానికికూడ సంకోచిస్తున్నారు. అందువల్ల ఇది పోలీసుడిపార్టుమెంటుకు ఇచ్చినా, లంచగొండితనమును remove చేయడానికి ఏమి steps ప్రభుత్వం తీసుకొంటున్నారు?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—దీనిని గురించి నేను 1 వ తారీఖున ఉపన్యాసం ఇస్తాను.

Sri A. KALESWARA RAO:—మేమంతా వింటాము.

11-30 a. m.

SRI S. JAGANNADHAM:—Prohibition అమలు జరగలేదనిచెప్పి, యీ డిపార్టుమెంటును, పోలీసువారికి hand over చేస్తున్నారని అంటున్నారు. పోలీసువారికి hand over చేసినతరువాత కూడా సరిగా అమలుజరగలేదని తెలిస్తే అప్పుడు Prohibition ను తీసివేయటానికి ప్రభుత్వము నిర్ణయిస్తుందా?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—Prohibition అమలు జరగలేదని చెప్పలేదు. అమలుజరుగుతునే ఉంది. ఇంకా బాగా అమలు జరపటానికి Police వారికి hand over చేస్తున్నాము అని చెప్పాను.

MR. SPEAKER: It is a hypothetical question. This need not be answered.

SRI PILLALAMARRI VENKATESWARLU:—కొన్ని జిల్లాలలో Prohibition ను పోలీసు డిపార్టుమెంటే అమలు జరుపుతున్నప్పుడు కూడా విఫలమయింది గనుక, యిప్పుడు మరల పోలీసువారికి hand over చేసినప్పటికిన్నీ, అది విఫలమవుతుంది అనే సత్యాన్ని గుర్తించి ఇప్పుడైనా రామమూర్తికమిటీ సిఫార్సులను ప్రభుత్వము అంగీకరిస్తుందా?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—Prohibition విఫలమయిందని ఒప్పుకోవడములేదు. అక్కడ బాగా నేవుందని ప్రభుత్వముయొక్క అభిప్రాయము.

SRI PILLALAMARRI VENKATESWARLU:—ప్రభుత్వము వారు ప్రకటించిన రిపోర్టులన్నీ పరిశీలనచేస్తే, తరువాత రామమూర్తికమిటీ రిపోర్టును

[29th July 1955

గూడా పరిశీలిస్తే, అన్ని జిల్లాలలోనూ prohibition విఫలమయిందని స్పష్టముగా బోధపడుతున్నది. అందువల్ల, అభిప్రాయాలు ఎట్లావున్నప్పటికినీ, యదార్థంగా అన్ని జిల్లాలలోనూ యిది విఫలమయింది గనుక దాన్ని ఆధారంగా తీసుకొని రామమూర్తికమిటీ సిఫార్సులను ప్రభుత్వము ఎందుకు అంగీకరించగూడదు?

THE HON. SRI N. SANJEEVA REDDI : It is a matter of opinion.

SRI PILLALAMARRI VENKATESWARLU : It is being published in Government reports.

THE HON. SRI N. SANJEEVA REDDI : Every word in the report need not be a Gospel truth. We may not agree with the report and we don't agree with Ramamurthi Committee's Report.

SRI PILLALAMARRI VENKATESWARLU : It is not Ramamurthi Committee's Report. It is only a report by a Committee of the Government. It is a report published on behalf of the Government and there are also other reports.

MR. SPEAKER : The Government say that it is not a report by Government. The Government may or may not accept it.

SRI PILLALAMARRI VENKATESWARLU : The Government may not accept any report. But there are Government reports on this subject. Even in those reports it is accepted that Prohibition has failed.

MR. SPEAKER : We have heard on the floor of the House that the Government are not going to accept that report. Let there be no more ado about it.

SRI N. SREENIVASA RAO :—అధ్యక్షా, prohibition సందర్భములో ప్రజలయొక్క మానసికతత్వాన్ని మార్చటానికి హెచ్చుప్రచారము అవసరమున్నదని, బ్రిటిషువారి పరిపాలనలోకూడా ఆరకంగా ఎక్కువ ధనాన్ని ప్రచారం నిమిత్తమై ఖర్చుపెట్టడంద్వారా సత్ఫలితాలువచ్చినవని, ప్రభుత్వదృష్టికి తెచ్చుకొనియుక్కముందు అయినా కమ్యూనిస్టులు చెబుతున్నట్లు complete గా prohibition

relax చేయమనిచెప్పడమే కాకుండా effective గా లంచగొండితనాన్ని అరికట్టడానికి, మానసికతత్వాన్ని, మార్క్సుదానికి హెచ్చుధనాన్ని వినియోగించి, ప్రచారం చేయిస్తారా ?

MR. SPEAKER : Marks has nothing to do with Prohibition.

AN HON. MEMBER :—Marks కాదండి మానసికతత్వంఅండి.

Mr. SPEAKER:—మానసికతత్వమా ! (Laughter)

THE HON. SRI A. B. NAGESWARA RAO :—గౌరవ సభ్యులకు మనవిచేసేది యేమిటంటే, యిది మానసికతత్వం కానియ్యండి, ఆర్థికపరిస్థితులు కానియ్యండి, తప్పకుండా prohibition enforce చేసి బీదప్రజానీకానికి వుపయోగపడేటట్లు చేయడముకోసమే prohibition at any cost enforce చేయాలనే ప్రభుత్వము అభిప్రాయ పడుతున్నది.

SRI PRAGADA KOTAIAH :—Prohibition గూర్చి రాష్ట్రం అంతటా విరివిగా ప్రచారముచేయటానికి అనువుగా రాష్ట్రమంతటా prohibitionను గూర్చి ప్రచారంకోసం మహోత్సవము జరపాల్సిందిగా గుంటూరుజిల్లా ప్రొహిబిషన్ కమిటీవారు తీర్మానంచేసి ప్రభుత్వమువారికి పంపారు. దాన్నిగురించి ప్రభుత్వము ఏదైనా నిర్ణయము తీసుకున్నదా? తీసుకుంటుందా ?

THE HON. Sri A. B. NAGESWARA RAO:—ఇది ప్రభుత్వము యొక్క ఆలోచనలో నేయున్నది. నిర్ణయము తీసుకున్న తరువాత గౌరవసభ్యులకు గూడా తెలియపరుస్తాము.

SRI PILLALAMARRI VENKATESWARLU :—Prohibition గురించి ప్రచారముచేయటానికి ప్రత్యేకంగా కొంతమందిని నియమించి, వారికి T.Aలు daily allowanceలు Jeep cars యిచ్చి యిస్తూ జయప్రదముగా చేయటానికి ప్రభుత్వము ప్రయత్నిస్తుందా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO అటువంటి ప్రయత్నము యేదీ ప్రభుత్వము చేయదుగాని ప్రచారము చేయటానికిమాత్రం ప్రభుత్వము ప్రయత్నం చేస్తుంది.

SRI N. C. SESHADRI :—ఈ prohibiton duties పోలీసువారికి అప్పగించిన ప్రదేశాలలో prohibition staff యింకనూవున్నదా ? ఉంటే వారు ఏమిపని చేస్తున్నారో చెబుతారా ?

[29th July 1955

THE HON. SRI A. B. NAGESWARA RAO:—పోలీసువారికి అప్పచెప్పిన జిల్లాలలో మాత్రం prohibition staff లేదు. Excise staff మాత్రము వున్నది.

SRI C. SUBBARAYUDU :— ఈ ప్రభుత్వము ఏర్పడినతరువాత prohibition effective గా జరపటానికి ప్రభుత్వంచేసిన ప్రయత్నాలు ఏమిటి? తీసుకున్న చర్యలు ఏమిటి ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ఈ ప్రభుత్వము వచ్చినతరువాత, Prohibition effective గా enforce చేయటానికి సర్వ విధాల ప్రయత్నములు జరుగుతునే వున్నవి. ఇంకా యెక్కువగా అమలుపరచాలనే అభిప్రాయముతోనే ప్రభుత్వము యిప్పుడు పోలీసువారికి hand over చేస్తున్నదని మనవిచేశాను.

SRI G. YELLAMANDA REDDI :—అధ్యక్షా! కొన్ని జిల్లాలలో పోలీసులకు prohibition hand over చేసినతరువాత, అది సక్రమంగా అమలు జరుగుతున్నదని మంత్రిగారు సెలవిచ్చారు. దానికి ఆధారాలు ఏమిటి?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—ఆధారాలు ఏమిటంటే, నేనుకొన్నిజిల్లాలకువెళ్ళి స్వయముగా చూచివచ్చాను గాబట్టి చెబుతున్నాను.

SRI B. SANKARAIAH :—Prohibition అమలుజరిగే విషయములో యిప్పుడు పోలీసులకు hand over చేసిన జిల్లాలను గురించిన రిపోర్టులకున్ను, యితరజిల్లాలను గురించి వస్తున్న రిపోర్టులకున్నుగల తేడా ఏమైనావున్నదా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—తేడా వున్నది కనుకనే చెబుతున్నాను. అందుకనే ప్రభుత్వము పోలీసువారికి hand over చేస్తూన్నది.

SRI PILLALAMARRI VENKATESWARLU:—Prohibition జయప్రదంగా జరగడమంటే, దాన్నిగురించిన కేసులు తక్కువగా వుండడమునుకనుక, కేసులు తక్కువగా పెట్టించడముచూచి, prohibition జయప్రదముగా జరుగుతున్నదని ప్రభుత్వము తృప్తిపడుతున్నదా?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—కేసులు తక్కువగావున్న దాన్నిబట్టికాదు. నేను స్వయముగా వెళ్ళిచూచిన అనుభవాన్నిబట్టి చెబుతున్నానని మనవిచేస్తున్నాను.

29th July 1955]

SRI K. SUBBA RAO :—పోయిన ఎన్నికలలో, ఈ prohibition issue పైననే ఎసెంబ్లీ dissolve అయి, మరల వచ్చింది గనుక ప్రజలు యీ ప్రొహిబిషన్ వుండడము మంచిదే, వుండవలసిందేనని, ఎక్కువ సంఖ్యాకులను పంపించారు గనుక దాన్ని బట్టి prohibition successful గా ఉన్నది, అది వుండవలసినదే, నని మంత్రిగారు అభిప్రాయపడుతున్నారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ఆ! తప్పకుండా. ప్రభుత్వ లెక్కల ప్రకారము నూటికి అయిదుమందికంటె ఎక్కువమంది త్రాగేవారు లేరని తెలుస్తున్నది. కనుకనే, ఈ అయిదుమందినికూడా తగ్గించివేయటానికే ప్రభుత్వము దాన్ని enforce చేస్తున్నది. (laughter)

SRI G. YELLAMANDA REDDI :—అధ్యక్షా! మంత్రిగారి పర్యటనలో ఒకచెట్టునుండి కల్లుగీత గీసినట్టుగా, అది మంత్రిగారు స్వయముగా చూచినట్లుగా పత్రికలలో వచ్చింది. అది ప్రజల యొక్క అభిప్రాయమని ప్రభుత్వము గుర్తించిందా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—నేను కల్లుగీస్తూ వుండగా చూడలేదు కాని, నేను వస్తూండగా ఎక్కడో దూరముగా ఒక చెట్టుకు కల్లుకుండలు కట్టినట్లు కనబడితే, దాన్ని prohibition officer కు చూపించి వచ్చాను.

SRI C. SUBBARAYUDU :—ఇంతకుముందు నేను అడిగిన ప్రశ్నకు మంత్రిగారు సమాధానముచెబుతూ, మంత్రిగారు పోలీసువారికి prohibition ను hand over చేయాలని ప్రభుత్వము అనుకొన్నది, దాని విషయములో ప్రభుత్వము తీసుకున్నచర్యఅదే, గనుక దానితోనే యీ prohibition చక్కబడుతుందని అన్నారు. అంతేనా ? ఇంకాయితరచర్యలు ఏవీ అవసరము లేదని ప్రభుత్వము ఉద్దేశిస్తున్నదా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ఇతర చర్యలు ఏవేవో concrete గా చెబితే, అవి సరియైనవి అవునో కాదో, విచారించి చెబుతాను.

SRI P. RAMACHARLU :—Prohibition staff వారు అయినా త్రాగకుండావుంటే prohibition successful గా జరుగుతుందని ప్రభుత్వము నమ్ముతున్నదా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—తప్పకుండా successful అవుతుందని నమ్మేవారితో ప్రభుత్వము ఏకీభవిస్తుంది.

SRI S. K. V. KRISHNAVATARAM:—Prohibition పోలీసువారికి అప్పగిస్తున్నాము అని అన్నారు. అటువంటప్పుడు యీశాఖ యీ మంత్రిగారిక్రింద వుంటుందా, లేకపోతే, పోలీసుశాఖమంత్రిగారి క్రిందకుపోతుందా ?

THE HON SRI A. B. NAGESWARA RAO :—ఇద్దరిక్రిందా వుండవచ్చు.

SRI M. NAGI REDDI :—అధ్యక్షా, ఈ Prohibition కేసులు పట్టుకోవలసిన పోలీసులే త్రాగుతూవుంటే, వారిని పట్టుకొని డాక్టరు ఎదుట హాజరు పరిచే అధికారము మరల ఈపోలీసులకే యిస్తారా, లేకపోతే ప్రజలకుకూడా యిస్తారా? అటువంటి కేసులు రెండు, మూడు పట్టుకొని డాక్టరు ఎదుట certificate యివ్వమని హాజరుపరిస్తే, పోలీసువారివద్దనుంచి complaint వస్తేనే, examine చేస్తాను, లేకపోతేలేదు, అని అంటారు. అందువల్ల పోలీసువారితోసహా ఎవరైనాసరే త్రాగివుంటే, పట్టుకొని హాజరుపరచటానికి ప్రజలకుకూడా అధికారము యిస్తారా?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ఎవరైనా తప్పుపనిచేస్తున్నప్పుడు ఎవరుపడితే వారు పట్టుకోవచ్చు. కాని ఎవరైనా ఉద్యోగములో వున్నవారు మాత్రము తప్పుపని చేస్తున్నప్పుడు, అతని పై అధికారివచ్చి పట్టుకోవడమే న్యాయము.

MR. SPEAKER : The Hon. Chief Minister will give answers to questions Nos. 82 and 83 together and supplementaries will follow.

State Veterinary Councils.

82—

* 114-A *Q.*—SRI S. VEMAYYA : Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether there are proposals with the Government to start State Veterinary Councils in the State now ; and

(b) if so, when they will be constituted ?

THE HON. SRI B. GOPALA REDDI :—

(a) and (b) : The matter is under consideration.

Veterinary College for Andhra.

83—

* 777 *Q.*—SRI S. R. Y. SIVARAMA PRASAD : Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether there is a proposal with the Government to start a Veterinary College for Andhra ; and

29th July 1955]

(b) if so, whether the Government decided upon any place for the location of the College ?

THE Hon. SRI B. GOPALA REDDI :

(a) Yes, Sir.

(b) The Government have decided to start the 1st year of the B.V.Sc. course in July 1955 temporarily in the premises of the Agricultural College Estate, Bapatla making use partly of the available facilities there pending a decision on the permanent location of a full fledged Veterinary College.

SRI S. VEMAYYA :—మన రాష్ట్రమునకు వెటర్నరీకౌన్సిలుకు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వముయొక్క ఆలోచనలో వున్నదన్నారు. అందులో అనధికార సభ్యులనుకూడా వుంచడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా ?

THE HON. SRI B. GOPALA REDDI :—ఇప్పుడున్న మెడికలు కౌన్సిలు మాదిరిగా వెటర్నరీ కౌన్సిలుకూడా ఒకటిపెట్టాలని ఆలోచిస్తున్నాము. దానికి చట్టము చేయాలని కేంద్రప్రభుత్వమువారు సజెస్టుచేశారు. దీనికి Act కూడా చేయాల్సివున్నది. U. P. లో ఇప్పటికి చేశారు.

Sri S. R. Y. SIVARAMA PRASAD BAHADUR:—ఈ సంవత్సరము బాపట్లలో పెట్టబోయే కాలేజీలో ఎంతమందిని చేర్చుకుంటారు ?

THE HON. SRI B. GOPALA REDDI:—48 మందిని చేర్చుకుంటారు.

MR. SPEAKER : Questions Nos. 84 and 85 may be clubbed together and answers given.

Jail Reforms.

84—

* 60 Q.—SRI S. VEMAYYA : Will the Hon. the Deputy Chief Minister be pleased to state whether there are proposals with the Government to reform the condition of the jails now ?

THE Hon. SRI N. SANJEEVA REDDI :

There are no proposals with Government to reform the condition of Jails now.

[29th July 1955

Jailors in the State.

85—

* 122 *Q.*—Sri S. VEMAYYA : Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) the number of Jailors in the State now ; and

(b) the number of Harijans out of them ?

The Hon. Sri N. SANJEEVA REDDI :

(a) The number of Jailors both Gazetted and Non-Gazetted is six.

(b) Nil.

Sri S. VEMAYYA :—ప్రస్తుతము జైలు విధానమును మార్పుచేసే ఆలోచనలేదన్నారు. ప్రస్తుతం ఆడవారికి మొగవారికికలిపి ఒకేజైలువున్నది. కనీసము ఆడవారికి వేరే జైలుకట్టించడానికి ప్రభుత్వము ఆలోచిస్తున్నదా ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—ఆడవారిని మొగవారినికలిపి ఇంతవరకు ఒకేజైలులో ఎక్కడా పెట్టలేదు. ఇంతవరకు ఆడవారు నెల్లూరుజైలులో వుంటున్నారు. ఇప్పుడు రాజమండ్రిలో ఆడవారికి సపరేటు జైలుకట్టేదానికి ప్రయత్నిస్తున్నాము.

Sri PILLALAMARRI VENKATESWARLU :— ఉమ్మడి మద్రాసు రాష్ట్రింలోవుండగా జైలు రిఫారమ్సు కమిటీ రిపోర్టు పబ్లిష్ చేయబడినది. అది ఈ ప్రభుత్వానికి తెలిసేయుంటును. ఆ రికమండేషన్లను మీరు పరిశీలించారా ? పరిశీలించడానికి నిరాకరించారా ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—అది పరిశీలించారు. మద్రాసు స్టేటులో ఎక్కువ జైళ్లువున్నాయి కాబట్టి అక్కడ అది బాగా అన్వయిస్తుంది. ఇక్కడ మనకు వున్నవి రెండే జైళ్లు. ఇంకా జైళ్లుకట్టుకోవడము అవసరము. 1,2 కొత్తవి కట్టుకోవాలి. ఆ రిపోర్టుయొక్క సూచనలుఅన్ని అంగీకరిస్తే ఇప్పుడు విధిగా అయ్యేఖర్చును భరిస్తుందోలేదో కాబట్టి ఇప్పుడు ప్రభుత్వం వెంటనే చర్యతీసుకోలేదు.

Sri PILLALAMARRI VENKATESWARLU :—ఆ రిపోర్టులోని సూచనలు జైలులోవున్న ఖైదీలపరిస్థితులనుగురించి ఎక్కువగా వున్నాయి. ఆ సూచనలను అన్నీ అంగీకరిస్తే బడ్జటు ఎస్టిమేటు యెక్కువ అవుతుంది అనే దానికంటే అత్యవసరముఅయినవి కొన్నివున్నాయి గనుక, అవి అయినాసరే ఇంప్లిమెంటు చేయడానికి ఆలోచిస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—అవి పరిశీలనలో వున్నాయి. ఎక్కువ ఖర్చుకాకుండావుండే సూచనలు ఏమైనా వుంటే తప్పకుండా ఆలోచిస్తాము.

SRI P. SUNDARAYYA :—జైలులో వున్నవాళ్లు బీడీలు కొనుక్కోవడానికోసం హైదరాబాదులో అవకాశం వున్నది. అలాగ ఆంధ్రజైల్సులో కూడా అవకాశం కలుగజేస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఇతరరాష్ట్రాల్లో జైళ్ల కన్నా మనరాష్ట్రంలో జైళ్లు ఎక్కువ వసతులు కలుగజేస్తున్నాయి. నేను మధ్య ప్రదేశ్‌లోవున్న జైల్సు చూచాను. అక్కడ జైల్సులోఉన్న ఖైదీలకన్నా మన జైల్సులోవున్న ఖైదీలు బాగా చూడబడుచున్నారని నా విశ్వాసం. బీడీలు సంగతి కూడా ఒక సిఫారసు ఏమోగాని దానినికూడా ఆలోచిస్తాము.

Sri N. SREENIVASA RAO :—అధ్యక్షా! జైల్సులో కొందరు professional conviects వుంటున్నారు. వాళ్లకు టెక్నిక్ బ్రహ్మాండముగా తెలుసు. అందుచేత వారలకు ఇతర ఖైదీలతో సంబంధములేకుండా ఏర్పాటుచేయడమువల్ల క్షేమము వున్నదనిచెప్పి ప్రభుత్వము గుర్తించి అలాంటిఏర్పాటు చేస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—ఎక్కువసార్లు జైళ్లలో వున్నవారిని habituals అంటారు. అటువంటివారు విశాఖపట్టణంలో సపరేటుగా వున్నారు.

SRI P. SREERAMULU :—ఈమధ్య మంగళగిరి కొండలవద్ద ఒక సెంట్రలుజైలు కట్టుతారని, అధికారులువచ్చి పరిశీలనలుచేశారని పత్రికలలో చూచాను. ఆ ఆలోచనలను విరమించుటకు ప్రభుత్వము ప్రయత్నిస్తుందా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—I. G. of Prisons రాష్ట్రంలో వున్న స్థలాలు అన్నీ పరిశీలన చేస్తున్నారు. బాపట్లదగ్గర మంచి స్థలంవున్నది, చాలా ఎకరాలపొలము వున్నది. అక్కడ కడితే బాగుంటుందని ప్రభుత్వము ఆలోచిస్తున్నది.

SRI PILLALAMARRI VENKATESWARLU:—ఆకమిటీ రికమండేషన్లలో ఈఖైదీలను కొంతమందిని పెరోలుక్రింద పంపించాలనే అవకాశాలు కల్పించాలని సూచనగా వున్నది. దానిని ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—అలాంటి ఖర్చులేని సలహాలు ఏవైనా తప్పకుండా ఆలోచిస్తాము.

SRI S. K. V. KRISHNAVATARAM:—ఇప్పుడు జైల్సులోని కండిషన్లగురించి చూచేనిమిత్తము Honorary Visitors వున్నారా? ఇకముందు శాసనసభ్యులను Honorary Visitors గా నామినేటు చేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరం వున్నదా?

THE HON. SRI N. SANJEEVA REDDI:—ఇప్పుడు ప్రతి మెంబరు తన నియోజకవర్గంలోని జైల్సును చూడ్డానికి అధికారము వున్నది. మీకు అంత తీరిక, ఓపికవుంటే వెళ్లి చూడవచ్చును.

SRI P. SUNDARAYYA:—సబ్ జైల్సునుకూడా చూడవచ్చా?

THE HON. SRI. N. SANJEEVA REDDI:—చూడవచ్చు.

SRI P. SUNDARAYYA:—జైల్సులోవున్న ఖైదీలను పట్టపగలు సెల్సులో కాకుండా బయటవుంచాలనే నిబంధన ఖచ్చితంగా వున్నప్పటికీ కూడా ఏ సబ్ జైలులోనుకూడా కనీసం గన్నవరం సబ్ జైలులో నేను చూచినంతలో ఆరకంగా కాకుండా దినము అంతాకూడా సెల్సులోనే పెట్టి బిగిస్తున్న సంగతి ప్రభుత్వానికి తెలుసా? దానిని గురించి ఏమిచర్య తీసుకొంటున్నారు?

THE HON. SRI N. SANJEEVA REDDI:—ఆ సబ్ జైల్సు దగ్గర open ground, ప్రొటెక్షను, కాంపౌండు, అన్నీవున్నప్పుడు సులభంగా బయటకు వదులుతారు. ఏమీలేకుండా బయటకు వదిలితే కష్టముఅవుతుంది అని అలాంటి సబ్ జైల్సులో ఇలా జరిగిందంటే అంగీకరిస్తాను. ఇతరసదుపాయాలు చేసేదాకా ఆవిధముగా చేయడము కష్టమౌతుంది.

SRI P. SUNDARAYYA:—గన్నవరం సబ్ జైలులో పెద్దస్థలము లేకపోయినా చుట్టూ సెల్సు, మధ్యన ఖాళీస్థలము వుంది. అక్కడకూడా వదలకుండా కొట్టులోనే బిగిస్తున్నారు. అడిగితే మాకు తగినబందోబస్తు లేదంటున్నారు. ఇటువంటి జైళ్లలోఅయినా బయటవుంచేదానికోసం వెంటనే ఆర్డర్లు పంపిస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:—ఇది విచారించి ఆ రకంగా అవకాశాలువుంటే వదలకపోతే ఎందుకు వదలలేదో తెలుసుకొంటాము.

SRI RAJA RAM:—అనంతపురంలో జైలుకట్టే ఆలోచన వున్నదా?

THE HON. SRI N. SANJEEVA REDDI:—అనంతపురం దగ్గర గవర్నమెంటువారు ex-army men కు గాను, బావులను, నూతులను, త్రవ్వించి,

ప్రభుత్వము చాలా ఖర్చుపెట్టింది. అందులో experimental గా open జైలు పెట్టే ప్రయత్నము చేద్దామని ఆలోచిస్తున్నాము. మామూలుమాదిరి కాకుండా ఖైదీలతో వ్యవసాయము చేయించి వారికి ఎక్కువ freedom ఇచ్చి వాళ్లను ఏమైనా మార్పుచేయడానికి వీలవుతుందా అనే సమస్య గురించి ప్రభుత్వము ఆలోచిస్తున్నది.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—గుంటూరు సబ్ జైలు చాలా ప్రొటెక్షను ఉన్న జైలు. అక్కడ పగలు లాకప్ లేకుండా చేస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—ఇందాక సుందరయ్యగారు అడిగినప్రశ్న ఇదే. ప్రతిపూళ్లోనూ సబ్ జైలు వున్నది. దానిని గురించి ప్రత్యేకంగా అడగవలసిన అవసరములేదు. సుందరయ్యగారు అడిగింది ఒక్క గన్నవరం జైలు విషయంలో నైనా ఒకరూలుచేస్తే అది అన్నిసబ్ జైల్సుకు apply అవుతుంది. అక్కడ లాకప్ చేస్తుంటే మిగతావాటికూడా లాకప్ చేస్తాము.

SRI C. SUBBARAYUDU:—ఈ సబ్ జైల్సులో accommodation లేని కారణంచేత ఒక్కొక్క సెలానులో వుంచవలసిన దానికంటే ఎక్కువ సంఖ్యను వుంచుతున్నారు. అట్లా లేకుండా ఇంతమందికన్నా ఎక్కువ వుంచకూడదు అనే నిబంధన పెట్టి అటువంటి సదుపాయం కలుగచేస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—అలాంటి సదుపాయము చేయదలచుకొంటే అప్పుడప్పుడు అందరిని వదలిపెట్టడమే మార్గము. జైళ్లులేవు కనుక, సబ్ జైల్సు ఎక్కువగా రద్దీగా వున్నమాట నిజమే. ఇద్దరు ముగ్గురినికూడా ఒక్కొక్క సెల్ లో వేస్తున్నారు. అవసరము వచ్చినప్పుడు విధిలేక ఆపని చేస్తున్నారు. కొత్తజైల్సు కట్టుకునేవరకు ఈ పరిస్థితులు తప్పవేమో ననుకుంటాను.

MR. SPEAKER:-Questions Nos. 86 and 87 relate to jamabandi. They may be clubbed together and answers given.

Abolition of Jamabandi System.

86—

* 224 Q.—SRI S. VEMAYYA : Will the Hon. the Minister for Revenue be pleased to state whether there are proposals with the Government to abolish Jamabandi System in the State now ?

THE HON. SRI K. CHANDRAMOULI :

The answer is in the negative.

Postponement of Jamabandi in the State.

87—

* 557-A Q.—SRI S. VEMAYYA and Sri B. SANKARAYYA : Will the Hon. the Minister for Revenue be pleased to state—

(a) whether it is a fact that the Jamabandi in every district in the State has been postponed ; and

(b) if so, the reasons therefor ?

THE HON. SRI K. CHANDRAMOULI :

(a) and (b) :

The jamabandi for fasli 1364 in districts where it has not already been held has been ordered to be held after 1—7—55 as the Revenue staff in all the districts will be preoccupied till the end of June 1955, with the formulation of District, Taluk and Village plans for the Second Five Year Plan.

SRI S. VEMAYYA :—జమాబందిని కండక్టు చేసినందువల్ల ప్రభుత్వానికి అంత రివెన్యూవస్తుందనే ఉద్దేశ్యము లేకపోవచ్చును. జమాబందీలవల్ల ప్రజలకు నష్టము, అక్కడ స్టాఫ్‌కు దానివల్ల రివెన్యూ అదనముగావచ్చేదిలేదు. కొబట్టి ఈ జమాబందీని తీసివేసేదానికి త్వరగా ఆలోచించేదానికి ప్రభుత్వము పూనుకొంటుందా?

THE HON. SRI K. CHANDRAMOULI :—జమాబందీవల్ల ప్రభుత్వానికి డబ్బురాదు. జమాబందీ లెఖ్ఖలను సరిచూస్తారు. రెమిషన్లు ఇస్తూవుంటారు. జమాబందీ చాలా అవసరము అనిచెప్పి ప్రభుత్వముయొక్క అభిప్రాయము.

SRI B. SANKARAIAH :—ఇప్పుడు మాసూలు అయిపోయినది cultivation రోజుల్లో జమాబందీ జరుపుతున్నారు. అటువంటిప్పుడు ఈ పెనాల్టీలను, ఈ బీదలు. వ్యవసాయకూలీలు కట్టుకోవడం కష్టము కొబట్టి, పెనాల్టీలను వసూలుచేయడానికి దీనిని వాయిదావేస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—జమాబంది ఇప్పుడు జరుగుతోంది. జూన్‌కు అయిపోయింది. తరువాత జమాబందీ జరుపమన్నాము. వాయిదాలు వేయడము ఎందుకు అని ఇప్పుడు జమాబందీని జరుపుచున్నాము.

[29th July 1955

SRI P. RAJAGOPALA NAIDU :—ఈ జమాబంది రోజుల్లో కరణాలు 10, 12 రోజులు అక్కడవుంటారు. వారికి ఆకాలంలో T. A. ఏమైనా అధికంగా ఇప్పిస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—District Administration పద్ధుచర్చలో చెప్పాము.

Mr. SPEAKER :—It has already been answered.

Sri V. VISWESWARA RAO :—జమాబంది జరుగుతూ వున్నది అంటున్నారు. ఇప్పుడు కొన్నిచోట్ల శిస్తులు, penalties ను ఖాయపరచవచ్చు. వాటిని మాయిదావేస్తారా?

THE HON. SRI K. CHANDRAMOULI :— వేరేప్రశ్న వేయండి.

SRI C. SUBBARAYUDU :—జమాబంది time లో మామూళ్లు వసూలుచేసేపద్ధతి ఇంకా జరుగుచున్నది. అటువంటివి జరుగకుండా ప్రభుత్వము చర్య తీసుకుంటుందా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఏదైనా case వారికితే తగినచర్య తీసుకుంటారు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—జమాబందీ ముందు ఆఖరున రైతులు సమావేశము జరిపి పరిస్థితులు చూడాలని Board Standing Orders లో ఉన్నవి. అది సరిగా అమలు జరుగుటలేదు. అది జరిగేటట్లు చూస్తారా ?

THE HON Sri K. CHANDRAMOULI :—అటువంటివి ఏమైనా వుంటే ఆలోచిస్తాము.

SRI S. VEMAYYA:—1364 ఫసలీలోనూ అంతకుముందున్నూ ఎన్ని జిల్లాలలో జమాబందీ పూర్తిఅయినది? ఇంకా కావలసిన జిల్లాలలో తెలుసుకోవచ్చునా?

THE HON. SRI K. CHANDRAMOULI :—వేరేప్రశ్న వేయండి.

Subsidy to Kondapalli Toys Industry.

88—

* 85 Q.—SRI S. VEMAYYA : Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) whether the Government of India sanctioned any subsidy to encourage "Kondapalli Toys" industry to this State for the year 1953-54 ;

(b) if so, whether the amount was spent ; and

(c) how it was spent ?

THE Hon. SRI K. VENKATA RAO :

(a) No, Sir.

(b) and (c) Do not arise.

SRI S. VEMAYYA :—ప్లానింగు మంత్రిగారికి పూర్వమునుంచి బొమ్మలకు పరిశ్రమలు దేశములలో ఉంటున్నమాట తెలుసా? అవి యిప్పుడు మూలపడినవి. ఈ బొమ్మలాటవగైరాలను వృద్ధిచేయడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా?

THE HON SRI K. VENKATA RAO :—ప్రభుత్వం ఆలోచించింది. వేమయ్యగారు తప్పు ప్రశ్నవేసి గవర్నమెంటుమీద పడితే ఏమిలాభము? 1955-56 గురించి అడిగితే చెప్పవాడిని. రూ. 5000/- లు క్రిందటి సంవత్సరము co-operative society కి ఇచ్చారు. రు. 5400/-లు training facilities కు ఇచ్చి కొండపల్లిని బాగుచేయడానికి ప్రభుత్వము విశ్వప్రయత్నము చేస్తున్నది.

SRI V. VISWESVARA RAO :— 1954-55 లో Government యివ్వలేదు. Co-operative society యిచ్చింది. మొత్తముమీద ఈ బొమ్మల పరిశ్రమ చాలా వ్యాప్తిలో ఉన్నది. దానికి తగినటువంటి facilities కలుగజేసి వ్యాపార సౌకర్యములు కలుగజేస్తారా?

THE HON. SRI K. VENKATA RAO :—నేను చేయవలసినది అంతాచేస్తున్నాను. గత సంవత్సరములో 5 వేల రూపాయలు working capital క్రింద co-operative society కి యిచ్చాము. తరువాత రు. 5400/- లు 'for affording training facilities in the art of toy manufacture to young men at Kondapalli యిచ్చాము; కనుక గవర్నమెంటుతగిన శ్రద్ధతీసుకుంటున్నది. ఇంకా రు. 5000/- లు grant ఇచ్చాము. 15 మంది పిల్లలకు training ఇప్పిస్తున్నాము. ఇంకా చాలా వ్యవహారములు జరుగుచున్నవి. వారు కొండపల్లి మెంబరు కనుక వారు కొన్ని బొమ్మలు తీసుకువచ్చి నాకుయిస్తే ఇంకా బాగా ప్రోత్సాహము యిస్తాము.

Committee to enquire into the Working of the Co-operative movement.

89—

* 655 Q.—SRI P. VENKATASUBBAYYA: Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be

29th July 1955]

pleased to state whether there is a proposal with the Government to appoint a Committee to enquire into the working of the Co-operative movement ?

THE Hon. SRI D. SANJIVAYYA : No, Sir.

SRI P. VENKATASUBBAYYA.—ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో ఆంధ్రరాష్ట్రములోకూడా Co-operative Society Act VI of 1932 అమలు జరుగుతూఉన్నది. ఆంధ్రరాష్ట్రములోకూడా ప్రస్తుత పరిస్థితులలో ఈ సహకార పద్ధతులకు పర్యాలోకనముగా విచారించి తగుచర్యతీసుకోవాలని వారు సంకల్పించినప్పుడు యీ ప్రభుత్వము ఎందుకు సంకల్పించకూడదు అని ప్రశ్నిస్తున్నాను.

THE HON. Sri D. SANJIVAYYA :— మొన్నటివరకుకూడా మద్రాసుతోకలిసిఉన్నాము. కాబట్టి ప్రస్తుతము అక్కడకు ఇక్కడకు తేడాలేదు. వారు ఒక కమిటీని నియమించారు. ఆ కమిటీవారి నివేదిక వచ్చినప్పుడు తరువాత అది ఏవిధముగానైనా సహకారంగా ఉన్నదేమో చూచి మనకు ప్రత్యేకముగా ఒక శాఖ కావాలంటే అప్పుడు ఆలోచిస్తాము.

Students studying in other countries.

332—

* 621 Q.—SRI P. GOPALAKRISHNA REDDI : Will the Hon. the Chief Minister be pleased to state :

(a) the number of students of this State studying outside India, in England, America, Russia and China ; and

(b) the number of students that were given Government help ?

THE Hon. SRI B. GOPALA REDDI :

(a) the number of students of this State studying outside India :—

(i) England	...	4
(ii) America	...	10
(iii) Russia	...	Nil
(iv) China	...	Nil

(b) Sri P. Bhujangarao, Assistant Lecturer in Mathematics, College of Engineering, Anantapur has been deputed to U.S.A. under Point Four Programme during 1954. The

cost of passage both ways is met by the State Government. As his absence is treated as on duty, he also gets the pay and allowance admissible to him.

SRI P. RANGA REDDI :—విదేశములకు చదువుటకు వెళ్ళిన 14 మందిలో స్త్రీలు ఎంతమంది ? అందులో లలితకళలు నేర్చుకోడానికి వెళ్ళినవారు ఎంతమంది ?

THE HON. SRI B. GOPALA REDDI :—Out of the 10 students studying in U. S. A., one is a lady and the rest are men. లలిత కళలకు ఎవరూ వెళ్ళలేదు.

MR. SPEAKER :—Questions Nos. 333 and 334 may be clubbed together and answers given.

Iron Ore near Jaggayyapeta, Nandigama Taluk.

333—

* 1146 Q.—Sri A. KALESWARA RAO : Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :

(a) whether the Government are aware that iron ore is available in the land about 2000 acres in area near Jaggayyapeta, Nandigama taluk which belongs to Government ;

(b) whether any persons applied to Government to give those lands on lease to them and if so, their names ; and

(c) if not, whether the Government themselves arrange for taking out the ore and export it ?

THE HON. SRI K. VENKATA RAO :

(a) Yes, Sir, but the actual area is not yet determined.

(b) Several applications have been received for the grant of mineral, concessions for iron ore over the area, but as the Government have been examining a scheme proposed by Prof. Mahadevan for the utilization of these reserves, the area has not yet been granted to anybody on a mining concession for iron ore. As the matter is still under consideration, the Government do not consider it advisable in the public interest to disclose the names of the applicants.

(c) Does not arise.

29th July 1955

Opening of an Iron Factory near Jaggayyapet.

334,

* 1148-A. *Q.* : SRI A. KALESWARA RAO :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :

(a) whether the Government propose to open an iron factory near Jaggayyapet ; and if so when ;

(b) whether the Government propose to open some more cement, soap and sugar factories ?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) The question is under examination and no final decision has yet been reached.

(b) Yes, Sir. But they will be in the private sector.

SRI A. KALESWARA RAO :—ఇక్కడ వున్నటువంటి ఇనుపరాయి కొన్ని యెకరములలో నిర్ధారణ కాకపోయినప్పుడు గవర్నమెంటు స్వాధీనము చేసుకొని త్రవ్వించి దానిని అక్కడనే ఉంచుటగాని లేక యింకొకచోటికి పంపించడముగాని చేస్తే ప్రభుత్వమునకు చాలా లాభముంటుంది కనుక ఆవిధముగా చేస్తుందా?

THE HON. SRI K. VENKATA RAO :—లాభమువచ్చే వ్యవహారములలో గవర్నమెంటు జోక్యం పుచ్చుకోవడము లేదు. ఆకొకిరాయిని యినుము క్రింద తయారుచేయడానికి వీలుంటే ప్రభుత్వము జోక్యము కల్గించుకొంటుంది. అంతేగాని ఊరికే త్రవ్వటానికి ప్రభుత్వం జోక్యము కల్గించుకొనదు.

SRI V. VISWESWARA RAO :—మంత్రిగారు మహాదేవన్ రిపోర్టుకు wait చేస్తున్నాము అని చెప్పారు. ఇప్పుడు అక్కడనుండి కొకిరాయి చాలా ఎగుమతి అవుచున్నది. దానిని ఆపుచేసేచర్య తీసుకుంటారా ?

THE HON. SRI K. VENKATA RAO:—ఇన్నాళ్ళనుంచి యెగుమతి అయినది 5 లక్షల 80 వేల టన్నులుమాత్రమే. అది కూడా private lands లో నుంచే ఎగుమతి అవుతున్నది. గవర్నమెంటు భూములకుగాని పొరంబోకులకుగాని మేము licence ఇవ్వలేదు. Private lands యజమానులను ఎగుమతి చేయకుండా ఆపటము ప్రభుత్వముయొక్క policy కాదు.

SRI A. KALESWARA RAO :—ప్రయివేటు స్థలములుకూడా ప్రభుత్వము యెందుకు వశపరచుకొని యెగుమతి చేయకూడదు? అని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

THE HON. SRI K. VENKATA RAO :—ఇది nationalisationకు సంబంధించింది. ప్రస్తుత ప్రభుత్వ విధానం mines ను nationalise చేయడము కాదు.

Harijan Hostels in Bobbili, Salur etc.

335—

* 1065 *Q.*— SRI P. GUNNAYYA :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state :

whether there is a proposal to open hostels for the benefit of the Harijan students in the Taluk Headquarters town of Bobbili, Saluru, Palakonda and Patapatnam ?

THE HON. SRI G. LATCHANNA :—Proposals are under consideration.

SRI P. GUNNAYYA :—ఎంతో కాలమునుంచి పాతపట్టణము బొబ్బిలి సాలూరులలో హాస్టల్సు ఏర్పాటును గురించి ఆందోళన చేస్తున్నాము. గవర్నమెంటు hostels ను యేర్పాటుచేశారా ?

THE HON. SRI G. LATCHANNA :— పరిశీలన పూర్తి అయిన వెంటనే ప్రభుత్వం hostels ను ఏర్పాటు చేస్తారు.

SRI L. LAKSHMANA DAS :—ప్రతితాలూకా headquarters లోనూ hostel పెట్టడానికి ప్రభుత్వము నిర్ణయిస్తుందా ?

THE HON. SRI G. LATCHANNA :— Policy ఏమో యిదివరకు ప్రభుత్వము ప్రకటించింది. దానిప్రకారము ఎన్నిచోట్ల పెట్టగలమో అనేసమస్య ప్రభుత్వము పరిశీలిస్తుంది.

SRI N. SRINIVASA RAO :—ప్రస్తుతము ఉన్నటువంటి hostels ఒక తాలూకాలో ఎక్కువగా మరొక తాలూకాలో తక్కువగాఉన్నవి. అందు చేత ప్రభుత్వము ప్రతితాలూకాలో హరిజనులతోపాటు ex-criminals కు backward classes కు కలిసివచ్చేట్లు hostels ఏర్పాటు చేస్తారా?

THE HON. SRI G. LATCHANNA :—గౌరవసభ్యులు చెప్పిన కారణమువల్లనే కనీసము ప్రతితాలూకాలో ఒక hostel పెట్టడము మంచిదని మనవి చేశాను. అయితే ఇప్పుడు ఉన్న ఆర్థికస్తోమతనుబట్టి hostel లేని తాలూకాలు ఎన్ని

29th July 1955]

ఉన్నవి, ఎక్కడెక్కడ పెట్టగలము అనేది పరిశీలనలో ఉన్నది. పరిశీలనపూర్తి అయితే దానిని గురించి వెంటనే చర్యతీసుకుంటాము.

SRI N. VENKAIAH :— గుంటూరు జిల్లాలో ఇంకా ఎక్కువగా hostels ను ప్రభుత్వము ఏర్పాటు చేస్తారా?

THE HON. Sri G. LATCHANNA :— ఇప్పుడు hostels లేని తాలూకాలలో ఏర్పాటు చేయగలరా అన్నదే ప్రశ్న.

SRI P. VENKATASUBBAYYA :—Director of Harijan Welfare అనుమతితీసుకోండా నూతనముగా hostels పెట్టడముగాని high schools లో చేర్చుకోవడము గాని వీలులేదు అని చెప్పారు. కాని అవసరమైన చోట్లనైనా hostels ను యేర్పాటుచేస్తారా ?

THE HON. SRI G. LATCHANNA:—ఇప్పుడు నేను చెప్పింది hostel లేనిచోట్ల పెట్టడం మంచిదని. అయితే ఆర్థికస్తోమతనుబట్టి ఎన్నిచోట్ల పెట్టగల మనేది పరిశీలనలో వున్నది. నేను చెప్పింది అర్థముచేసుకోకుండా ప్రశ్న వేయడం భావ్యం కాదు.

12 Noon

SRI S. NARAYANAPPA :—క్రొత్తగాపెట్టే hostels ప్రభుత్వం నిర్వహిస్తుందా ? లేక grants రూపంగా private persons కు ఇస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :— మొత్తం సమస్యనే పరిశీలిస్తున్నాము.

Sri PRAGADA KOTAIAH :—తాలూకాలు units గా పెట్టుకునే దానికంటె కాలేజీలు వున్నచోట విధిగా hostel నిర్వహించడానికి పూనుకుంటారా?

THE HON. SRI G. LATCHANNA :—ప్రశ్న వేరు అయినా పరిశీలనలో వున్నదని మనవిచేస్తున్నాను.

Harijan Welfare Schools in Anantapur District.

336—

* 1126 *Q.*—SRI M. RAJARAM :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state :

the number of Harijan Welfare Schools in the Anantapur District and whether there is any proposal to start new schools for 1955-56 ?

THE HON. SRI G. LATCHANNA :—

The number of Harijan Welfare Schools in the Anantapur District during 1954-55 was 64. There is no proposal to start new schools for 1955-56 in the Anantapur District.

UNSTARRED QUESTIONS.

High School Teachers.

1—

29 Q.—SRI S. VEMAYYA : Will the Hon. the Chief Minister be pleased to state—

(a) the number of High School Teachers in District Board and Municipal High Schools in the State now ; and

(b) the number of Harijans out of them now ?

A.—(a) 8,953.

(b) 155.

Sub-divisional Magistrates, etc.

2—

908 Q.—Sri M. RAJESWARA RAO :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state the number of (i) Harijans and (ii) Backward Classes working as (a) Sub-Magistrates (b) First Class Magistrates (c) Sub-divisional Magistrates ; and (d) District Magistrates, on 31st March 1955 ?

A.—(i) Harijans ... Nil.

(ii) Backward Classes.— ...

(a) Sub-Magistrates ...	8
(b) Additional First Class Magistrates	1
(c) Sub-divisional Magistrates ...	Nil
(d) District Magistrates ...	1

29th July 1955]

Tahsildars, Deputy Tahsildars, etc.

3—

43 Q.—Sri S. VEMAYYA :—Will the Hon. the Minister for Revenue be pleased to state—

(a) the number of Tahsildars,

(b) Deputy Tahsildars ; and

(c) Upper Division Clerks in the Revenue Department in the State (in the districts) now ?

A.—(a) 205.

(b) 482.

(c) 994.

Typhoid Cases.

4—

158 Q.—Sri S. VEMAYYA :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) the number of typhoid cases admitted into Government Hospitals ;

(b) the number of deaths ; and

(c) the number cured in the State for the year ending 1954 ?

A.—(a) 4,537.

(b) 317.

(c) 4,220.

Secretariat Service.

5—

67 Q.—Sri S. VEMAYYA :—Will the Hon. the Chief Minister be pleased to state the number of Government servants in the Secretariat Service now categorically and the number of Harijans out of them in each item ?

A.—It is presumed that the Honourable Member requires information only about members of the Andhra Secretariat Service and not about those of lower ranks as well. Particulars of the staff as on 16th April 1955, are furnished below :—

Name of the Category.	Total number of persons in the entire Secretariat.	Number of Harijans out of them
Superintendents ...	131	2
Personal Assistants ...	9	Nil.
Personal Clerks ...	11	Nil.
Upper Division Clerks ...	292	1
Lower Division Clerks ...	152	1
Typists including Steno-typists ...	162	1

Number of cases on the file of Sub-Magistrates (Judicial).

6—

910 Q.—SRI M. RAJESWARA RAO :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) the total number of cases on the file of each of the Sub-Magistrates (Judicial) during the calendar year 1954 ; and

(b) the number of cases disposed of by them during the year in West Godavari district ?

29th July 1955]

A.—(a) and (b)

		Total Number of cases on file.	Number of cases disposed of.
1	Sub-Magistrate, Eluru ...	2,318	2,080
2	Additional Sub-Magistrate, Eluru ...	1,517	1,408
3	Principal Sub-Magistrate, Bhimavaram ...	1,494	1,483
4	Additional Sub-Magistrate, Bhimavaram ...	1,104	1,077
5	Sub-Magistrate, Kovvur ...	2,447	2,406
6	Sub Magistrate, Tanuku ...	1,556	1,390
7	Sub-Magistrate, Narsapur ...	1,489	1,470
8	Sub-Magistrate, Chintalapudi ...	1,517	1,485
9	Sub-Magistrate, Palacole ...	1,301	1,275
10	Sub-Magistrate, Tadepalligudem ...	1,597	1,535

The figures given above are only for the period from 1st April 1954 to 31st December 1954, as the Scheme of Separation was introduced in West Godavari district only on 1st April 1954, and there were no Judicial Magistrates prior to that date.

Reserve Sub-Registrars, etc.

7—

223 Q.—SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Revenue be pleased to state—

(a) the number of Reserve Sub-Registrars in the State now working in pursuance of G.O. Ms. No. 3327, Revenue, dated 30th December 1949 ;

[29th July 1955

(b) the number of Section Writers in Registrar and Sub-Registrar's Offices in the State whose services have been regularized for the year ending 1954;

(c) the number of Section Writers who have put in 5 years and above, whose services have not been regularised ; and

(d) (1) the number of permanent ; and

(2) temporary Sub-Registrar's Offices in the State now ?

A.—Clause (a)—G.O. Ms. No. 3327, Revenue, dated 30th December 1949, is no longer in force. There are 16 Reserve Sub-Registrars working in Andhra State.

Clause (b)—137.
Clause (c)—Nil.
Clause (d) (1)—170.
(2)—14.

Cases of Plague.

8—

267 Q.—SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(1) the number of attacks ; and

(2) deaths from plague for the year ending 1954, in the State ?

A.—The number of attacks and deaths from plague during the year 1954 was 65 and 23 respectively.

Compensation to victims of accidents.

9—

193- B Q.—SRI S. VEMAYYA:—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state—

(a) the number of accidents, (1) fatal, (2) non-fatal that took place in the factories ; and

29th July 1955]

(b) the amount of compensation paid to the victims for the year 1954 out of clause (a) in the State ?

A.—Clause (a)—

Fatal accidents	... ...	24
Non-fatal accidents	... ...	92
	Total ...	116

Clause (b)—

	Rs.	A.	P.
Amount of compensation paid to fatal cases	15,733	0	0
Amount of compensation paid to non-fatal cases	29,210	14	10
Total ...	44,943	14	10

Bull-dozers, Tractors etc.

10—

277 Q.—Sri S. VEMAYYA :—Will the Hon. the Chief Minister be pleased to state—

(a) the number of (i) Bull-dozers, (ii) Tractors, (iii) Oil Engines and (iv) Pump sets in the State now ; and

(b) the number out of them in good condition ?

A.—(a) The number of bull-dozers, etc., under the control of the Agriculture Department in the State now and the number out of them in good condition are as follows :—

	Number under the control of the Agriculture Department.	Number in good condition.
Bull-dozers ...	90	63
Tractors ...	61	37
Oil engines ...	286	262
Pump sets ...	49	19

[29th July 1955

Original suits in the District Munsif's Courts of Kovvur and Tanuku.

11—

914 Q.—SRI M. RAJESWARA RAO :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) the number of original suits instituted in the Courts of the District Munsifs at (i) Kovvur and (ii) Tanuku of West Godavari district during the calendar years 1950, 1951, 1952, 1953 and 1954, and

(b) the total number of cases taken in appeal from the judgments of each of those courts during the period ?

A.—The information is given below :—

Year.	Number of original suits filed in Kovvur District Munsif's Court.	Number of original suits filed in Tanuku District Munsif's Court.
(a)—		
1950 ...	670	501
1951 ...	724	545
1952 ...	761	644
1953 ...	768	691
1954 ...	382	544

Year.	Number of cases taken in appeal from the judgments of Kovvur District Munsif's Court.	Number of cases taken in appeal from the judgments of Tanuku District Munsif's Court.
(b)—		
1950 ...	120	75
1951 ...	183	130
1952 ...	163	92
1953 ...	99	74
1954 ...	124	78

29th July 1955]

Assessed and unassessed waste land in Gudur and Sulurpet Taluks.

12—

641 Q.—SRI P. GOPALAKRISHNA REDDI :—Will the Hon. the Minister for Revenue be pleased to state—

(a) the extent of the assessed waste land and unassessed waste land available for grant on pattas to the people in Gudur and Sulurpet taluks of Nellore district ; and

(b) the extent of cultivable waste land fit for cultivation in Nellore district by taluk-war ?

A.—Clause (a)—The extents of assessed and unassessed waste lands available for assignment in Gudur and Sulurpet taluks of Nellore district are as follows :-

Taluk.		Assessed waste land. ACS.	Unassessed waste land.
1. Gudur taluk	...	4320–54	Nil.
2. Sulurpet taluk	...	156–76	Nil.

Clause (b)—The extent of cultivable waste land fit for cultivation in each taluk of Nellore district is as follows :—

Taluk.		Extent in acres.
1. Nellore	...	6,771
2. Rapur	...	10,424
3. Kovvur	...	14,709
4. Kavali	...	21,112
5. Udayagiri	...	22,916
6. Atmakur	...	24,217
7. Kandukur	...	25,895
8. Kanigiri	...	43,437

[29th July 1955

Pradesh Bharat Sevak Samaj.

13—

383 Q.—SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) the amount of money granted to Pradesh Bharat Sevak Samaj in the State for the year (i) 1953-54, (ii) 1954-55 towards the schemes of Local Development with half grant ; and

(b) (i) the number of such works ; and
(ii) with estimated costs ?

A.—(a) (i) Rs. 3,000 for 1953-54.
(ii) Rs. 27,050 for 1954-55.
(b) (i) 7.
(ii) Rs. 61,100.

Reserved and Non-Reserved Forest in Salur, Bobbili, etc., Estates.

14—

567 Q.—SRI P. GUNNAYYA :—Will the Hon. the Chief Minister be pleased to state the number of acres of reserved and non-reserved forest areas in Salur, Bobbili, Parvatipur, Sangamvalasa and Kuruppam Estates ?

A.—The information is furnished below :—

	Name of Estate.	Area proposed to be treated as unreserved.	Area retained and proposed to be reserved.
		ACS.	ACS.
1	Salur ...	6,200	33,136
2	Bobbili ...	1,135	18,427
3	Parvatipur ...	3,000 (already reverted).	6,000
4	Sangamvalasa	...	8,000
5	Kuruppam ...	34,721·85	77,279·15

29th July 1955]

Sessions cases tried by the Sessions Judge, West Godavari Division.

15—

916 Q.—SRI M. RAJESWARA RAO :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state the total number of Sessions cases tried by the Sessions Judge, West Godavari Division and the number of them which ended in (a) (i) hanging (ii) transportation for life (iii) imprisonment for less than 3 years, and (iv) acquittal during each of calendar years 1953 and 1954 ?

A.—(a) & (b) The information is given below :—

Year.	Number of cases tried.	Convicted.	Acquitted.	Persons.		
				Hanged.	Transported.	Imprisoned.
1953	33	16	17	6	3	9
1954	31	17	14	2	6	30

Cultivable waste land.

16—

948 Q.—SRI M. RAJESWARA RAO :—Will the Hon. the Minister for Revenue be pleased to state—

(i) the total extent of cultivable waste land in each district ; and

(ii) in each of the Firkas of Divi taluk of Krishna district on 31st March 1955 ?

A.—The information required has to be gathered from all villages in the State. The volume of work will be heavy and the Government consider that its usefulness would not be commensurate with the labour and time involved in collecting it.

[29th July 1955

Royalty from mica mines.

17—

474 Q.—Sri P. GOPALAKRISHNA REDDI :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state the total amount of royalty collected from the Mica Mine owners for the years 1951, 1952, 1953 and 1954 respectively in Nellore district ?

A.—

Year.	Royalty collected.		
	Rs.	A.	P.
1951	76,524	11	0
1952	67,755	8	8
1953	53,363	10	11
1954	46,693	0	9

Acquisition of House-sites for Harijans in Srikakulam district.

18—

585 Q.—Sri P. GUNNAYYA :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state—

(a) the amount allotted to Srikakulam district for the financial year 1954–55, towards acquisition of house-sites for Harijans ;

(b) the amount actually spent for acquisition of house-sites ; and

(c) if so, the number of cases of acquisition actually completed during the year with the names of the villages ?

A.—(a) A sum of Rs. 73,710 was allotted towards acquisition of house-sites for Harijans in Srikakulam district for the year 1954–55 ;

(b) The amount spent during 1954–55 was Rs. 4,552–10–8 ;

29th July 1955]

(c) The number of cases completed is four as given below :

Name of village.	Extent acquired.
	ACS.
(i) Devunipalavalasa village, Chipurupalli taluk	3—00
(ii) Bathili village, Pathapatnam taluk...	1—90
(iii) Komarada village, Parvatipur taluk.	4—14
(iv) Narasipuram village, Parvatipur taluk	2—98
	12—02

Free distribution of Manures, etc.

19—

900 Q.—SRI M. RAJESWARA RAO :—Will the Hon. the Chief Minister be pleased to state the total expenditure incurred by the Government for free distribution of manures (fertilizers), seeds, etc., in each district and in each of the taluks of Krishna district for agricultural purposes for the year 1954-55 ?

A.—The expenditure incurred in each district by the Government on free distribution of manures (fertilizers), seeds, etc., during 1954-55 was as follows :-

	Rs.	A.	P.
Chittoor district—			
Seeds	7,147	13	9
Cuddapah district—			
Manures (fertilizers) ...	3,697	12	3
Agricultural implements ...	1,591	11	3
Kurnool district—			
Seeds	200	0	0
Srikakulam district—			
Seeds	200	0	0
Krishna & other districts ...	Nil.		

[29th July 1955

Appeals before Estates Tribunals.

20—

952 Q.—Sri M. RAJESWARA RAO :—Will the Hon. the Minister for Revenue be pleased to state—

(a) the number of appeals preferred before each of the Estates Tribunals under the Madras Estates (Abolition and Conversion into Ryotwari) Act, 1948, since their constitution upto 31st March 1955 ;

(b) the number of appeals remanded by them for disposal by the Settlement Officers upto 31st March 1955 ;

(c) the number of appeals finally disposed of by them upto 31st March 1955 ;

(d) the total expenditure incurred on the establishment of these Tribunals upto 31st March 1955 ; and

(e) the amount of travelling allowance and daily allowance claimed by the staff of the Tribunals up to 31st March 1955 ?

A.—

	Estates Abolitional Tribunal.						Total.		
	Chittoor.			Vizianagaram.					
Clause (a)...	1,072			2,234			3,306		
Clause (b)...	185			505			690		
Clause (c) ..	778			1,514			2,292		
	RS.	A.	P.	RS.	A.	P.	RS.	A.	P.
Clause (d)...	1,93,537	8	11	3,07,765	8	1	5,01,303	1	0
Clause (e)...	32,474	5	0	19,021	1	0	51,495	6	0

Expenditure on National Development Schemes.

21—

604 Q.—Sri P. GUNNAYYA :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) the expenditure incurred in Amudalavalasa and Nagirikatakam firkas under National Development Schemes for the year 1953–54 ; and

29th July 1955]

(b) the various items of expenditure under the different class of works and improvements and the places benefited thereby ?

A.—(a) As all the National Extension Service Blocks in this State were inaugurated in the first week of April 1954, no expenditure was incurred during the year 1953-54 in Amudalavalasa, National Extension Service Block.

(b) This question does not arise following the answer to the main question.

Glass Beads Training Centres.

22—

756 Q.— Sri P. GOPALAKRISHNA REDDI :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) how many Glass Beads Training Centres are conducted by the Government in this State ;

(b) how many students were trained at these centres each year ever since their inception ;

(c) The annual expenditure on each centre ?

A.—(a) Two glass beads training centres one at Gudur and the other at Renigunta are conducted by the Government. The centre run at Kalahasti has been shifted to Gudur in 1954.

[29th July 1955

(b) The number of students trained each year at these centres are furnished below :—

Place.	Year.	Number of candidates trained in manufacture of bangles.	Number of candidates trained in manufacture of beads.	Total number of students.
Kalahasti ...	1947-48	12	1	13
Kalahasti ...	1948-49	12	2	14
Kalahasti ...	1949-50	11	3	14
Kalahasti ...	1950-51	11	3	14
Kalahasti ...	1951-52	12	3	15
Kalahasti ...	1952-53	11	3	14
Kalahasti ...	1953-54	11	3	14
Gudur ...	1954-55	6	2	8
		86	20	106
Renigunta...	...	Nil.	Nil.	Nil.

(Centre opened on 17th May 1955 only).

(c) The annual expenditure on the centre at Gudur is Rs. 29,000 and on the centre at Renigunta is about Rs. 5,400.

Works executed in National Extension Service Blocks.

23—

943 Q.—SRI M. RAJESWARA RAO :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state the number and the nature of the works executed in each of the National Extension Service Blocks of Krishna district and the Bhimadole Block of West Godavari during the year 1954-55 ?

A.—The number and nature of the works executed in each of the two National Extension Service Blocks in

Krishna district and the Bhimadole Block of West Godavari district are as follows :—

Nature of work.	Number completed.	Number in progress.
Krishna District—Tiruvur Block—		
Wells ...	11	6
Roads and culverts..	2	5
Schools ...	2	...
Library ...	1	...
Park ...	...	1
Community centres...	...	1
Total ...	16	13
Krishna District—Nuzvid Block—		
Wells ...	13	10
Roads and culverts..	6	3
Library ...	...	1
Community centres..	...	3
Maternity Centres ...	...	1
Total ...	19	18
West Godavari District—Bhimadole Block—		
Wells ...	4	...
Roads and culverts...	15	13
Schools ...	3	...
Community centres...	2	...
Drinking water ponds and tanks ...	3	1
Total ...	27	14

Adjournment Motion.

Eviction of tenants from temple lands.

MR. SPEAKER :—The hon. Member Sri. B. Ratnasabhapathy Setty has given notice of an adjournment motion to

discuss the serious situation arising out of the sudden and unexpected wholesale eviction of tenants by the trustees from the temple lands for having failed to pay rents in advance on account of the steep fall in the prices of agricultural commodities. It is neither definite nor of public importance. I rule it out of order.

[*Note* :—An asterisk * at the commencement of a speech indicates revision by the Member.]

III. BUDGET FOR THE YEAR 1955-56.

VOTING OF DEMANDS FOR GRANTS—(contd).

DEMAND XXVII—ELECTRICITY.

THE HON. SRI G. LATCHANNA :—Mr. Speaker, Sir, on the recommendation of the Government I beg to move :

> "That Government be granted a sum not exceeding Rs. 1,16,00,100 under Demand XXVII—Electricity."

ఈ డిమాండు ప్రతిపాదిస్తూ దీని వివరాలు క్లుప్తంగా మనవిచేస్తున్నాను. ఈ డిమాండు రెండువిధాలుగా తీసుకోవలసి వుంటుంది. ఒకటి capital outlayకు సంబంధించిన డిమాండు. దానికి దీనితో సంబంధంలేదు. అది ప్రత్యేకంగా xxxix డిమాండుక్రింద వుదహరింపబడింద నేసంగతి సభ్యులు గుర్తించే వుంటారు. State Revenues నుంచి ఖర్చుఅతువున్న మొత్తాలు యిందులో ప్రత్యేకంగా తెలియచేయబడ్డవి. ఈపద్దుక్రింద దీనికి నికరంగా ఖర్చుచేసే డబ్బు రు. 94,26,7000లు మాత్రమే. మన ఆంధ్రరాష్ట్రం నిర్మాణం అయేసరికి మనరాష్ట్రంలో 6800 చదరపుమైళ్లలో electricity సరఫరా జరుగుతున్నది. దీనిని అయిదు zones క్రింద భాగించారు.

1. మాచ్ ఖండ్
2. తుంగభద్రా
3. నెల్లూరు
4. చిత్తూరు
5. హిందూపురం

మొదట పంచవర్ష ప్రణాళిక పూర్తయ్యేసరికి మనం రు. 24,25,00,0000 లు ఖర్చుకా గలిగిన స్కీములు పూర్తిచేయడానికి estimatesను Planning Commission వారు

ఆమోదించి వున్నారు. ఆంధ్రరాష్ట్రం నిర్మాణం అయ్యేసరికి సరఫరా అవుతున్న electricity వివరాలు—steam engines, oil engines ద్వారా 16,250 K. W. సరఫరా జరుగుతోంది, diesel sets ద్వారా 5,150 K. W. power supply జరుగుతోంది. ఇదికాక 2700 K. W. hydro power మైసూరునుంచి కొంటున్నాము. మద్రాసునుంచి 3400 K. W. మనరాష్ట్రానికి కొని సరఫరా చేస్తున్నాము. మొదట మనరాష్ట్రంలో నిర్మాణంకాబోతున్న క్రొత్త power project లో మాచ్ ఖండ్ ఒకటని నేను ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు. అది పూర్తిఅయితే ఒకలక్ష రెండువేల K. W. కలిగిన విద్యుచ్ఛక్తిని మనం వుత్పత్తి చేసుకోగలము. ఇందులో మొదటి దశలో 51,000 K. W. శక్తిని మనరాష్ట్రంలో వుత్పత్తి చేసుకోగలుగుతాము ఆగస్టు మూడవవారంలో 17000 K. W. శక్తిని ఉత్పత్తి చేయగలిగిన మొదటి టర్బైన్ యొక్క ప్రారంభోత్సవం జరపడానికి తగినస్థాయిలో ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి. దానికి సంబంధించిన exibition కు విశాఖపట్టణంలో 19 వ తేదీన ప్రారంభోత్సవం జరుగబోతోంది. మాచ్ ఖండ్ power project ఒరిస్సాప్రభుత్వానికి మనకు సంబంధించిన నిర్మాణం. ఇందులో వుత్పత్తి అయిన power 70% ఆంధ్రరాష్ట్రానికి, 30% ఒరిస్సారాష్ట్రానికి పంపకం జరుగుతుంది. తుంగభద్ర power project నిర్మాణానికి మొత్తం రు 19,56,00,000 లు ఖర్చు అంచనా వేయబడింది. ఇందులో రు. 15,03,00,000లు వరకు ఆంధ్రరాష్ట్రం భరించవలసి వుంటుందని మనవి చేస్తున్నాను. తుంగభద్ర ప్రాజెక్టు మొత్తం 36,000 K. W. power వుత్పత్తి చేసుకోడానికి స్కీము యేర్పాటుచేయబడ్డది. మొత్తం ఖర్చు రు. 7,94,00,000 లు అయినవి. రు. 3,50,40,000లువరకు ఆంధ్రరాష్ట్రం ఖర్చు భరించాలి. ఇందులో వుత్పత్తి అయేదానిలో 80% ఆంధ్రరాష్ట్రం; 20% మైసూరురాష్ట్రానికి వినియోగం అవుతుంది. ఇది మైసూరు ఆంధ్రరాష్ట్రాలకు సంబంధించిన నిర్మాణం. 1957 మధ్యలో దానిని ప్రారంభించగలమని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు సంబంధించి వంతవరకు విద్యుచ్ఛక్తికేంద్రాలకట్టడంతో బాటు సరఫరాస్కీములన్నింటిని ఆచరణలో పెట్టగలిగినప్పుడు చవకగా విద్యుచ్ఛక్తి సరఫరాచేసేదానికి అవకాశం వుంటుంది. తుంగభద్ర మాచ్ ఖండ్ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుండగానే వుత్పత్తిఅయే విద్యుచ్ఛక్తిఅందచేయడానికి schemes తయారవుతున్నాయి.

తర్వాత విద్యుచ్ఛక్తి సరఫరా విషయములో ప్రతిచోటకూడా విద్యుచ్ఛక్తి సరఫరా కావాలనే అలజడి ఆందోళన జరుగుతున్నసంగతి గమనించే వుంటారు.

Voting of Demands for Grants (Contd.)

Demand XXVII—Electricity

Sri G. Latchanna] [29th July 1955

అందుచేత ప్రభుత్వము ప్రత్యేకంగా యీనాడు యీపల్లెప్రాంతాలలో వున్నట్టి గ్రామీణ ప్రజలయొక్క ఆర్థికస్తోమతుకు వారి వ్యవసాయ అభివృద్ధి ముఖ్యంగా దృష్టిలో పెట్టుకుని విద్యుచ్ఛక్తి సరఫరా చేయడములో ప్రభుత్వము హెచ్చుమొత్తాలు ఖర్చుచేస్తున్న సంగతి సభ్యులు గమనించినటువంటి విషయమని నా విశ్వాసము. ఈ విద్యుచ్ఛక్తి సరఫరావిషయములో, కొన్ని schemes వెనుక బడుతూవున్నాయని ఏవో కొన్ని schemes ముందుజరుపబడుతూ వున్నాయనే విమర్శలుకూడా యీ cut motion ద్వారా తెలియజేయబడినవి. అది ఎంత మాత్రము జరుగదు. ప్రతిచోటకూడా కొన్ని schemes sanction అయినవి. ఆలస్యము కావడానికి కారణము ప్రధానముగా అక్కడ వున్నటువంటి పరికరాలు సరిగా లేకపోవడమే కాని మరొక కారణముకాదు. పరికరాల సరఫరా విదేశాల నుండి మనకు జరగవలసివుంది. యీ విదేశాలనుంచి వస్తున్న పరికరాలను వీలైనంత త్వరగా అన్నిప్రాంతాలకు అందుబాటుచేసే ఆ నిర్మాణము తొందరగా పూర్తి చేయాలనే పద్ధతిమీద ప్రభుత్వము తనయొక్క కార్యక్రమము సాగిస్తున్నది. ఇప్పటికి ప్రభుత్వము sanction చేసిన schemes, రెండు లక్షలకంటే పైన ఖర్చు కాగల schemes, 52 వున్నాయి. అవి సుమారు నాలుగుకోట్ల అరవై లక్షల విలువగలిగిన schemes ఆంధ్రప్రభుత్వము ఏర్పడిన తర్వాత ఆమోదించి నటువంటి schemes మొత్తము విలువ ఇది. ఇంక ప్రభుత్వము 1954-55 సంవత్సరము వచ్చేసరికి రెండువేల నాలుగువందల pump sets కు electricity సరఫరా చేయడము జరిగింది. సుమారు నాలుగువందల గ్రామాలలో ఇప్పుడు electricity సరఫరా జరుగుతుంది. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పూర్తిఅయేలోగా మరి రెండువేల యిరవై గ్రామాలకు యీ electricity supply చేయాలని schemes సిద్ధము చేయబడివున్నాయి. ఇంక అవసరముగా మరి ఒక వంద గ్రామాలకైన electricity సరఫరాచేసే అవకాశము ఏదైనవున్నదా అని అటు రాయలసీమ power supply వారు ఇక్కడ ఆంధ్ర power supply system వారుకూడా పరిశీలనచేస్తున్నారు. ఏమైన 1955-56 సంవత్సరము పూర్తిఅయ్యేసరికి ప్రభుత్వము మూడువందల గ్రామాలలో electricity సరఫరా జరపాలి అనే పద్ధతిలో ప్రభుత్వము తనయొక్క విధానము నడిపిస్తుందని నేను మనవిచేస్తున్నాను. ఇదికాక కేంద్రప్రభుత్వము వారియొక్క సహాకారముతో నిరుద్యోగసమస్యా పరిష్కారానికిగాను ఇండియా ప్రభుత్వమువారు యిచ్చినటువంటి సహాకారాన్ని అనుసరించి ఏడు డీసెల్ ఇంజన్స్ స్కీమ్సును, నాలుగు Extension schemes ను, మొత్తము 11 Schemesను, నూటయిరవై లక్షల ఎనభై రెండువేల మూడువందల విలువ

29th July 1955] [Sri G. Latchanna

కలిగిన schemes ను కేంద్రప్రభుత్వమువారి scrutiny కి పంపడము, వారి ఆమోదము పొందడము జరిగింది. అందులో 25 లక్షల రూపాయల schemes కొన్ని అమలుజరిగినాయి. మిగతా 103 లక్షల schemes యీ ఏడాదిలోపునే అమలులోనికి వస్తాయని తమకు మనవిచేస్తున్నాను. తర్వాత small generating stations గురించి అనేకచోట్ల మెట్టప్రాంతాలలో main lines కు అందుబాటు లేని మారుమూలల ప్రాంతాలలో electricity సరఫరాను గురించి ప్రభుత్వము ప్రత్యేకవిధానాన్ని అవలంబిస్తూ పనిచేస్తుంది. ఆ ప్రకారంగా చిన్నచిన్న engines ను తాలూకా కేంద్రాలలోగాని ముఖ్యమైన ఫిర్కా కేంద్రాలలోగాని ఏర్పాటుచేసి మారుమూలల ప్రాంతాలలోకూడ electricity సరఫరా చేయడానికి గాను ప్రభుత్వము ఒకపథకాన్ని తయారుచేసినది. దాని ప్రకారము చిన్న డీసెల్ ఇంజన్స్ స్కీము ఇప్పుడు ప్రభుత్వముయొక్క పరిశీలనలో వుందని తమకు మనవి చేస్తున్నాను. Electricity తొందరగా సరఫరా కావాలనే ఆతురతకొలది అనేకచోట్లనుండి thermal stations ఎందుకు పెట్టకూడదనే representations, విమర్శలు, ఆందోళనలు జరుగుతూవున్నాయి. కాని Thermal stations నిర్మాణములో చాల విపరీతమైన యిబ్బందులున్నవని thermal stations ఏవైన మనము కట్టుకోవాలంటే దానికి కొన్ని నెలల పర్యంతముగా plans వేసి దానికి తగినటువంటి engines, machinery, designs అంతకూడా మనమేచేసి విదేశ companies లో order చేసుకుంటే కాని తగిన machinery దొరకడము సాధ్యపడదు. ఆవిధంగా thermal stations పెట్టితే hydro power schemes కంటె నాలుగురెట్లు అదనమైన ఖర్చు చేయవలసివస్తుంది. కాబట్టి వీలైనంత తొందరగా యీ hydro electric power ద్వారానే రాష్ట్రానికి electricity అభివృద్ధిచేయాలనే ఆలోచనచేత ప్రభుత్వము అటు మాచ్ఖండ్ వద్దనే కాకుండా తుంగభద్రా నిర్మాణము కూడా అనుకొన్నదానికంటె కనీసము 3-4 మాసములు ముందుగనే పూర్తిచేయాలనే పద్ధతులలో వ్యవహారము జరుగుతున్నది. నందికొండ power project దీనితోబాటు ద్వితీయపంచవర్ష ప్రణాళికలో చేర్పించడానికిగాను అవసరమైనటువంటి detailed investigations, scheme, reports అన్ని Planning Commission వారికి అందజేయబడ్డాయి. దీనితోబాటు మన మాచ్ఖండ్ ప్రాంతములో సీతారు అనే power project scheme తయారుచేయడానికి ఒరిస్సా ప్రభుత్వముతో మన ప్రభుత్వము సంప్రదిస్తున్నది. అది Planning Commission వారియొక్క పరిశీలనలో వున్నదని తమకు మనవిచేస్తున్నాను. తర్వాత ఇప్పుడు ప్రధానముగా మన ఆంధ్రరాష్ట్రములో అలజడిచేస్తున్నదీ, శాసనసభలోకూడా ఇటీవల ప్రతిపాద

నలు వచ్చినటువంటి సమస్య యీ electricity విషయము అని నేను మనవిచేయ నవసరము లేదు. దానినిగురించి నేను తమ దృష్టికి ఒక విషయము తీసుకురావలసి వుంటుంది. ఆంధ్రరాష్ట్రములో జరుగుతూవున్నటువంటి విద్యుచ్ఛక్తి సరఫరా విషయములో ప్రభుత్వానికి పోతున్న ఖర్చు వస్తున్నటువంటి రాబడినిబట్టిచూస్తే చాల నష్టదాయకముగా వున్నదికాబట్టి రేట్లు నిర్ణయంవిషయం ఎందుకు పునరాలోచన చేయకూడదని 1952 లోనే Auditor General అప్పుడున్నటువంటి ఉమ్మడి మద్రాసురాష్ట్రానికి ఒక నోటుపంపించడము, ఉమ్మడి మద్రాసురాష్ట్రమువారు దానిని పరిశీలించి ఆంధ్రభాగములో యీ thermal power supply వల్ల వస్తున్న నష్టమును hydro power supply వల్ల వస్తున్న లాభముతో మనము compensate చేసుకొనే అవకాశము వున్నది కాబట్టి తత్కాలానికి ఇది ఆపుచేయవచ్చునని ఒక అభిప్రాయానికి రావడంవల్ల ఆ ఆలోచన తాత్కాలికంగా నిలుపుచేయబడ్డది. ఆంధ్రరాష్ట్ర నిర్మాణము అయినవెంటనే తిరిగి ఇదే సమస్య ఉత్పన్నమైనందువల్ల మనకున్న సరఫరా అంతాకూడా hydro electric power ను ఒకప్రక్కకొని ఏకొద్దిప్రాంతాలలోనో supply చేసి ఎక్కువభాగములో యీ thermal power ను సరఫరాచేసుకొన్నందువల్ల మనకు రోజురోజుకూ పెరుగుతున్న ఖర్చులవలన నష్టము ఎక్కువ పోతున్నదని ఇది పునఃపరిశీలన చేయబడి 1955 సంవత్సరము జనవరి 30 తేదీన మన గవర్నర్‌గారి పరిపాలనలోనే ప్రభుత్వము యీ కొత్త రేట్లవిధానాన్ని అమలులో పెట్టింది. ఆ సందర్భములో వారు Director of Industries తోను మరి యితర అధికారులతోను Legal Department తోను సంప్రదించి యీ కార్యక్రమాన్ని అమలులో పెట్టారని తమకు మనవి చేస్తున్నాను. ఐతే కొన్నిచోట్ల యీ రేట్లు వున్నాకూడ వాటిని అమలులో పెట్టడములో రాష్ట్రమంతటా ఒక uniformity వుండడము మంచిదని చేయబడ్డది. ఐతే thermal power కు hydro power కు వున్నటువంటి తేడాను ప్రభుత్వము గుర్తించి రాయలసీమ ప్రాంతాలలో thermal power సరఫరా అవుతున్న కేంద్రాలలో వుచ్చుకోవడములేదు. Thermal power సరఫరా పోతున్న ప్రాంతాలలోమాత్రము surcharge cost unit కు ఒకకాని అదనముగా పుచ్చుకోవడము జరుగుతుందనిమాత్రము నేను మనవిచేస్తున్నాను. ఐతే అనేకచోట్లనుండి ప్రజలు, రైతులైతేనేమి, పారిశ్రామికులైతేనేమి మరి యితరత్రా దుకాణాదారులైతేనేమి, యీ రేట్లవల్ల వారికెక్కువ బాధకరముగా వున్నదని memorandum పంపించడము జరిగింది. ప్రభుత్వము ఆ memorandum లను పరిశీలించినది. ఈ మధ్యకాలములోనే ఒక కేసు కోర్టులో దాఖలు అవడము

29th July 1955] [Sri G. Latchanna

దానిమీద High Court వారు writ యివ్వడము,అందువల్ల కొన్ని legal complications ఏర్పడినందువల్ల ఇప్పుడు మనము refuse చేయడము ఎంతవరకు చట్టరీత్యా అవకాశమున్న దనే విషయము Auditor General తో చర్చకు తీసుకరావడము జరిగింది. Auditor General యొక్క సలహా మొన్న మాకు వచ్చింది. అందువల్ల ప్రభుత్వము పునరాలోచనచేసి సాధ్యమైనంతవరకూ యీ పరిశ్రమలకు, వ్యవసాయదారులకు, యితరులకు, చిన్న చిన్న దుకాణాదారులకు, minimum charges కు సంబంధించినటువంటి రేట్లనుగురించి, వున్నటువంటి powerకు చెల్లించవలసిన రేట్లనుగురించి ఆలోచించి relief యివ్వాలని ప్రభుత్వము ఒక తీర్మానమునకువచ్చి తయారుచేసిన ప్రతిపాదనవున్నాకూడ యీ Court యొక్క litigation వల్ల తాత్కాలికంగా ఆపుచేయబడ్డది. Auditor General గారు యిచ్చినటువంటి అభిప్రాయంప్రకారంగా పునఃపరిశీలనచేసే అవకాశమున్నదని యీ వచ్చేమంత్రివర్గ సమావేశములో దానిని గురించి పునఃపరిశీలన జరుగుతుందని తద్వారా వ్యవసాయదారులకు పారిశ్రామికులను చిన్న చిన్న దుకాణాదారులకు కొంతవరకూ relief కలుగుతుందని నేను మనవి చేస్తున్నాను.

12-30 p. m

అందువల్ల ఇప్పుడు ఈ electricity కి సంబంధించినంతవరకూ వీలైనంత తొందరగా వీలైనంత ఎక్కువ విద్యుచ్ఛక్తిని మన రాష్ట్రంలో ఉత్పత్తి చేసుకుని, ప్రతి మారుమూలనున్న పల్లెగ్రామాలకు కూడా ఈ విద్యుచ్ఛక్తిని సరఫరాచేయడం ప్రభుత్వసంకల్పమని మనవిచేస్తున్నాను. వ్యవసాయఅభివృద్ధిఐతేనేమి, కుటీరపరిశ్రమల అభివృద్ధిఐతేనేమి, పెంచి మన ప్రజలయొక్క ఆర్థికస్తోమతును అభివృద్ధిచేస్తూ నిరుద్యోగసమస్యను పరిష్కారం చేసుకోడానికి ఇది చాలా ప్రధానమైన సమస్య అని దృష్టిలో పెట్టుకునే కోట్లకొలదీ ధనం అప్పుచేస్తూ ఈనాడు మన ప్రభుత్వం 1955-56 లో capital investment క్రింద వడ్డీ ఒకకోటి 30 లక్షలరూపాయిల వరకూ చెల్లించవలసివస్తూయున్నా బాల్యాదశలోయున్న మన ఆంధ్రరాష్ట్రం తన యొక్క ఆర్థికస్థితి ఎంతబాధాకరంగాయున్నా, electricity అభివృద్ధి విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకుని పనిచేస్తున్నదని తమకు మనవిచేస్తున్నాను. వ్యవధి చాలా తక్కువగాయున్నది. సభ్యులు చాలామంది cut motions ఇచ్చారు. ఆ cut motions ను పరిశీలించి తప్పనిసరిగా మేము వాటికితగినచర్యలన్నీ తీసుకుంటున్నామనీ, పరిశీలనచేస్తున్నామనీ మనవిచేస్తున్నాను. అందువల్ల మీరందరూ ఏకగ్రీవంగా ఈ Demand ను అంగీకరించవలసినదని కోరుతూ విరమిస్తున్నాను.

[29th July 1955

MR. SPEAKER :—Motion moved—" that Government be granted a sum not exceeding Rs. 1,16,00,100 under Demand XXVII—Electricity."

322—

(454) SRI. P .SUNDARAYYA :

To reduce the allotment of Rs. 1,16,00,100
for Electricity by ... Rs. 100

విద్యుచ్ఛక్తిని వ్యవసాయదారులకు, చిన్న పరిశ్రమాధికారులకు తక్కువ రేట్లకు వచ్చేటట్లు చేయనందుకు, విద్యుచ్ఛక్తి కార్మికులకు తగిన సౌకర్యాలు కలిగించనందుకు.

323—

(44) SRI P. NARASIMHAPPA RAO :

To reduce the allotment of Rs. 1,16,00,100
for Electricity by ... Rs. 100

(To discuss the necessity for the supply of electricity to Palakonda and Rajam and Veerghottam and other villages).

326—

(157) SRI G. YELLAMANDA REDDI :

To reduce the allotment of Rs. 1,16,00,100
for Electricity by ... Rs. 100

(నెల్లూరుజిల్లా మెట్టతాలూకాలకు విద్యుచ్ఛక్తి సప్లయిచేయుటకు యింతవరకు ప్రభుత్వము యేచర్యతీసుకోని విషయము చర్చించుటకుగాను.)

329—

(256) SRI PILLALAMARRI VENKATESWARLU :

To reduce the allotment of Rs. 1,16,00,100
for Electricity by ... Rs. 100

(To discuss the failure to extend electricity upto Jaggaiahpet and then to Munagala Paragana).

330—

(286) SRI VAVILALA GOPALAKRISHNAYYA :

To reduce the allotment of Rs. 1,16,00,100
for Electricity by ... Rs. 100

(నర్సారావుపేట ఛీమడిపురం విద్యుచ్ఛక్తి సప్లైలైనులు వేయుటకు ఆలస్యం గురించి కారణం తెలియుటకు, వెంటనే వేయమని కోరుటకు.)

MR. SPEAKER :—The main Demand and the cut motions are now before the House for discussion.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—On a point of information, Sir. Notice has been given to the Members informing them that the Second Five Year Plan will be discussed in the Assembly on the 3rd August. I request that copies of the draft plan may be supplied to the Members even to-day so that we may prepare for the discussion.

Mr. SPEAKER :—I request Government to supply Members with copies of the draft plan in advance, so that it may facilitate discussion.

Sri P. NARASIMHAPPARAO :—అధ్యక్షా ! ఇంతవరకూ Electricity Minister గారు చాలావరకూ చెప్పారు. నేను ఇచ్చిన cut motion ఉపసంహరించుకోడానికి ఇష్టంలేక దాన్ని press చేస్తున్నాను. కారణం ఏమిటంటే ఈ Demand చాలా అన్యాయంగా ఉన్నదని నేను మనవిచేస్తున్నాను. మాటలు చాలా తీపిగా చెబుతారు, మంచిమాటలే చెబుతారు. మాటలు తేనె లాగ కనిపిస్తూఉంటాయి. చేసేపనులు చూస్తే మా కందరికీ చాలా అన్యాయం జరిగేటట్లు చేస్తున్నారు. మీకిప్పుడు చేస్తున్నపనులు కొన్ని చెబుతాను. దాన్ని గురించి చెప్పిన తరువాత మీ అంతట మీకే బోధపడుతుంది. 1920 సంవత్సరంలో విశాఖపట్టణంజిల్లాలో పాలకొండ పంచాయితీబోర్డు మొట్టమొదట ఏర్పడింది. విశాఖ

Sri P. Narasimhappa Rao] [29th July 1955

పట్టణంజిల్లాలో పంచాయితీ Act వచ్చిన తరువాత మొట్టమొదట పాలకొండ పంచాయితీబోర్డు start ఐనది. అటువంటి పంచాయితీబోర్డు 1950లో electricity కావాలని చెప్పిఅప్పుడున్న గవర్నమెంటును కోరింది. దానికి డబ్బుకావాలి, డబ్బుకట్టవలసిందని ప్రభుత్వము చెప్పింది. డబ్బుకట్టడానికి పంచాయితీబోర్డు resolution pass చేసి, మేము డబ్బుకట్టడానికి సిద్ధంగాయున్నాం మీరు electricity యివ్వవలసిందని తిరిగి వ్రాశారు. తరువాత మళ్ళీ ఇంతవరకూ కూడా ఎన్ని reminder లు వెళ్ళినా జవాబులేదు. 16-6-54 తేదీని విజయవాడ Assistant Engineer గారు పాలకొండ గ్రామంవచ్చి అంతా చూచి పాలకొండ పంచాయితీవారికి 200 లైట్లుకు, 4200 రూపాయిలు సంవత్సరానికి sanction చేయుమని తీర్మానంచేసి పంపమన్నారు. ఆతీర్మానంచేసి వెంటనే పంపించారు. తరువాత ఎన్నో reminderలు వ్రాశారు. ఇంతవరకూ కూడా దాని అంతేలేదు, గతేలేదు. ఐతే ఈ సంవత్సరం ఇప్పుడిప్పుడు sanction ఐనటువంటివి, light లు వేసేటటువంటి schemeల కన్న అది వెనక ఉన్నదంటారా ముందున్నదంటారా చెప్పవలసిందని మనవిచేస్తున్నాను.

THE HON. SRI B. GOPALA REDDI :—ఈ సంవత్సరం వస్తుంది.

SRI P. NARASIMHAPPA RAO :—డబ్బు ఇవ్వలేక మీరు వెనక పెట్టారా ? డబ్బు ఇవ్వడానికికూడా సిద్ధంగా ఉన్నామని చెప్పాంగదా. ఇప్పుడు చారువవేస్తున్నారు. టెక్కలివేశారు. ఆముదాలవలస వేశారు. ఇంకా ఇచ్ఛాపురంవరకూ పాకివెళ్ళి పోతోంది. ఇవతల సముద్రంనుంచి ఉప్పు అడవులలోకి కొండలలో ఉన్న ఊళ్ళకూ ఎల్లా వెళ్ళిపోతోందో ఆప్రకారంగా మా ఊరుమీదుగా ఉన్నటువంటి ఈ scheme, మా ఊరుదాటి అప్రక్కనుంచి అల్లా త్రిప్పివేశారు సముద్రం ఒడ్డుకు. కారణం ఏమిటో మాకు అర్థంకావడంలేదు.

THE HON SRI C. LATCHANNA :— Machkund main line ఇటు రేణిగుంట తీసుకువచ్చారు. అటు ఇచ్ఛాపురం సరిహద్దులలో పెడుతున్నారు. అది ప్రత్యేక scheme, ఏమీ పాకిపోవడంకాదు.

SRI P. NARASIMHAPPA RAO:—పాలకొండవరకూ రావనిచెప్పారు. మీపన్లు రావంటారా ? పాలకొండవరకూ ఏమిరావంటారు ?

MR. SPEAKER :—జవాబులో చెబుతారు.

SRI P. NARASIMHAPPA RAO :—సామనవి ఏమిటంటే అన్యాయం మేము జరగనివ్వం. న్యాయంగా socialistic pattern గా అందరంకూడా

సంచరిస్తాం. అందరినీ సమానంగా చూస్తాం. ఏకభావంగా చూస్తాం. అందరం సోదరులమే, అందరం కాంగ్రెసే అని చెప్పేసి మాటలు చెప్పడమేగాని చేసేపనిమట్టుకు ఏమీ కనుపించదు. ప్రకాశంగారి గవర్నమెంటులో సంజీవరెడ్డిగారు వచ్చినప్పుడు వారికి ఒక memorandum ఇచ్చాం. పంచాయితీ బోర్డువారు ఒక తీర్మానం ఇచ్చారు. దానికికూడా అతీ గతిలేదు. మీరువచ్చారు. మాజిల్లావారుగదా అని మీకు స్వయంగా మందసావచ్చి ఒక memorandum ఇచ్చారు. ఐతే మీ ఉద్దేశ్యం ఏమిటి ? పొడుగుచేతులాడిందే రాజ్యం అని ఒక సామెత ఉంది. ఏడిచినవాడిదే వ్యవసాయం అంటారు మాప్రైడున. మీరు చూసేచూపు, చేసేపని whole రాష్ట్రం అంతటినీ ఒకేమోస్తరుగా చూసి అందరినీ సంతృప్తిపరచాలి. టెక్కలిది వేరు. బారువది వేరు అన్నారు. మీ Department లున్నవి. మీ Secretaryలున్నారు. పాలకొండ memorandum ఎప్పుడు వచ్చిందో, ఎప్పుడు పాలకొండ పంచాయితీ resolution పంపిందో తెలుసుకోండి. వెనకది వెనుక, ముందువచ్చింది ముందు చెయ్యాలి. ముందు వచ్చిన చెవులకంటె వెనుకవచ్చిన కొమ్ములు వాడిఅన్నట్లు, ముందు నుంచివచ్చిన వారికి దారిచూపిస్తున్నారు. వెనుక పెట్టినవాళ్ళకు ఏమీలేదు. పాలకొండది ఈ వేళది కాదు.

THE HON. SRI B. GOPALA REDDI :—కొమ్ములుపొడుస్తాయండి. అందువల్ల భయం.

SRI P. NARASIMHAPPARAO :—అవును Sir ! కొమ్ములు పొడిచినా బాధలేదు, గట్టిగాపొడిస్తే విరుగుతుంది కొమ్ము కాని చెవివిరగదు. కనుక అందరినీ సమానంగా చూడాలని మనవి. పంచాయితీబోర్డులలో చాలా పెద్దగ్రామాలున్నాయి. 4 వేలు, 5 వేలు జనాభాగలఊళ్లు ఉన్నాయి, డబ్బుఇస్తాం పనిచేయండి అంటున్నారు శీతారామపురం ఉంది. రాజాంఉంది. శిరిపురం ఉంది. సంతకరిటిఉంది. ఇల్లా నాలుగేసి, ఐదేసి villages అన్నీ ఒకదగ్గరే ఉన్నవి. వాటికన్నిటికీ మీరు ఎందుకు ఇవ్వకూడదు ? మంత్రిగారు వెంటనే action తీసుకుని చేస్తారని ఆశిస్తున్నాను. ఈ విషయం మొన్ననే Chief Minister గారు కూడా చెప్పారు.

MR. SPEAKER :—We have only four hours to-day and we have allotted two hours for each Demand, Electricity and Civil Works respectively. The Hon. Minister has already taken up half an hour out of the two hours for Electricity. Shall we have both the Demands to-day, or, shall we take up Civil Works to-morrow ?

SRI P. SUNDARAYYA:—No, Sir, we shall keep to the programme. The guillotine is coming on the 1st August, and in the mean time we want to cover as many Demands as possible.

MR. SPEAKER :—So we have only an hour and a half more for this Demand, one hour now and half an hour after lunch. The Hon. Minister will be called upon to reply at 3 or 3-10 p.m. So I request hon. Members to limit their speeches asfar as possible.

12-30 p. m.

*SRI G. BUSANNA :—అధ్యక్షా, మన ఆంధ్రదేశములో ఈ Hydro-electric current చాలా అవసరమైనదని ప్రతి ఒక్కరు చెప్పుతున్నారు. ఇది త్వరలో వస్తున్నదని మంత్రిగారు చెప్పుతున్నారు. ఇది సంతోషకరమైన విషయము. అయితే ఈ electricity villages కు sanction చేసే విషయంలో. sanction చేసిన villages కు ప్రక్కనే 2, 3 మైళ్లుగాని, కొన్ని ఫర్లాంగులుగాని దూరంలోఉన్న villages ను విడిచిపెడుతున్నారు. కనుక దగ్గర దగ్గరఉన్న villages అన్నీ ఒక block గా తీసుకొని ఈ పని చేయవలెననికోరుతున్నాను.

తరువాత electricity rates చాలా హెచ్చించినారు. దానివల్ల factories లో electricity బదులు ఇంజన్లు పెట్టుకొని నడిపించుకొంటే తక్కువ పడుతుందని factory owners చెప్పుతున్నారు. Adoni లో Factory వాళ్లు engines తోనే పని జరుపుకొంటున్నారు. Electric-current charges ఇంజన్లు పెట్టుకొని నడిపించుకొనే దానికంటె ఎక్కువ అవుతున్నది. గనుక మాకు గిట్టదనే ఉద్దేశ్యంలో ఉన్నారు. Adoni Association వారు ఇదివరలో ఈ విషయంగురించి writ కూడ file చేసినట్లు తెలుస్తున్నది. దాని విషయం ఇంకా ఏమి decide కాలేదు. సాధ్యమైనంత త్వరలో అది Decide చేయించవలెనని కోరుతున్నాను.

తరువాత factories limited hours మాత్రమే urn చేయవలెనని, అంటే ఉదయం 7 నుంచి 12 గంటలవరకు, తరువాత 1 నుంచి 3 గంటలవరకు run చేయుటకు permission ఇచ్చినారు. మూడుగంటలనుంచి 11 గంటలవరకు stop చేసి మరల 11 గంటలనుంచి నడుపుతున్న factory నిలబెట్టి fuel తీసుకు పోతున్నారు. ఆ విధంగా జరుగకుంటే, factory నడిపేందుకు సదుపాయాలు

29th July 1955] [SRI G. Bussanna

కలుగజేయవలెనని కోరుతున్నాను. దీనివల్ల, factoryలలో కూలీలకు పూర్తికూలి ఇవ్వకుండా, ¾ కూలిమాత్రమే ఇస్తున్నారు. దీనవలన కూలీలకు నష్టమేకాకుండా, factory కి సరియైన out put రాకుండా ఉంటున్నది. కనుక ఈ విషయంలో ప్రభుత్వము శ్రద్ధతీసుకొని వారికి తగిన సదుపాయాలు చేయవలెనని కోరుతున్నాను.

*SRI N. P. CHENGALRAYA NAIDU:—అధ్యక్షా, ఈవిద్యుచ్ఛక్తి పద్దును నేను బలపరుస్తున్నాను. ముఖ్యంగా మంత్రిగారు గ్రామాలన్నిటికి ఈ విద్యుచ్ఛక్తి సరఫరాచేస్తాము, కొద్దిరోజులలోనే ప్రతిగ్రామానికి వస్తుందని మనవి చేసినందుకు చాలా సంతోషము. అయితే ఇప్పుడు ప్రభుత్వము దీనికి కేటాయించిన డబ్బును బట్టి చూస్తే, ఇంకా 20 సంవత్సరములకుకూడ గ్రామాలన్నిటికి విద్యుచ్ఛక్తి సరఫరా కాదేమోనని అనుకోవలసివస్తున్నది. కనుక, ప్రతిసంవత్సరము కూడ, మరొక కోటిరూపాయలు దినికొరకు కేటాయిస్తే కొన్ని కొన్ని గ్రామాలకైనా విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి వీలుంటుందని అభిప్రాయపడుతున్నాను. ముఖ్యంగా రాయలసీమలో వెనుకబడిన ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సక్రమంగా ఏర్పాటు చేయవలసియున్నది. ఇదివరలో, ముందు ప్రభుత్వములో కానివ్వండి, గవర్నరుగారి పరిపాలనలో కానివ్వండి, రాయలసీమ ప్రాంతాలకు 5 వేల స్తంభాలు కేటాయించారు. దానిలో వెయ్యిస్తంభాలు మాత్రము రాయలసీమకు సరఫరా చేయడంజరిగింది. మిగతా నాలుగువేల స్తంభాలు, మంత్రిగారి ఇష్టంపైన, వేరేప్రాంతాలకు తరలించడం జరిగింది. చిత్తూరుజిల్లాలో వేపంజేరిఅనే constituency ఉన్నది. అక్కడ కొత్తకోట, అసనాపురం electric schemes మూడు సంవత్సరాలముందే sanction చేసి, టెండర్లుపిలిచి కంట్రాక్టరు ఇచ్చారు. అదేమోగాని మన ఆంధ్రరాష్ట్రానికి ఒకే కంట్రాక్టరు ఉన్నట్లున్నది. వేరే కంట్రాక్టర్లులేరు. ఒకే కంట్రాక్టరుకు ఇస్తున్నారు. ఆ కంట్రాక్టరు మన ప్రభుత్వ ఉద్యోగస్థులకు బంధువో లేక మరే కారణంవల్లనో, అతనికే ఇస్తున్నారు. ఆ కంట్రాక్టరుకూడ పనిచేయకుండా ఉన్నాడు. ఎప్పుడైతే ఆ కంట్రాక్టరు పని చేయలేదో, అప్పుడు ప్రభుత్వోద్యోగస్థులు అతనిమీద చర్యతీసుకోలేదు. అతని contract cancel చేసి వేరేవారికి ఇవ్వలేదు. ప్రభుత్వము ఇది గుర్తించాలి. అది అట్లుండగా, అక్కడ స్తంభాలన్నీ మరల రైల్వే స్టేషనుకు తోలి ఇచ్ఛాపురమునకు ఎగుమతి చేశారు. ఎందువల్ల ఈకోననుంచి ఆకోనకు ఎగుమతి కావలెనో నాకు అర్థంకావడంలేదు. రాయలసీమకు కేటాయించిన స్తంభాలు మొదటే మాయమైనాయి. ఇప్పుడు ఆ కంట్రాక్టరు స్తంభాలు తోలుకుపోయినారు. కాబట్టి పని నిలిచిపోయిందంటాడు. కంట్రాక్టరును కాపాడేందుకు స్తంభాలను

Sri N. P. Chengalraya Naidu] [29th July 1955

తోలుకుపోయినారా లేక వేరే కారణంచేతనా, అదికూడ మంత్రిగారు తెలుసుకొంటె బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను. ముఖ్యంగా యెప్పుడూ కరువుతో బాధ పడుతూ ఉండేటటువంటి కొన్ని వెనుకబడిన ప్రాంతాలున్నాయి. కొన్ని ప్రాంతాలలో వర్షములేకుండా కరువు వస్తుంది. కొన్ని ప్రాంతాలలో వర్షముపడినాసరే పడకపోయినా సరే కరువు ఎప్పుడూ వుంటుంది యెందుకనగా, ఆ ప్రాంతాలలో చెరువులు లేనిదానివలన బావులమీదనే ఆధారపడి వ్యవసాయం చేయవలసియుంటుంది. అటువంటి వెనుకబడిన ప్రాంతాలను ముఖ్యంగా గమనించి వాటికి electricity సరఫరా చేయాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంలో ఉద్యోగస్థులు చేసేటటువంటి, ఆలస్యముకూడ మంత్రిగారు గమనించవలసియున్నది. electricity కొరకు యెంతడబ్బు కేటాయించినా, ఆ డబ్బు సద్వినియోగం చేసేందుకు ఉద్యోగస్థులు శ్రద్ధ తీసుకొంటున్నారా లేదా అని చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది. చాలా విషయాలలో ఖర్చు చాలాచేస్తున్నారు. ఒక స్తంభము నాటేందుకు 75 రూపాయలవరకు ఖర్చుపెడుతున్నారు. ఇటువంటి దుబారా ఖర్చులు మనం తగ్గించినట్లయితే మరికొన్ని గ్రామాలకు electricity supply చేయడానికి వీలుంటుంది. కనుక వెనుకబడిన ప్రాంతాలకు ముఖ్యంగా electricity సరఫరాచేయాలని, రాయలసీమకు కేటాయించిన నాలుగువేల స్తంభాలు మరల రాయలసీమకే తరలించి పనిచేసేందుకు పూనుకోవాలని, Electricity మంత్రిగారు ఏ ఒక్క ప్రాంతానికని కాకుండా రాష్ట్రానికంతకు మంత్రినని గుర్తించి ఆ విధంగా పనిచేయవలెనని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

SRI N. VENKATAIAH :—Mr. Speaker, Sir, it is the declared policy of the State Government as well as that of the Union Government to encourage cottage industries by the supply of electricity. This has been carried on to a large extent all over India. But when it comes to a question of slate industry in Markapur, this Government seems to be indifferent to it. I will not say, 'callous', for I would not use that word

AN HON. MEMBER:—Then why do you say it ? (Laughter)

SRI N. VENKATAIAH :—That is the way of parliamentary expression. Sir, this industry was started by the people without any encouragement by the Government at any time, and they have been living on this industry without

subsidy from the Government, nor are they going to ask for it. It must be remembered that about three thousand families are making their livelihood by this industry. This industry is being carried on in small homes, houses and in small places by children, women and old people. If such industry is not to be encouraged I do not know what else is Government going to encourage. The Government are giving subsidy to several cottage industries, but this industry has not yet been thought of by them. What we now ask for is supply of electricity. It is not a question of the people alone asking for that energy. Even the Tariff Board has recommended it. But unfortunately, in spite of repeated requests and representations this Government has turned a deaf ear to it. It seems they are blind to the aspect of economic development of that area. This Markapur area is a very backward area. Markapur and Cumbum taluks go together, and perhaps they are the worst area in the entire Andhra State. We do not get any water from the major projects to be started, and so there is no scope for improvement of agriculture. The only way we can improve agriculture is by lift irrigation, and for that electric energy is required. There are two thousand wells in Markapur taluk and three thousand wells in Cumbum taluk, and if electric energy is supplied the people can irrigate their lands by lift irrigation. The Gundlakamma river is flowing through these two taluks to a distance of sixty miles and so if only lift irrigation is provided we would develop thousands of acres. Government know all these facts already; and yet, they do not move in the matter. We ask Government for this, not as a gift, but for cost. While in the Composite State the then Government considered the matter and sanctioned a scheme. They said they would supply electricity from Ongole. But before that thing matured, the new State was formed, and this Government has restricted that scheme to a small area, Giddalur area. I do not know how Government chose that area; for, there are not many wells from which ryots

Sri N. Venkataiah] [29th July 1955

could draw water. Markapur and Cumbum taluks would not be benefited by this at all. So I would request Government to reconsider the matter and see that the entire scheme is sanctioned at an early date. The scheme should comprise the two taluks. It is no use having a small plant here and a small plant there. If it is done in a small scale it will not be economical. The poor ryots will be the losers. So I request the Government to have a consolidated scheme for the entire area of the two taluks of Markapur and Cumbum and provide lift irrigation from the Gundlakamma river and thus improve the economic condition of the people there.

SRI Y. CHANNAYYA :—అధ్యక్షా! Electricity Demand ను నేను బలపరుస్తున్నాను. రేపల్లె పట్టణములో విద్యుచ్ఛక్తికొరకు అనేకనెలలక్రిందట అర్జీలు పెట్టియున్నాము. దానిఫలితము యింతవరకు కనబడలేదు. కాబట్టి దాన్ని వెంటనే యిప్పించవలసిందిగా కోరుతూ విరమిస్తున్నాను.

*SRI P. ANTHONI REDDI :—అధ్యక్షా, విద్యుచ్ఛక్తి మంత్రిగారు ప్రతిపాదించిన Electricity Demand ను నేను బలపరుస్తున్నాను. అయితే వారు విద్యుచ్ఛక్తికిగాను తగినంత డబ్బు ఖర్చుపెట్టడములేదని నా అభిప్రాయము. మంత్రిగారు యింతకుముందు విద్యుచ్ఛక్తిని ముఖ్యంగా గ్రామాలలో వ్యవసాయమునకు ఎక్కువగా వుపయోగించటమే ప్రభుత్వముయొక్క వుద్దేశ్యమని చెప్పియున్నారు. ఈవిధంగా చెప్పడమేగాని ఆచరణలో ఆవిధంగా చేస్తున్నట్లు కనబడదు. ఎందుకంటే, ఎక్కడ చూచినప్పటికిగూడ పట్టణాలలోనే. విద్యుచ్ఛక్తిని ఎక్కువగా సరఫరా చేస్తున్నారుకాని, గ్రామప్రాంతాలలో వ్యవసాయమునకు ఎక్కువగా సరఫరాచేస్తున్నట్లు కనబడదు. ప్రభుత్వము ముఖ్యంగా కేవలము పట్టణములలో electric lights కోసము, పంకాలకొరకు, Ice cream కొరకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలా, లేక కేవలము ఎక్కువగా పంటపండించేదానికి అధికంగా శ్రమపడే కర్షకునికి విద్యుచ్ఛక్తి సరఫరాచేయాలా అనేది ఆలోచించాలి. ఆహారపదార్థాలు పండించటానికి అన్నిటికన్న ముందు top priorityగా, విద్యుచ్ఛక్తి ఎక్కువగా సరఫరా

చేయించవలసి వుంటుందని ప్రభుత్వము గుర్తించాలి. ఇది ముఖ్యమైన సమస్య అని భావించాలి. దీనికి ఒక ఉదాహరణజ్ఞాపకము వస్తున్నది. Napoleon Bonaparte France దేశముయొక్క ఆర్థికవిధానమునుగురించి చెబుతూ "Agriculture is the sole foundation of the economy of a State" అని అన్నారు. అంటే దేశముయొక్క ఆర్థికవిధానము వ్యవసాయముమీద ఆధారపడి వుంటుదనే మాట ఆయనచెప్పారు. మనది వ్యవసాయదేశము కాబట్టి, మన దేశములో వ్యవసాయముమీద ఆధారపడివుండేవారు నూటికి సాధారణముగా ఏ 80 మందివరకో వుంటున్నారు. గనుక వ్యవసాయముమీద మన దేశముయొక్క ఆర్థిక విధానము ఆధారపడి వుంటున్నదని గుర్తించాలని అంటున్నాను. వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి ఎంత అవసరమో ప్రభుత్వము గుర్తించవలసియున్నది. అందుచేత ప్రభుతంవారు వ్యవసాయము నిమిత్తము విద్యుచ్ఛక్తిక్రింద ఎంతఖర్చు పెట్టినను నష్టములేదు, లాభమే వుంటుంది. ముందు వ్యవసాయముకు విద్యుచ్ఛక్తిని వీలయినంతయొక్కువగా యిస్తే, వారు దేశసంపత్తిని వృద్ధిచేయటానికి దోహదమిస్తున్నారన్నమాట. మంత్రిగారు వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి యొక్క అవసరము వుపయోగము గుర్తిస్తారని అనుకుంటున్నాను. Irrigation మంత్రిగారుకూడా వ్యవసాయానికి నీరు సరఫరాచేయటానికి సహాయము చేస్తున్నారు. కాని వారు చేసేది సులభమైనపని. మెట్టప్రాంతాలకు నీటి పారుదలచేయుచున్నారు. అయితే విద్యుచ్ఛక్తిమంత్రిగారు ఆవిధంగా గాక దిగువ ప్రాంతాలనుండి, అంటే భూగర్భమునుండి నీరుయెత్తు ప్రదేశాలకు ఎక్కించటానికి విద్యుచ్ఛక్తినియ్యడానికి తోడ్పడాలి. ఆప్రకారముచేస్తే వ్యవసాయానికి నీటి కరువుండదు. కర్షకునియొక్క మన్నన ప్రభుత్వమువారు సంపాదించుకున్నవారు అవుతారు. విద్యుచ్ఛక్తి మంత్రిగారు యీ విషయములలో తగు శ్రద్ధవహిస్తారని ఆశిస్తున్నాను.

*SRI M. MUNUSWAMI :—అధ్యక్షా! విద్యుచ్ఛక్తిశాఖామంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఈ డిమాండును నేను బలపరుస్తున్నాను. మన మంత్రులు అసెంబ్లీలో సభ్యులు అడిగినటువంటి ప్రశ్నలకు సమాధానము చెబుతూ ఈస్కీమును చాలా తొందరగా పూర్తిచేస్తాము, ఆస్కీమును చాలా త్వరగా అమలు జరుపుతున్నాము, ఇది అప్పుడు జరుగుతుంది ఇప్పుడు జరుగుతుంది అని చెబుతూ వుంటారు. కాని వాస్తవికంగా అవన్నీ ఆచరణలో జరుగుతాయా అనేటటువంటిదే ప్రశ్న. ఇప్పుడు ఏస్కీముగాని వీరుచెప్పినట్లుగా జరగడంలేదు. దానికి

ఉదాహరణగా నెల్లూరుజిల్లాలో కోడూరుకొడుకు, సూళ్లూరుపేటకు, విద్యుచ్ఛక్తి సరఫరా చేసేందుకు శాంక్షను చేయబడింది. అది జరిగి కొన్ని మాసములు అయింది. కాని యింతవరకు పోల్సు నాటడములోనే వున్నది. ఈవిషయములో ఆఫీసర్లు ఏమి చేస్తున్నారో తెలియదుకాని 6, 7 నెలలుగా పనిచేస్తున్నాకూడా 15, 16 మైళ్లదూరములో వుండేటటువంటి వూళ్ళకుకూడా constructions పూర్తి చేయలేకుండా వుంటున్నారంటే ఇది ఎవరిలోపము ? Sanction కాబడినటువంటి వాటిల్లోకూడా ఇంత ఆలస్యం జరగడానికి కారణము ఏమిటో తెలియడములేదు. అందువల్ల మంత్రిగారు కడకు sanction అయినటువంటి వాటికైనా శీఘ్రైనంత త్వరలో పని పూర్తి చేయిస్తారని నమ్ముతున్నాను. నాయుడు పేటదగ్గర విన్నామల, తుమ్మూరు అనే గ్రామాలు నాయుడుపేట పంచాయితీ బోర్డులో చేరినటువంటివి. నాయుడుపేటకు విద్యుచ్ఛక్తి సరఫరాచేయబడింది. Sanction అయింది. సరఫరా చేయబడినతరువాత యేదో టెక్నికల్ మిస్టేక్ వల్లనో మరి యెందువల్లనోగాని ఆరెండు గ్రామాలకు విద్యుచ్ఛక్తి యివ్వలేదు. అందువల్ల వాటికికూడా శీఘ్రైనంతత్వరలో విద్యుచ్ఛక్తి యివ్వడానికి ప్రయత్నించాలని వారికి నేను మనవిచేస్తున్నాను. సూళ్లూరుపేట తరువాత తడ, భీమునివారిపాలెం, ఈరెండు మనకూ మద్రాసుకు సరిహద్దునవున్న గ్రామాలు. ఆ తరువాత మద్రాసు రాష్ట్రము వస్తుంది. అవి ట్రంకురోడ్డుమీద వున్నటువంటి గ్రామాలు. ఆ రెండు గ్రామాలకుకూడాను సూళ్లూరుపేటనుండి విద్యుచ్ఛక్తి సప్లయిచేయవలసిందిగా కోరుతున్నాను. ఎందువల్లనంటే మనము పుణ్యమూర్తి పొట్టి శ్రీరాములుగారు ఆత్మబలిదానము కారణంగా ఆంధ్రరాష్ట్రాన్ని సంపాదించుకొన్నాము. ఆ తరువాత మద్రాసుతో సమానంగా తులతూగాలన్న వుద్దేశ్యముతోనే బయటకు వచ్చాము. కాబట్టి మనము అధమపక్షము సరిహద్దు ప్రాంతాలలో వున్నటువంటి గ్రామాల్లో సక్రమంగా పనులు జరిపించుకోవాలి. మనకు ప్రక్కన మద్రాసు ఏరియాలో వున్న గ్రామాల్లో అన్నివిధాల అనుకూలమైన పరిస్థితులు ఉంటున్నప్పుడు మన గ్రామాలను కూడా అట్లాగే వుంచడము మంచిది. అందువల్ల తడ, భీమునివారిపాలెంలకు, సూళ్లూరుపేటనుంచి electricity యివ్వాలని విజ్ఞప్తిచేస్తూ యింతటితో విరమిస్తు న్నాను.

29th July 1955]

SRI A. C. SUBBA REDDI :—ఉపాధ్యక్షా! మావూరిలో ఒక థర్మల్ స్టేషను ఉన్నది. మావూరు నెల్లూరుజిల్లాలో వున్నది.

(At this stage Mr. Deputy Speaker occupied the Chair)

SRI S. NARAYNAPPA :—ఉపాధ్యక్షా ! లిస్టుప్రకారం పిలుస్తున్నారా, లేకపోతే అవకాశముచూచి అడిగినవారిని అట్లా దయదలచి పిలుస్తున్నారా ?

MR. DUPUTY SPEAKER :—అది అధ్యక్షులవారి యిష్టము.

SRI A. C. SUBBA REDDI :—అది సుమారు 6, 7 సంవత్సరముల క్రిందట ప్రారంభోత్సవము చేయబడింది. అది ఇంచుమించు 5 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి తయారు చేయడానికి ఏర్పాటు చేయబడింది. అప్పట్నుంచి ఇంతవరకు కూడా దానిలో 1650కిలోవాట్ల ఓల్టేజి తయారవుతున్నది. యావరేజిమీద 1000 కిలోవాట్లు తయారవుతున్నది. ఈ 5 సం॥ల నుంచి 5000 కిలోవాట్లు తయారు చేయడానికి తగు మిషనరీ అక్కడ వున్నప్పటికీ, 1000 కిలోవాట్లు చేస్తుంటే 100కి, 5 వంతులు యించుమించు విద్యుచ్ఛక్తి ఇంతవరకు వుపయోగించకుండా వున్నారు. మాజిల్లాలో సూళ్ళూరుపేట పంచాయితీలో మటుకు స్తంభాలు నాటినారు. తిరుపతి పోతూంటే, కాళహస్తి పంచాయితీలో స్తంభాలు నాటినారేగాని దానికి బహుశ కనెక్షను ఇవ్వాలంటే నాయుడుపేటనుంచి సూళ్ళూరుపేటకు దాదాపు 20 మైళ్లు దూరము వున్నది. ఆ 20 మైళ్లూ స్తంభాలు నాటలేదు. ఒక పంచాయితీ ఏరియాలోనే స్తంభాలు నాటినారు. వాటిల్లో దేనికొరకు నాటినారో ఏమోగాని నాకు చిత్రంగా ఉన్నది. ఆ స్తంభాలు అన్నీకూడా దగ్గరదగ్గర ప్రాంతాలలో నాటి దానికి విద్యుచ్ఛక్తి ప్రక్కప్రక్కనవున్న గ్రామాలకు అన్నిటికిసప్లయిచేయాలి. ఇప్పటికి మిగిలివున్న 5 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తికూడా ఉపయోగంగా వుండదేమో అని నా అభిప్రాయము. అందువల్ల థర్మల్ స్టేషనులో ఖర్చు జాస్తి అవుతున్నది. ఈ అయిదువేల కిలోవాట్లు ఎప్పుడు ఖర్చు అయితే అప్పుడువిద్యుచ్ఛక్తి యూనిటుధరకూడా రైతులకుగాని తదితరులకుగాని తగ్గించడానికి వీలుంటుంది. అందువల్ల 5 లక్షల యూనిట్లు అప్పుడు ఖర్చుచేసుకోడానికి వీలుంటుంది. అచ్చటి మిషనరీవల్ల 25 లక్షల యూనిట్సు తయారు చేయవచ్చును. ఈ సంవత్సరం రైతులకు విద్యుచ్ఛక్తిరేట్లు తగ్గించి 9 పైసలకు ఇవ్వాలి. ఇప్పుడు 2 అణాలు చార్జి చేస్తున్నారు. అట్లా చార్జిచేస్తే రైతాంగము వ్యవసాయము చేయడం కష్టం

రైతులు ముందుకురారు, వెనక్కు పోవలసి వస్తుంది. ఇప్పటికి ధరలు తగ్గిపోతున్నాయి. మీరందరూకూడా ఈ 25 లక్షల యూనిట్లు ప్రతిరైతుకు అందేటట్లు వ్రాళ్లకు వెంటనే కనెక్షన్లుఇస్తే ఖర్చు తగ్గిపోయి రైతులకు సరిసుగా యివ్వడానికి వీలుంటుంది. కాబట్టి ఈ సమస్యఅంతా సాకల్యంగా పరిశీలిస్తారని ఆశిస్తూఇంతటితో విరమిస్తున్నాను.

Sri M. SATYANARAYANA RAJU :—ఉపాధ్యక్ష మహాశయా! ఈ డిమాండుపై మాట్లాడేప్పుడు కొంచెము constructive side లో ఈ 3 పాయింట్లు మాట్లాడదలచుకున్నాను. ఇప్పుడు రేట్లు announce చేయడంలో గవర్నమెంటువారు మాచ్ ఖండ్ ఎలక్ట్రిసిటీ వస్తొందనగా ముందు ఈ కొద్దినెలలోనే హెచ్చించడమనేది ఆశ్చర్యంగావున్నది. అనగా హైడ్రో ఎలక్ట్రిసిటీ స్కీము వచ్చేప్పటికి కొంచెము చౌకగా వస్తుందని ఆశించినప్పుడు ఈ రేట్లు ఇంతజాస్తీగా పెంచడము ఆశ్చర్యంగావున్నది. ఇంక lighting కు రేటు తగ్గించడము రెండవ ఆశ్చర్యము. కాబట్టి రేట్లు తగ్గిస్తేగాని ఇది economic గా లేదని నేను మనవి చేస్తున్నాను. ఇప్పుడు విద్యుచ్ఛక్తిని వ్యవసాయపు పంపింగుసెట్సుకు ఇస్తున్నారు. దీనికి సంవత్సరానికి 175 యూనిట్లు మినిమమ్ గ్యారంటీ అన్నారు. దీనినిబట్టి మేము లెఖ్ఖవేసిచూస్తే ఇది రైతుకు ఎంతమాత్రము లాభదాయకంగా వుండదు. అందువల్ల ఈ విషయంలో మంత్రిగారు ఆలోచించి ఈరేట్లు కొంచెముతగ్గిస్తేగాని ఈ పంపింగ్ సెట్సు చేసుకోడానికి అవకాశము వుండదు. బహుశ ఈరేట్లు ప్రకటించిన తరువాత ప్రభుత్వము వారికి అప్లికేషన్లు చాలామటుకు తగ్గాయని భావిస్తున్నాను. ఈ విలేజిలలోవిద్యుచ్ఛక్తి ఇస్తున్నప్పుడు ముందు విద్యుచ్ఛక్తిపవర్ లోడుకు, రైసుమిల్లుగాని, ఒక చిన్నగ్రౌండునట్ మిల్లుగాని ఇస్తూవుంటుండగా ఆ గ్రామాల్లో కొన్ని కక్షలచేత మళ్ళ దానిని చెడగొడదామనే వుద్దేశ్యముతో ఏదో దురభిప్రాయము పెట్టుకునిచేబట్టి అనేకరకాలుగా తమ పలుకుబడిని వుపయోగించి (ఆఫీసర్లను) దాని ప్రక్కన పోటీగా ఇంకొకటి పెడుతున్నారు. ఆ విధముగా పెట్టినందువల్ల ముందుగా పెట్టినవాళ్లకు కొంచెము నష్టము తగులుతోంది. అందువల్ల ఆఫీసర్ల ఇన్ ఫ్లుయన్సుచేత అనేకరకాలుగా వుంటున్నది. అది మంత్రిగారికి తెలిసివుంటుంది. ముందుగా పెట్టినవాళ్ళకు ఇన్ స్ట్రిక్షన్సుఇస్తేగాని economic side పార్టీలుగాఉన్నప్పటికికూడా ముందుగా పెట్టినవాళ్ళకు చాలా దెబ్బతగులుతోంది. అందువల్ల దానిని ముఖ్యముగా ఆలోచించాలి. చిన్న

29th July 1955] [Sri M. Satyanarayana Raju

విషయాలలో ఈ పార్టీకక్షులవల్ల ప్రక్కన ఏ ఇంజనీరు ఇంఫ్లూయన్సుచేతనో ఇంకొక రైస్ మిల్లు పెట్టడము దానిని పట్టుకోవడము అనేది జరిగింది. అందుచేత దీన్నిగురించి వారికి కరెస్పాండెన్సుచేశాము. చేసినప్పటికికూడా సూపరింటెండింగ్ ఇంజనీరు ఈ ప్రశ్న ఆలోచించారు. It will be given according to the merit of the consumer అంటున్నారు. దీనికి అర్థములేదు. కొన్ని కొన్ని విషయాలలో అసలు ముందరగా పెట్టినవాళ్లు దివాలా తీయడము, 10 వేలో, 5 వేలో నష్టం అయిపోవడముకూడా జరుగుతోంది. ఈ విషయంలో క్రింది staff కొన్ని కొన్ని మిస్‌ఛీఫ్‌లు చేస్తున్నారు. ఆ రకంగా వ్యవసాయంక్రింద ఎకనమిక్‌సైడున నష్టముఅవుతుంది కాబట్టి, అది స్టేటుకేనష్టము కాబట్టి, మంత్రిగారు ఈ విషయాలు గుర్తుంచుకొని ఒక పర్యాయము ఒకచోట సప్లయి ఇచ్చిన తరువాత రెండవ సప్లయి ప్రక్కన ఇస్తున్నప్పుడు దానికోసం ముందువాళ్లయొక్క పరిస్థితులు కనుకొంటూ guarantee of work ఆ పవర్ కు తగ్గట్టుగావున్నదా లేదా అని చూడవలసి యున్నది. మినిమమ్ గ్యారంటీ అని చెప్పి అగ్రిమెంటు తీసుకొంటున్నారు. The amount that was invested by the Government should be paid in ten equal instalments of ten years అనే agreement fulfil అవడానికి వీలుగావుండదు. కాని agreement ఎప్పుడు అయితే expire అవుతుందో అప్పుడు గవర్నమెంటుకు ఆ amount pay చేస్తుంది కాబట్టి ఈ విషయంలో మంత్రిగారు శ్రద్ధచూపుతారని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

1.00 p. m.

*Srimati. B. RUKMINI DEVI :—ఉపాధ్యక్షా! దేశాభివృద్ధికిగాను జాతీయ ప్రణాళికలను ఏర్పాటుచేసినాము. ఈ ప్రణాళికలు అనంతపురం జిల్లాలో హిందూపురం, మడకశిర, పెనుకొండ తాలూకాలలో three blocks గా వున్నవి. హిందూపురం తాలూకాలో విద్యుచ్ఛక్తి సరఫరా ఉన్నది. పెనుకొండ తాలూకాకు కూడా విద్యుచ్ఛక్తి మంజూరు అయినట్లు తెలుస్తున్నది. కాని అన్నివిధాలా దురదృష్టవంతమైనది మడకశిర తాలూకా. అనంతపురం జిల్లాలో మడకశిర నియోజకవర్గము చాలా వెనుకబడి వున్నది, కళ్యాణదుర్గం తాలూకాకూడా వెనుకబడిన ప్రాంతము. కాని కళ్యాణదుర్గం తాలూకా భైరవానితిప్ప ప్రాజెక్టువల్ల కొంత కాకపోతే కొంత అయిననూ, నీటిపారుదల సౌకర్యములు కలిగివున్నది. కాని మడకశిర

Srimati B. Rukmani Devi] [29th July 1955

తాలూకాకు అట్టి అవకాశములు లేవు. ఈ విషయము irrigation శాఖా మాత్యులతో ప్రస్తావించగా వారు ఆ తాలూకాకు నీటిపారుదల సౌకర్యములు కల్పించుట చాలా కష్టమనియూ, దానికి ముందు విద్యుచ్ఛక్తి సరఫరా అవసరమున్నదనియూ అందువల్ల విద్యుచ్ఛక్తి శాఖామాత్యులను ఆ కోరిక కోరి తప్పకుండా తీర్చుకోవలసి ఉండుననియూ సెలవిచ్చినారు. మడకశిర తాలూకాచుట్టూ Mysore State ఉన్నది. అక్కడి ప్రజలు విద్యుచ్ఛక్తిని వినియోగించుకొని పంటలు పండించుకొని జీవితములు గడుపుచున్నారు. ఇక్కడి ప్రజలు ఇటువంటి సౌకర్యములకు నోచుకొనలేదు. మడకశిర తాలూకాలో వర్షములు తక్కువ. ఉన్న వర్షములు కూడా అకాలవర్షములు. అందువల్ల అక్కడి ప్రజలు జీవనము చేయుటకు సాధ్యము కాక ప్రభుత్వమునందును, private గాను అప్పులు చేసిఉన్నారు. ఈ అప్పులు తీర్చుటకు సాధ్యము కాక వీరి సేద్యపు ఎద్దులను భూములనుకూడా అమ్ముకోవలసిన పరిస్థితులు ఏర్పడివున్నవి. ఈ తాలూకాలో పంటలు పండించుటకు భావులే ఆధారము. బావులనుండి నీరు తోడుటకు పంపుసెట్లు ఉపయోగించుకొని నూనె పెట్రోలు వాడుచున్నారు. ఈ విధముగా నూనె పెట్రోలు ఉపయోగించి పంపుసెట్లు వాడుచున్నందున చిన్న చిన్న రైతులేకాక మధ్యతరగతి రైతులకుకూడా ఇది లాభదాయకము కాదు. అందువల్ల ఆ తాలూకాకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలసి యున్నది. విద్యుచ్ఛక్తి సరఫరావల్ల యీ తాలూకాలో పంటలు పండించుకొని రైతుల జీవితమును కొంతవరకు గడుపుతూ ప్రభుత్వమునద్దను private గాను వారుజేసిన అప్పలను తీర్చుకోగలుగుతారు. ఆ విధముగా లేకున్నయెడల ప్రజలవల్ల ప్రభుత్వమునకు రావలసిన అప్పులు అన్నియు write off చేయవలసి ఉంటుంది. అందువల్ల విద్యుచ్ఛక్తి శాఖామాత్యులకు నేను మనవిచేయునది ఈ అసెంబ్లీ సమావేశములు ముగిసిన వెంటనే వారు మడకశిర తాలూకాలో పర్యటన చేసి అక్కడి స్థితిగతులను గమనించి ఆ తాలూకాకు సాధ్యమైనంత త్వరలో అనగా ఈ సంవత్సరము లోపలనే విద్యుచ్ఛక్తి సరఫరాచేసి అక్కడి ప్రజల స్థితిగతులను బాగుపరచగలరని వారిని కోరుచూ ఈ అవకాశము యిచ్చినందులకు అధ్యక్షులవారికి సాధన్యవాదాలు.

*SRI D. RAMABRAHMAM :—ఉపాధ్యక్షా! ఇప్పుడు మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ విద్యుచ్ఛక్తి పద్దును బలపరుస్తూ కొన్ని సూచనలుమాత్రము నేనుచేయదలచుకున్నాను. మొట్టమొదట మనఆంధ్ర ప్రభుత్వమువచ్చినతర్వాత ఉమ్మడి మదరాసురాష్ట్రములో చేయలేనటువంటి విద్యుచ్ఛక్తి సరఫరా అతి చురుకుగా జరుగుచున్నందుకు మన ప్రజలు చాలా సంతోషపడ్డారు. సంతోషపడడముకాకుండా

ఎక్కడపడితే అక్కడ మాకు ఈవిద్యుచ్ఛక్తి సరఫరా అతి శీఘ్రకాలములో చేయాలనిచెప్పి మంత్రిగారిని కోరినారు. అప్పుడే విద్యుచ్ఛక్తిమంత్రిగా నున్నటువంటి నీలం సంజీవరెడ్డిగారు చాలా చురుకుగా పనిచేసి మా ప్రాంతములన్నిటికికూడా విద్యుచ్ఛక్తి సరఫరాచేశారు. ఏ scheme తయారుచేయాలో చూచుకొని అక్కడ ఉన్న రేట్లకు అది remunerativeగా ఉంటుందో లేదో చూచుకొని అక్కడి ప్రజల దరఖాస్తులను తీసుకొని అక్కడ ఆస్కీమును ప్రవేశపెట్టారు. ప్రవేశపెట్టినతరువాత ఆప్రభుత్వము పోయిన తర్వాత యీప్రభుత్వము రాకమునుపు, ఈ మధ్యగవర్నరు పరిపాలనలో ఎవరూ అనుకోకుండా ఒకటికి రెండింతలుగా ఈరేట్లు ఎక్కువ అయినవి అక్కడ ఈవిద్యుచ్ఛక్తి సరఫరా అవుతుందనే ఉద్దేశ్యముతో అక్కడఉండే రైతులు వారుపెట్టుకొన్న pump sets ను వారు ఉపయోగిస్తున్న oil engines అన్ని అమ్మకున్నారు. అమ్మకొనినతరువాత ఈ విద్యుచ్ఛక్తిరేట్లు విపరీతముగా పెరిగిపోయినవి. Unit ఒక అణా ఉండేది ఇప్పుడు 2½ అణాలు అయినది. కనుక రైతులు ఆరేట్ల చొప్పున చెల్లించుకోవలసి వచ్చింది. అయితే (electric) మోటారు పెట్టుకుంటే ఒక agriculturist రు. 250 minimum charge సాలుసరికి కట్టుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితులలో రైతులు చాలా ఆందోళన పడ్డారు. మాకు సరిహద్దులోవున్న ప్రక్కనేవున్న మద్రాసురాష్ట్రములో రేట్లు పెరగలేదు. ఇటు మైసూరు రాష్ట్రములో రేట్లు పెరగలేదు. కాని ఇక్కడ ఆంధ్ర రాష్ట్రములో రేట్లు పెరిగినవి. మనము నూతనముగా తెచ్చుకొన్న ఆంధ్రరాష్ట్రము ఇందుకొరకేనా తెచ్చుకున్నాము ? ఈరేట్లు పెంచుకొనుటకేనా తెచ్చుకొన్నాము. మనము మద్రాసు రాష్ట్రములో ఉన్నట్లయితే యీరేట్లు పెరిగేవికావు అని అనుకున్నారు.

MR. DEPUTY SPEAKER :—మంత్రిగారు తగ్గిస్తాము అని చెప్పారు. ఇప్పుడు దానిని గురించి చెప్పినట్లయిన ఏమిలాభము ?

Sri D. RAMABRAHAM :—ఏదో ఆలోచిస్తాము అన్నారు. ఇంకా శీఘ్రంగా పనిచేయాలని కోరుతున్నాను. పైగా అక్కడి అరవసోదరులు మనము మదరాసు రాష్ట్రములోఉంటే మనకు ఈ బాధకలిగిఉండేదికాదు అని చెప్పి ఆందోళనచేస్తున్నారు. మన మంత్రిగారు రైతుల కష్టములు తెలిసినవారు. వారు కూడా తప్పక ఆలోచిస్తారని నాకు బాగా తెలుసు. గౌ॥ మంత్రిగారి దగ్గరకు మా చిత్తూరుజిల్లా M. L. As, అందరుకూడా రాయబారము వెళ్ళినాము. రాయబారము వెళ్లినప్పుడు చీఫ్ ఇంజనీరుగారు మా సమక్షంలో యీ విషయమును

గురించి ఆలోచించారు. వారు ఆలోచించినప్పుడు వారు "మాకు కోట్లకొలది ఖర్చు పెట్టుచున్నాము, విద్యుచ్ఛక్తి సరఫరా ఎక్కువ చేస్తున్నాము. కాబట్టి యీ రేట్లు ఇచ్చుకోవలసినదే అని అన్నారు. దానికి మేము కాదు అనము కాని, మదరాసు రాష్ట్రములో లేనటువంటిఖర్చు యీ ఆంధ్రరాష్ట్రంలో ఎందుకు ఎక్కువకావాలి, మైసూరులో లేనిఖర్చు మన ఆంధ్ర దేశములోమాత్రం ఎందుకు ఎక్కువ కావాలి అన్నది ఒక్కటేప్రశ్న మేము అడుగుచున్నాము. డిపార్టుమెంటు వారు విద్యుచ్ఛక్తి ఏర్పాట్లు చేయడములో కొంత అవకతవకలు ఉన్నవని మాత్రము మంత్రిగారు గుర్తించాలని కోరుచున్నాను. మన ఆంధ్రరాష్ట్రములో 10 మైళ్లు line కు ఎంత ఖర్చు అగుచున్నదో యితర రాష్ట్రములలో ఎంతఖర్చు అవుచున్నదో బాగా పరిశీలించి ఆ ప్రకారం మన రాష్ట్రంకు తగిన ప్రకారము రేట్లువేయాలని మనవి చేయు చున్నాను. Hydro power, thermal power రెంటిని మిళితముచేసి uniformగా ఒకేరేటు వేయకుండా thermal powerకు వేరుగాను, hydro powerకు వేరుగాను రెంటిని ప్రత్యేకించి మామూలుగా ఇదివరకు ఉన్న రేట్ల ప్రకారము agriculturistకు కాని యితర పారిశ్రామికులకుగాని విద్యుచ్ఛక్తి సప్లయిచేసేటట్లు ప్రయత్నము చేయాలని మంత్రిగారిని కోరుతూ ఈ అవకాశమును కల్పించినందులకు అధ్యక్షులవారికి వందనములర్పిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI P. SREERAMULU :—ఉపాధ్యక్షా ! ఆంధ్రరాష్ట్రం విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో పరిసర రాష్ట్రాలతో పోల్చిచూస్తే చాలా వెనుకబడిన సంగతి ప్రభుత్వానికి తెలుసు. గ్రామాల అవసరాలకు, వ్యవసాయదారులు వ్యవసాయానికి వాడుకోడానికి మారుమూల గ్రామాలనుంచి అనేక సంవత్సరాలుగా అర్జీలు వస్తున్న సంగతి ప్రభుత్వానికి తెలుసు. ఇది కేవలం commercial సంస్థగా ప్రభుత్వదృష్టిలో ఉండడంవల్ల ఈ స్కీములు sanction కావడంలో కాని, sanction అయినవానిని అమలుజరపటంలో కాని చాలా జాగుజరుగుతున్న సంగతి ప్రభుత్వంగుర్తుకుతెస్తున్నాను. ఉదాహరణంగా మనవిచేస్తున్నాను. కేవలం remunerative గా ఉండాలని ప్రభుత్వం పదేపదే పెద్ద స్కీములను, ఎక్కువ గ్రామాలకు కలిపేవి, పంపితే వానిని curtail చేయాలని త్రిప్పి పంపుచున్నందున revised schemes పంపడంలో చాలా సంవత్సరాలు గడచిపోతున్నాయి. అట్లు revised schemes ను పంపినప్పటికి కూడా remunerative అయినట్టి స్కీములు sanction చేయడానికి ప్రత్యేక steps తీసుకోవాలని కోరుతున్నాను. తెనాలినుంచి కొల్లిపరవరకు వున్న ప్రధానమైన గ్రామాలకు స్కీము అమలుచేయాలని

29th July 1955] [Sri P. Sreeramulu

విజ్ఞప్తులు కొన్ని సంవత్సరాలుగా పంపుతున్నారు. విద్యుద్దీపాలకు గాని ఇతర cottage industries కు గాని power సప్లయిచేస్తే ప్రభుత్వానికి revenue బాగావస్తుంది. తెనాలి రేపల్లె మధ్య 10 వేలకు మించిన జనాభాగలిగిన గ్రామాలుకూడా వున్నాయి వీరందరూ చాలా సంవత్సరాలుగా విద్యుచ్ఛక్తి కావాలని కోరుతున్నారు. రేపల్లె Taluk headquarters కూడా అయియున్నది. ఎంత ఆదాయంవచ్చే స్కీములైనా యింతవరకూ sanction కాకపోవడం శోచనీయం. వెంటనే ఈ గ్రామాలన్నిటికీ విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మరొక విషయం. ఇతర పనులతోపాటు ఈ విద్యుచ్ఛక్తి స్కీములను tenders పద్ధతిద్వారా కాకుండా డిపార్టుమెంటుద్వారా అమలు చేయిస్తే సత్వరంగా పనులు జరగడానికి అవకాశాలున్నాయని అనుభవంమీద తెలుస్తోంది. కంట్రాక్టర్లకు అప్పగిస్తే విదేశాలనుంచి రావలసిన సామానులు ప్రభుత్వానికి లభించినంత సులభంగా కంట్రాక్టర్లకు సప్లయికాకపోవడంవల్ల వారికి supply అయి construction జరిగేందుకు ప్రభుత్వం తప్పనిసరిగా వేచిఉండవలసిందే తప్ప వేరేప్రయోజనం లేకుండా ఉన్నది. గ్రామాలలో సత్వరంగా కార్యక్రమం సాగిపోడానికి అవరోధాలు కలుగుతున్నాయి. విద్యుచ్ఛక్తి మంత్రిగారికి గుంటూరుజిల్లా పర్యటన సందర్భంలో పెద్దవడ్లపూడి చిన్నవడ్లపూడి, చిలువూరు, దుగ్గిరాల, కొలకలూరు వగైరా గ్రామాలకు scheme sanction అయి execution అయినాకూడా railway crossings P. W. D. crossings కు sanction రావడంకోసము, construction అయి ఆరుమాసాలయినా, ఈనాటికీ, power సప్లయిచేయక పోవడంవల్ల ప్రభుత్వానికే రెవిన్యూనష్టం కలుగుతోందని స్వయంగా మనవిచేశామని ప్రభుత్వంవారికి మీద్వారా మనవిచేస్తున్నాను. Railway వారికి, P. W. D. వారికి canal crossings P.W.D. crossings లలో లైనులు వేయుటకు పర్మిషన్ ఇవ్వడంలో ఆయా డిపార్టుమెంటులకు త్వరత్వరగా reminders పంపి technical గా వున్నయీ అవరోధాలను తప్పించాలని కోరుతున్నాను. Sanction అయిన స్కీములు execution అయిన తరువాతకూడా service connections ఇవ్వడానికి చాలా జాగుచేస్తున్నారు. ఒకరోజు service connections ఇవ్వడంలో ఆలస్యమైనా ప్రభుత్వానికి ఎంతో నష్టంవస్తోందని గుర్తించాలి. Constructions అయిన lines లో service connections ఇవ్వడంలో ఏమాత్రం ఆలస్యంచేయకూడదని Department strict instructions వారికి యిచ్చి తొందరగా పనులుచేయించాలని కోరుతున్నాను.

[29th July 1955

*SRI K. APPARAO:—ఉపాధ్యక్షా, మా కైకలూరు తాలూకాలో విద్యుచ్ఛక్తి ఏ ఒక్క గ్రామంలో కూడా లేదు, చుట్టు ఉన్న నాలుగు తాలూకాల్లో, బందరు, భీమవరం, గుడివాడ, ఏలూరు తాలూకాల్లో కొన్ని గ్రామాల్లో కొంత area లో విద్యుచ్ఛక్తి ఉన్నది. మాది పేద తాలూకా కావచ్చును. వెనుకబడిన తాలూకా కావచ్చును. మాకు విద్యుచ్ఛక్తి ఇస్తే మీకు అంతగిట్టింపు లేక పోవచ్చును. కాని ప్రక్క తాలూకాల్లో కనుచూపు దూరంలో మాకు కనిపించే focus ముమ్మలను వెక్కిరిస్తుంటే మాకు చాలా బాధగా ఉంటోంది. ఇదివరకే కొన్ని గ్రామాలలో ఉన్న ఇతర ప్రాంతాలలో నే extensions ఇచ్చేదానికంటె, ఏ గ్రామాలలోను లేని ఇటువంటి ప్రాంతంలో- వెనుకబడిన ప్రాంతంలో- ఇవ్వడం మీ విద్యుక్త ధర్మమని నేను మనవిచేస్తున్నాను. మారుమూల గ్రామాలకు కూడా విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తామని మంత్రిగారు చెప్పారు. సంతోషం. బహుతేలిగ్గా, జయప్రదంగా, తక్కువఖర్చుతో supply చేయడానికి వీలైన మా తాలూకాకు extend చేయాలని కోరుచున్నాను. ఒకటి రెండు సంవత్సరాలలో మా తాలూకాకు విద్యుచ్ఛక్తి వచ్చేట్లు చేయాలని కోరుచున్నాను. కొల్లేరుప్రాంతం అభివృద్ధికి రావడానికి వీలుఉంటుంది; దాళ్వాసాగులకు విద్యుచ్ఛక్తితో నీటిని తోడుకోవచ్చు; ఇంజన్లతోను అనేక పనిముట్లతోను నీటిని తోడుకుంటూ చాలా అవస్థలుపడు చున్నారు. వర్తకులు, ఫ్యాక్టరీలు, కొల్లేరుప్రాంతంలోని ప్రజలు స్థానికసంస్థలు విద్యుచ్ఛక్తిని కావాలని కోరుతున్నారు. ప్రభుత్వంవారు దీనిని sanction చేయాలనికోరుతూ ఈ డిమాండును బలపరుస్తున్నాను.

*SRI K. SANTHAPPA:—ఉపాధ్యక్షా, ఈ డిమాండును నేను బలపరుస్తున్నాను. నాది ధర్మవరం నియోజకవర్గం. కల్యాణదుర్గం తాలూకాకు చెందినవాణ్ణి. అది చాలా పేదప్రదేశం. మా తాలూకా రైతులు బావుల ఆధారంతో జీవనం చేయు వారము. మాకు అనుకునివున్నవి రాయదుర్గం, ధర్మవరం, గుత్తి, ఉరవకొండ తాలూకాలు. మైసూరుస్టేటు పావగడ తాలూకా, మాకు రెండు మైళ్ల దూరంలో electricity ఉన్నవి. గౌరవనీయులైన మంత్రి సంజీవరెడ్డిగారు పోయిన సంవత్సర ఉగాదికి కల్యాణదుర్గంలో electric దీపాలు వెలిగిస్తామని వాగ్దానంచేసారు. ఈ వాగ్దానాన్ని గౌరవనీయులగు మంత్రి లచ్చన్నగారు అమలు పరుస్తారని నమ్ముచున్నాను. మాకు థర్మల్ స్టేషను ఏర్పాటుచేస్తే కంబదూరుమీదుగా Upper Pennar Project కు పేరూరువరకు కుందిరాలుమీదుగా ములకపాడు వరకు, శెట్టూరుమీదుగా మలయనూరు, బ్రహ్మసముద్రం, బెళగుప్ప ఈ గ్రామాలకు అన్వయించును. గౌరవనీయులైన మంత్రిగారు, సత్పురుషులు, కాబినెటులో

29th July 1955] [Sri K. Santhappa

కూర్చుండి మా మనవి చిత్తగించి త్వరలోనే స్తంభాలు వేయించె ఏర్పాటుచేయాలని ప్రార్థించుచున్నాను. ప్రతిగ్రామంలోఉన్న బావులు Electricity డిపార్టుమెంటు వారు investigation చేస్తున్నారు. ఈ సంవత్సరంలోపలనే మా తాలూకాలో electric దీపాలు వెలిగించునట్లు చేయుదురని ప్రభుత్వంవారిని ప్రార్థించుచున్నాను.

Sri P. GOPALU REDDI :—ఉపాధ్యక్ష మహాశయా, ఈనాడు మన విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును అందరితోబాటు నేనుగూడ బలపరుస్తున్నాను. అయితే ఇందులోఉన్న ఇబ్బందులను సభ్యులేమి గుర్తించలేదని అభిప్రాయపడడంలో లాభంలేదు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఉన్నకాలంలో మన ఆంధ్రరాష్ట్రం అంతటా ఈ విద్యుచ్ఛక్తి విస్తరణ కార్యక్రమం కుంటుపడి పోయిన విషయం సభ్యులందరూ తెలుసుకోవలసిన విషయం. ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణ విషయమై- ప్రత్యేకంగా production side ఎక్కువచేసే విధానంలో అధికంగా శ్రద్ధతీసుకొని ఉత్పత్తి అధికం కావడానికి కృషిచేసిన మంత్రివర్గంవారికి మనం అందరమూ అభినందనలు చెప్పవలసిఉంటుంది. ఈనాడు విద్యుచ్ఛక్తి శాఖామాత్యులుగాఉన్న లచ్చన్నగారు మిత్రులు చెంగలరావునాయుడుగారు చెప్పిన విధం జరగడానికి ఒప్పుకుంటారని నేను నమ్మజాలను. ఆ విధంగా వారు రాయలసీమకై ఉద్దేశింపబడిన ఉపకరణములను మరొక ప్రాంతానికి తరలించి ఆ ప్రాంతానికి ద్రోహం కలుగచేస్తారని నేను నమ్మజాలను. ఏ పరిస్థితులలోనూ మా మిత్రులుచెప్పినట్లు మంత్రిగారు ఉద్దేశ పూర్వకంగా చేసినారని నేను నమ్మను. రెండవది స్వంతవిషయం. తిరుత్తని తాలూకా చిత్తూరుజిల్లా సరిహద్దు ప్రాంతంలోఉన్న సంగతి అందరికి తెలుసు. ఆ ప్రాంతంలో 1952 లో sanction అయిన స్కీములు న్నాయి.

ఆ schemes విషయమై ఆంధ్రరాష్ట్రము ఏర్పడిన తర్వాతను ఆ ముందుగను సర్వవిధములైన ప్రయత్నాలు నావల్లనైనంత చేసి sanctioned allotment తో సహా తేబడిన పరిస్థితులలో ఆంధ్రరాష్ట్రము ఏర్పడినది. తదుపరి ఆ ప్రయత్నములు విఫలమై యీనాడు సుమారు 5 వందల oil engines పనిచేస్తున్న ప్రాంతమైనటువంటి నగిరికి తూర్పుభాగమున National Extension Schemes కు చెందినటువంటి గ్రామాలలో యీనాడు విద్యుచ్ఛక్తి సరఫరాలేకుండా రైతులు చాల కష్టపడుతున్నారని మంత్రివర్గానికి మనవిచేస్తున్నాను. ఆ ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి సరఫరా చేసినట్లయితే ప్రభుత్వానికి అధికముగా ఆదాయముకూడా రాగలప్పుడు అటువంటి ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి విస్తరణచేయక, కేవలము సహారా desert గా వుండ గలిగిన ప్రాంతాలకు సరఫరాచేయుటలో ప్రయోజనములేదని ఉమ్మడి మద్రాసు

రాష్ట్ర ప్రభుత్వముకాని యీ ప్రభుత్వముకాని గుర్తించకపోవడము చాల శోచనీయము. అటువంటి ప్రాంతమునకు మున్ముందు కంబీలువేసి current supply చేస్తే ప్రభుత్వ ఆదాయమునకు లోటుకాని విధంగా జరుగుతుంది. దీనికివిరుద్ధంగా ప్రభుత్వములో కొంతమంది పనిచేస్తున్నారనే విషయము చెప్పటకు చాలా చింతిస్తున్నాను. కాబట్టి నీటివసతులు గలిగి బావులుండే ప్రాంతములలో సుమారు 5 వందల oil engines పనిచేస్తున్న ప్రదేశాన్ని గుర్తించకుండుట శోచనీయము. కనుక వెంటనే ఆ ప్రాంతమునకు విద్యుచ్ఛక్తి విస్తరణచేసి అక్కడి రైతులయొక్క కష్టములను తొలగింతురని ఆశిస్తూన్నాను విద్యుచ్ఛక్తివిస్తరణ విషయంలో ప్రాముఖ్యత యిచ్చి యిదివరలో sanction ఐనటువంటి schemes కు ప్రాధాన్యము యివ్వాలని మంత్రిగారికి విన్నవించుచూ యీ అవకాశ మిచ్చినందులకు ఉపాధ్యక్షులకు నా యొక్క అభినందనాలుఅర్పిస్తున్నాను.

SRI B. G. M. A. NARASINGA RAO:—ఉపాధ్యక్షా! విద్యుచ్ఛక్తి Demand ను నేను బలపరుస్తున్నాను. ఆంధ్రరాష్ట్రములో ఏ రంగములోనైనా కృషి జరిగిందంటే అది ఒక్క విద్యుచ్ఛక్తి రంగములోనే కృషి జరిగిందని చెప్పి మనము చెప్పుకోవాలి. అంతేకాకుండా మనమంతా యీకృషి జరిగినందుకు చాలా గర్వపడవలసిన అవసరముకూడా వుంది. మనముఉమ్మడి మద్రాసురాష్ట్రములో ఉండగా మనప్రాంతాన్ని చూచినట్టయితే గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యము లేనేలేదని చెప్పవచ్చును. అటువంటప్పుడు ప్రస్తుతము విద్యుచ్ఛక్తి రంగములో బాగా కృషి చేసినందుకు మన ప్రభుత్వాన్ని మన మంత్రివర్గాన్ని మనము అభినందించవలసివుంటుంది. ఆంధ్రలో విద్యుచ్ఛక్తిని ఇంక పైకితీసుకొచ్చేటందుకు అపారమైన మార్గాలున్నాయి. Thungabhadra, Matchkhand, Nandikonda, యీ మూడు hydro electric projects నిర్మాణమై పోయేటట్లయితే పెద్ద grid ఏర్పడి ఆంధ్ర రాష్ట్రము యావత్తు కూడా విద్యుచ్ఛక్తి రంగములో యెంతో ముందుకు పోయి electric రైళ్ళను కూడా నడుపడానికి అవకాశము ఉంటుందేమో అనిచెప్పి మా అందరికికూడా ఆశకలుగుతున్నది. అందుచేత అటువంటి పెద్ద నిర్మాణాత్మకమైన కృషిని మన ప్రభుత్వముచేసినది అంటే ఎంతోసంతోషముగావుంది. దానికి మన మంతా గర్వపడవలసియున్నది. రేపు 19-వ తేదీన సింహాచలంలో మాచ్ ఖండ్ Hydro Electric project నుంచి electricity విడుదల ప్రారంభోత్సవము రాజేంద్రప్రసాద్ గారు చేయబోతున్నారు. అంటేఇప్పుడు మాచ్ ఖండ్ Hydro Electricity projectనుంచి మూడవవంతు electricity ని generate చేసి దానిని విడుదల చేస్తున్నారన్నమాట. ఐతే, Hydro power

వచ్చినాకూడ ఇంకా electricity రేట్లు తగ్గుదలచేసే విషయమై ఏమి నిర్ణయము జరుగలేదంటే రైతులు పారిశ్రామికులుకూడా యీనత్తు ఆందోళన చెందుతున్నారు. మునుపున్న రేట్లను యీ మధ్య ప్రభుత్వమువారు తారుమారుచేసి క్రొత్త నిబంధనలు ప్రకటించడమువల్ల రైతులు పారిశ్రామికులుకూడా చాలా యిబ్బందులకు లోనౌతున్నారు. అంతేకాకుండాచాలమంది connection పుచ్చుకున్న వారందరూ కూడా disconnect చేసుకోవలసిన అవసరాలుకూడా కలిగాయి. గ్రామాదులలో విద్యుచ్ఛక్తి అంటే ఉత్సాహముపోయింది. విద్యుచ్ఛక్తి అంటే దండుగమారిది అని వారు అభిప్రాయపడుతున్నారు. ఆ విధంగా చేసేటట్లైతే పారిశ్రామికముగా గాని మరే ఉద్దేశాలతోనైనాగాని యీవిద్యుచ్ఛక్తిని విస్తరణ చేయపూనుకున్నామో ఆ ఉద్దేశాలు సమూలముగాపోయి మన ఆశయాలంతా నశించే అవకాశముంటుందని మనవి చేస్తున్నాను. అందుచేత ప్రభుత్వము వెంటనే యీ సమస్యను పరిష్కారము చేయక పోయేటట్లైతే విషాదకరమైన పరిస్థితులకు దారితీస్తుందని మనవిచేస్తున్నాను. ఆంధ్ర దేశానికి యితోధికముగా ఎంతో సహాయం జరిగిందని సంతోషపడుతున్నా project పనిలో 10 సంవత్సరాలు కృషిచేసిన మాకు ప్రభుత్వము యింతే ద్రోహము కల్పించలేకపోయిందా, మేము యీ ప్రాజెక్టు నిర్మాణమైపోయిన తర్వాత ఎక్కడపోతాము, మాగతేమిటి, అని అక్కడ పనిచేసే కార్మికులు అనుకుంటున్నారు. 10 సంవత్సరముల కాలముకూడా మన దేశములో ఎవరురాని ప్రదేశములో వుంటూ మేము అన్నిటికికూడా తెగించివచ్చి పనిచేస్తున్నా మాపని ఇప్పటికికూడా regularise కాలేదే అనిచెప్పి వాండ్లందరకుకూడా యీందోళన పట్టుకుంది. ఈ సమస్యనుకూడా పరిష్కరించాలని కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER :—Order, order; time ఐంది.

SRI B. G. M. A. NARASINGA RAO :—అయ్యా, ఈ విషయములో ఎక్కువగా మనవిచేయువలసివున్నది. ఈ విషయము discuss చేయడానికి ఒక Adjournment motion కూడా యిచ్చాను. అందుచేత అధ్యక్షులవారు అనుమతించాలి. ఈ విషయమై ప్రభుత్వము అధమముగా అక్కడ పనిచేస్తున్న గుమాస్తాల అందరినికూడ ఏడు సంవత్సరములకు పైబడి service వుండిన వారందరినికూడా regularise చేసి permanent cadre లోనికి తీసుకరావాలని కోరుతున్నాను. అంతేకాకుండా ఒక ప్రాజెక్టు నిర్మాణములో అనుభవము గడించినవారిని 2-వ ప్రాజెక్టుఅయిన తుంగభద్రా ప్రాజెక్టు నిర్మాణములో పెట్టవలసి వుంటుందనికూడా ఆలోచించి, రెండవ ప్రాజెక్టుపనిలో

Sri B. G. M. A. Narasinga Rao] [29th July 1955

వినియోగించాలిగాని, వారిని బైటకుపంపించే విధానమెప్పుడు అనుసరించ వద్దని ప్రభుత్వమువారికి మనవిచేసుకుంటున్నాను. ఆంధ్రరాష్ట్రములో Andhra Power System, Rayalaseema Power System అని మనకు రెండు power systems వున్నాయి. ఈ power system యొక్క regular cadres లో operation subordinate service, work shop establishment, construction subordinate service, nominal muster roll అనిచెప్పి నాలుగు తరగతులుగల పనివారలున్నారు. దీనిలో operation subordinate service లో పనిచేస్తున్నవారు ఖాయపు పనివారు. వీరందరికికూడా provident Fund వార్షికవేతనముంటే increments యివ్వాలని చెప్పివుంది. మొన్నమొన్నటివరకూకూడా యీఖాయపు పనివారలకుకూడా increments రాలేదు. ఏడుసంవత్సరములక్రిందటనుంచి పనిచేస్తున్నాసరే increments వారికి యివ్వలేదంటే చాల శోచనీయమైన విషయము. అంతేకాకుండ work charge పనివారికి increments యివ్వాలని చెప్పి ప్రభుత్వము తాలూకు G. O. అంటూ వుండగా ఆ G. O. ను అమలు జరుపకుండా యింతవరకు Department వారు కాలక్షేపము చేశారంటే ఎక్కడనో లోపముండితీరాలి, చాలా ప్రబలమైన లోపము వుండితీరాలని నేను అనుకుంటున్నాను. ఈవిధంగా ప్రభుత్వము యొక్క G. O.లు అమలుజరుపక పోవడమువల్ల కార్మికులకు ప్రభుత్వమంటే ఎంత మన్ననవుండినాకూడా యీ అలసత్వానికి జాప్యానికి వారికిఎంతో విసుగుపుట్టి ఆఖరుకు సమ్మెచేసేపరిస్థితికికూడా తయారుగావున్నారని, సమ్మె నిశ్చయానికి మొన్ననే వచ్చియున్నారని తెలుస్తున్నది. దానికెంతో విచారిస్తున్నాను. Chief Engineer గారు యీపరిస్థితిని పరిశీలించి క్రిందటి January నెలలో ఏమిచెప్పారంటే యీజూలై 1-వ తేదీ నాటికి increments కార్మికులకు యిచ్చివేస్తామనిచెప్పి హామీ యిచ్చినారు. వ్రాతమూలకంగా అగ్రిమెంటుపొంది వున్నారు. ఐనా జూలై 1-వ తేదీ దాటిపోయింది. Increments రాలేదు. అంతేకాకుండా తదితర నిబంధనలుకూడా పాటింపబడలేదనిచెప్పి విచారిస్తున్నాను. ప్రభుత్వం వెంటనే ఈ విషయమై కృషిచేసి తీవ్రమైన చర్యతీసుకుని, ఈ అలసత్వానికి లోపం ఎక్కడుందో తెలుసుకొని దానిని పూర్తిగా నిర్మూలిస్తేగాని కార్మికులలో అశాంతి పోదని ఈ అశాంతి తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుందని నేను ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను. తరువాత ఇప్పటికీ చాలా గ్రామాలకు ఇంకా విద్యుచ్ఛక్తి సరఫరా కావలసియుంది. చాలా గ్రామాలలో ఒక్కొక్క గ్రామానికి సరఫరా చేసేటప్పుడు పక్షపాతం లేకుండా గ్రామావసరాలు, ఏవిముందు,

ఏవి వెనుక అనేదిగుర్తించి ఏది అవసరం అనేదికూడా గుర్తించి చేసేటట్లయితే ప్రజలలో ఒక విధమైన నమ్మకం ఏర్పడుతుందని ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను.

1-30 p. m.

MR. DEPUTY SPEAKER :—సభ తిరిగి 2-45 గంటలకు సమావేశమవుతుంది.

(AFTER LUNCH- 2-45 p. m.)

(Mr. Speaker in the Chair)

SRI PILLALAMARRI VENKATESWARLU:—Mr. Speaker, Sir, ఈ డిమాండుమీద యెంతఖర్చుపెట్టినా తగ్గించాలి అని చెప్పేటటువంటి సభ్యులు ఎవరూ ఉండరు. ఇంకా ఎక్కువ ఖర్చుపెట్టాలని, ఎక్కువ గ్రామాలకు electricity రావాలి అని అంతా కోరుకుంటూ ఉంటారు. అందువల్ల మొత్తము ఎన్ని గ్రామాలకు electricity వచ్చింది అన్నదే ప్రశ్న. ప్రస్తుతము మొత్తం ఏడువందల గ్రామాలకుమాత్రమే ఈ సంవత్సరం ఆఖరు అయ్యేటప్పటికి electricity supply చేయగలుగుతాము అని మంత్రిగారు చెప్పారు. మనం మద్రాసురాష్ట్రంలో ఉన్నప్పుడు, మన ఆంధ్రప్రాంతములో 50, 60 గ్రామాలకు మాత్రమే electricity supply ఉండగా చాలా బాధపడుతూ ఉండేవాళ్లము. ఇప్పుడు మన గ్రామాలకు మనమే electricity సరఫరాచేసి అభివృద్ధి చేసేందుకు మనకు అవకాశం కలిగింది. కాని మొత్తంమీద five year plan కాలములో మనము ఎన్ని గ్రామాలకు electricity supply చేయగలుగుతాము అని ఆలోచించినట్లయితే కొంత బాధ కలుగకమానదు. అయిదు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ, రెండువేల గ్రామాలకుమాత్రమే చేయగలుగుతామని తెలుస్తున్నది. ఆంధ్రదేశంలోని మొత్తం 14 వేల గ్రామాలకు electricity supply చేసేటప్పటికి, ఎన్నిసంవత్సరాలు అవుతుందో అని కొంత భయముగా ఉంది. మనము electricity ని ఎక్కువ గ్రామాలకు ఏవిధంగా supply చేయగలుగుతామని ఆలోచించితే ఈ పద్ధతిలో మాత్రం గ్రామాలన్నిటికీ supply చేసుకోలేకపోతామేమో అనే భయం కలుగకమానదు. ఈవిషయంలో మంత్రివర్గం ప్రత్యేకంగా శ్రద్ధ వహించవలసిందని భావిస్తాను. మనం త్వరగా ఈ defect ను rectify చేసుకోవలసిన అవసరమున్నదని విన్నవించుకొంటున్నాను. ఇందాక ఒక సభ్యుడు మాట్లాడుతూ ఒక స్తంభము వేసేదానికి మాత్రమే 75 రూపాయలు ఖర్చు పెడుతున్నారని చెప్పినాడు. దీన్నిబట్టిచూస్తే, కంట్రాక్టర్లకు లాభాలు ఏవిధంగా

Sri Pillalamarri Venkateswarlu] [29th July 1955

వున్నాయో ఎంతడబ్బు దుర్వినియోగ మవుతూందో బోధపడుతుంది. P.W.D తో పాటు, ఈ Electricity Department కూడ డబ్బు దుర్వినియోగం చేయడంలో ఏమాత్రం తీసిపోదు అని బోధపడుతూంది. ఈ defect ను rectify చేస్తేనే గాని ఎక్కువ గ్రామాలకు, ఉన్నటువంటి డబ్బుతోనే electricity supply చేయలేక పోతాము. కనుక కంట్రాక్టుకు ఇచ్చేటటువంటి విషయంలో ప్రతీ file ప్రతి paper చూచి, ఎవరికి కంట్రాక్టుయిచ్చారు, ఎంతకు ఇచ్చారు, rates ఏవిధంగా ఉన్నాయి, ఇతర States లో piece of work కు ఏవిధంగా రేట్లు ఉన్నాయి, ఈ విధంగా ప్రతి item కూడా క్షుణ్ణంగా పరిశీలించి చేస్తేనేగాని, ఏమిప్రయోజనం ఉండదు అని స్పష్టంగా బోధపడుతూంది. మనం ఇన్నికోట్లు ఖర్చుపెడుతున్నాము గాని, ఇందులో ఎంతడబ్బు దుర్వినియోగ మవుతున్నదో మంత్రి వర్గము ప్రత్యేకంగా శ్రద్ధవహించి గమనించవలసి యున్నది. ఈ Department పుట్టినప్పటినుంచికూడ ఈ defect ఉంటున్నప్పటికీ ఇంతవరకు దానిని rectify చేయలేదు. దీనిని rectify చేయకపోతే, పేదరాష్ట్రమైన మనరాష్ట్రంలో ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని నెరవేర్చలేక పోతాము అనే ఆందోళనతో ఈ విషయాన్ని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలో యింకొకవిషయం ఆలోచించవలసి యున్నది. మద్రాసు రాష్ట్రంలో ఉండగా electricity విషయంలో, ఆంధ్రకు సంబంధించినంతవరకు, నష్టం అగుపడుతూ ఉండేది. మొత్తం 5, 6 లక్షలు నష్టము అగుపడేది. ఇప్పుడు 53 లక్షల పైచిలుకు లాభముతో నడుపుతున్నాము అని చెప్పుతున్నారు. మేముకూడ ఈ విషయంలో ఏదో నష్టం పెట్టుకొని ఇతర శిస్తులనుంచి తీసుకొనివచ్చి subsidy ఇచ్చి electricity supply చేయాలని కోరడంలేదు. Electricity తప్పకుండా స్వయంపోషకంగా వుండాలి. కాని ఈ రోజున tariff rates చూచినట్లయితే స్పష్టంగా ఏమి బోధపడుతుంది? దానికి మనకు కొన్ని figures కావాలి. ఆంధ్రదేశంలో industrial concerns కు ఎంత electricity supply చేస్తున్నాము? Public కు ఎంత supply చేస్తున్నాము? Agricultural purposes కు ఎంత supply చేస్తున్నాము? సినిమాలకు ఎంతచేస్తున్నాము? ఎవరివల్ల ఎక్కువడబ్బు వస్తున్నది? విషయాలు మనం చూడాలి. 1952-53 లో మద్రాసు ప్రభుత్వము ప్రకటించిన రిపోర్టు చూస్తే ఆంధ్రదేశంలో సుమారు 30 to 40 per cent of the electricity production ను Industries consume చేస్తున్నాయి. అలాంటప్పుడు వారి దగ్గరనుంచివచ్చే ఆదాయము ఎంత, వాటికి ఎంత charge చేస్తున్నాము అని ఆలోచించాలి. ఈ electricity ని commercial lines లోనే నడపాలని ముందు

29th July 1955] [Sri Pillalamarri Venkateswarlu

గానే అంగీకరించాము. అటువంటప్పుడు Industries కు ఏ రేటున charge చేయవలసి యుంటుంది ? ఈ రోజున Industries కు చాలా తక్కువ charge చేస్తున్నాము. ఇది మనరాష్ట్రంలోనే కాదు. దేశం మొత్తంమీద అన్ని రాష్ట్రము లలో కూడ అదేవిధంగా జరుగవచ్చు. అయితే ఒక విషయంమాత్రం మరచిపోకూడదు. దేశం మొత్తంమీద బ్రిటిష్‌వాళ్లు ఒకపద్ధతి ప్రవేశపెట్టారు. పెద్దపెద్ద industries అన్నీ వాళ్లవే అవడంవల్ల Industriesకు చాలా తక్కువరేటుతో electricity ని supply చేస్తూ ఉండినారు. ఇప్పుడు B. & C. Mills విషయం చూడండి. వారికి, యూనిటికు 5, 6 దమ్మిడీల ప్రకారం charge చేస్తారు. కాని మద్రాసులో దీపాలు పెట్టుకోంటే దానికి యూనిట్‌కు 0-3-0, 0-3-6 ప్రకారం charge చేయడం జరుగుతున్నది. ఎందువల్ల వాళ్లు ఈ విషయంలో ఇంత వ్యత్యాసం చూపి స్తున్నారు ? ఆ Industries తమకు ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టేవి గనుక వాటికి చాలా తక్కువ rate లో supply చేసే విధానాన్ని అవలంబించారు. మనమూ అదేవిధానాన్ని అవలంబించినట్లయితే, ఎన్నటికీ మన అభివృద్ధి కార్య క్రమము నెరవేరదు. ఈనాడు మనం industrial concerns కు ఎంత charge చేస్తున్నామని చూస్తే, చాలా disparity అగుపడుతుంది. ఎందువల్ల ఇంతవ్యత్యాసం అగుపడాలో నాకు బోధపడడంలేదు.

అందువల్ల నేను చెప్పేది యేమిటంటే, అసలు ఇప్పటికే రైతాంగము మీద, మామూలు consumers మీద ఎక్కువరేటువేసి, ఎక్కువ డబ్బు సంపాదించటానికి ప్రభుత్వము చూస్తున్నది. రైతాంగానికి సప్లయిచేసే రేటు కంటే, industrialists కు ఎందుకు తక్కువరేటుకు సప్లయిచేయాలి ? వారి మీద ఎక్కువరేటు ఎందుకు వేయకూడదో, మంత్రిగారిని ఆలోచించమని అంటు న్నాను. పోనీయండి, industrialists కు సప్లయిచేసేటప్పుడు వారి profits వారి యిష్టము వచ్చినట్లుగా వేసుకొని ప్రజలనుంచి అధికలాభాలు గడించుచున్నారు. వారి profits control చేసే స్థితిలో మనములేము. ఉదాహరణకు యీ రోజున వుయ్యూరు సుగర్ ఫాక్టరీలో పనిచేసే ఒక్క Managing Director తన remuneration క్రింద సంవత్సరము మొత్తముమీద 3 లక్షలదాకా తీసుకుంటున్నాడు. అటువంటి దానిలో పనిచేసే వందలకొద్దివున్న కార్మికులకు అందరికి కలిపిచూస్తే, 2½ లక్షలకన్న ఎక్కువ కావడములేదు. ఒక్కమనిషి అంతడబ్బు తీసుకొని, కొన్నివందల కార్మికులకు తక్కువయిచ్చి, అధిక లాభాలు సంపాదించుకుంటున్నట్లు ధృడపడుచున్నది. ఇంతలాభము సంపాదించు కొనే Industrialists ఎక్కువ electricity వాడుతున్నారని, రైతాంగముకన్న

తక్కువరేటు వేసేబదులు, ఎక్కువలాభాలు గడించేవారు గనుక, electric-charges ఎందుకు ఎక్కువేసి వసూలుచేయకూడదు ? రైతాంగానికి తక్కువ profit వుంటుంది గనుక, తక్కువరేటు charges చేయడము న్యాయమని అంటున్నాను. Industrialists యొక్క profits ప్రభుత్వము control చేయగలిగితే, సరే. దేశములో electricity consumption statistics చూస్తే, ndustries మాత్రము 30 to 40% వరకూ consume చేస్తున్నాయి. కొన్నిచోట్ల, యీ industrialists యే, ఎక్కువగా electricity ని వుపయోగించుకోటానికి, పెట్టామా అనిపిస్తూంది. వారు అధికలాభాలు సంపాదిస్తూన్నారు. పైగా electricity రేటువారి profits కు proportionateగా charge చేయకుండా concession rate లో యిస్తున్నారు. అందువల్ల industrialists నుంచి ఎక్కువ రేటువేసి వసూలుచేయాలని అంటున్నాను. ఈ విషయము మంత్రివర్గము తక్షణము ఆలోచించగోరుతున్నాను. ఏదో తాతముత్తాతలకాలంనుండి. యీ ప్రకారంగా వస్తున్నదని, బ్రిటిషువారి regime లో కూడా యిదేవిధంగావుంది, అప్పటినుంచి యిప్పటివరకూ అదేవిధంగా వస్తున్నదని చెప్పటం మంచిదికాదని అంటున్నాను. Industries, అధికంగా లాభాలుగడించే వారిదగ్గరనుంచి తక్కువ వసూలు, రైతాంగము, పారిశ్రామికుల దగ్గరనుంచి యెక్కువవసూలు ఎందుకు చేస్తున్నారో అర్థము కావడములేదు.

తరువాత యీ రేట్ల విషయమువున్నది. ఈ రేట్లు మార్చవలసిన అగత్యము వున్నది. Industries Minister గారు చెప్పింది యేమిటంటే, schedule of rates మార్చబోతున్నాము, Cabinet తర్వాలోనే decision తీసుకోబోతున్నదని decision తీసుకోగానే rates మార్చుతామని, చెప్పారు. ఆ మార్చినరేట్లను ప్రకటిస్తామనికూడా చెప్పారు. ప్రభుత్వమువారు తప్పకుండా మార్చుతారని ఆశిస్తున్నాను. కాని యీ రేట్లు మార్చుతామని చెబుతున్నప్పుడు, అవి ఏవిధంగా మార్చదలచుకున్నారోగూడా మంత్రిగారు చెప్పలేదు. అందువల్ల యిందులోవున్న disparity యీ రోజున వచ్చిందికాదు. ఇది ఎంతోకాలంగావున్నది. ప్రభుత్వము దీన్నిగురించి శ్రద్ధతీసుకోలేదు. ఇదివరకే ఎందువల్ల చేయలేదు ? అంటే దీనిఅర్థము భాగ్యవంతులను బాగుచేసి, బీదవాళ్ళను, సామాన్యప్రజానీకాన్ని చెడగొట్టడమకేనా ప్రభుత్వవిధానము ? మనకు రాష్ట్రమువచ్చి దాదాపు రెండేళ్లు కావచ్చింది. లోటుబడ్జటు అని అనుకుంటున్నప్పుడు యీమార్పు యిదివరకే ఎందుకుచేయలేదు ? కాబట్టి ప్రభుత్వము త్వరలో

శ్రద్ధతీసుకొని వెంటనే యీరేట్లు మార్చుతారని ఆశిస్తున్నాము. ఈరేట్లు విషయంలో మరి రెండువిషయాలు మాట్లాడి, మరొక subject ను గురించి మాట్లాడ దలచాను. ప్రభుత్వం జారీ చేసిన చూడండి. G.O. ఇందులో ఏమి కనబడుతున్నదంటే maximum 25 unitsకు ఒక్కొక్క unit చార్జి 0-5-0 అని. తరువాత కొన్ని units వరకు 0-4-6, ఆతరువాత మరికొన్ని units వరకూ 0-4-0 యీవిధంగా ఉన్నది. తక్కువ electricity ఉపయోగించేవారివద్దనుంచి ఎక్కువగా వసూలుచేస్తున్నారు. ఎక్కువఖర్చు చేసేవారివద్దనుంచి, తక్కువగా వసూలు చేస్తున్నారు. ఎక్కువ ఉపయోగించే వారివద్దనుంచి, ఎక్కువ వసూలు, అంటే, ఎన్ని units వుపయోగిస్తే, అంత proportionate గా వసూలుచేస్తే, ప్రభుత్వానికి ఎక్కువడబ్బు రావటానికి అవకాశము వుండదా? ప్రభుత్వానికి electricity ఎక్కువగా ఖర్చు కావడము, డబ్బుచూస్తే, అంటే దానికి return తక్కువరావడము కనబడుతున్నది. వ్యవసాయానికి, కార్మికులకు electricity కావాలంటే, లేదు, పవర్ చాలదు అని చెప్పటం కనబడుతున్నది. Industrialists నుంచి వచ్చేడబ్బు పెట్టి, ఎక్కువ power, ఎక్కువ electricity produce చేయించవచ్చునుగదా అందువల్ల electricity మనకు ఎక్కువగాలేనప్పుడు, యీ disparity ని యింత వరకు ప్రభుత్వము ఎందుకు సవరించలేదో, గుర్తించాలి. ఇన్నాళ్లు దీని సంగతి ఎందుకు ఎత్తుకోలేదో నాకు అర్థముకావడము లేదు. కాబట్టి యిది తక్షణము మార్చ వలసిన అవసరమువుందని అంటున్నాను.

ఇక మూడవది Bulk supply విషయము. ఒకటివున్నది అంటే "bulk supply for lights, small motors of 3 H. P. and below, on a combined circuit, on non-domestic purposes" ఇటువంటి వాటికి అన్నిటికీకూడా కలిపి unit 0-3-6 చొప్పున యిస్తున్నారు. ఈవిధంగా యిచ్చిన తరువాత, monthly minimum payment రు. 50-0-0 వుండాలి అని వున్నది. ఇది కాకుండా యింకొక విషయమువున్నది. Supply to industrial purposes spplying to 3 H. P. and above అని వున్నది. తరువాత seasonal loads విషయములో, అంటే "Loads seasonal in character, such as ginning, cotton pressing, Cotton mills etc., there will be monthly minimum" ఇక్కడ వీటికి మాత్రము monthly minimumలేదంటున్నారు. ఈ విధంగా ఎందుకుపెట్టారు? ఇక్కడ మాత్రం యీ monthly minimum ఎందుకు లేకుండా చేశారు? సంవత్సరానికి 18 రూపాయలు

Voting of Demands for grants (Contd.)

Demand XXVII—Electricity

SRI Pillalamarri Venkateswarlu] [29th July 1955

కట్టినట్లయితే వీరికి సరిపోతుంది. అక్కడ monthly minimum ఖచ్చితముగా నెలకు 50 రూపాయలు వుండాలని అన్నారు. ఇలాంటి disparity ఎందువల్లవచ్చింది ? వారికి ఎందువల్ల ప్రత్యేకంగా యీ concession యివ్వవలసివచ్చింది ? ఏదో వారు seasonal గా, మూడు నెలలో, నాలుగు నెలలో, అయిదు నెలలో electricity ఉపయోగించుకుంటారు; సంవత్సరము పొడుగున వుపయోగించుకోరు. Season లోనే కదా వారు ఉపయోగించేది అని అనుకుంటే, అదేవిధంగా రైతాంగానికి మాత్రం ఎందుకు యీ concession, యీ అవకాశము యివ్వకూడదు ? వారుకూడ seasonal గానే కదా electricity వుపయోగిస్తారు. ఇదంతా చూస్తే యీ ప్రభుత్వవిధానంలో రైతాంగానికి లాభించే అవకాశము కనిపించలేదు. అని స్పష్టంగా బోధపడుతున్నది. ఇప్పుడు schedule No. 6 చూడండి. "Supply to agricultural purposes" క్రింద All consumption at Rs 0-1-6 per unit annual minimum guarantee up to 5. H. P, is Rs 175/, above 5 H. P. Rs 250/-" అని ఉన్నది. అంటే వీరికి 5 H. P. వరకూ అయితే minimum సంవత్సరానికి 175 రూపాయలు కట్టాలి. అంతకుపైన అయితే 250 రూపాయలు కట్టాలి. అక్కడ వాటికి 18 రూపాయలు కట్టాలి. ఇదియేమి న్యాయము అంటాను ? అందువల్ల disparity తగ్గించవలసిన అవసరమువున్నది. ఇదేవిధంగా పట్టణాలలో చిన్న చిన్న పిండిమరలు పెట్టుకున్నవారు చాలామంది వున్నారు! వారు సాధారణంగా up to 5 H. P. ఉపయోగిస్తున్నవారు చాలామంది వుంటారు. వీరందరికి కూడా monthly minimum తగ్గించాలని అంటున్నాను. పిండిమరలు 2½ H. P. ల యింజనునే పెట్టించండి. దానికి proportionate గా తగ్గించండి. up to 5. H. P. అని అన్నప్పుడు, వారికి చాలా disadvantageous గా వుంటున్నది, అందువల్ల యీ minimum తప్పకుండా మార్చవలసిన అవసరము వున్నది. ప్రభుత్వము దీన్ని గమనించాలని మనవిచేస్తున్నాను. అందువల్ల యీ disparities ను revise చేసేటప్పుడు disparity యే మాత్రము లేకుండా చూడాలి. Particular గా industrialists కు రేటు చేసేటప్పుడు, agricultural purposes కు ఉపయోగించేవారితో కనీసము సమానంగానైనా, యింకా ఎక్కువగా నేవుండాలని అంటున్నాను. Industrialists అధికలాభాలు సంపాదించేవారు గనుక వారికి agricultural purposes చేసేరేటుకన్నా యింకా ఎక్కువచేసినా పరవాలేదు, వారు భరించగలరు. వ్యవసాయదార్లకు అంతలాభము

వుండదు గనుక తక్కువ వుండాలని అంటున్నాను. విద్యుచ్ఛక్తి commercial crops కు వుపయోగించినప్పుడు జాస్తిగా charge చేయాల్సివున్నది. అంటే లాభము ఎక్కువఅయిన కొద్ది రేట్లు పెంచాలని అంటున్నాను.

తరువాత Municipalities కు electricity ని supply చేస్తున్నప్పుడు unit ఒకటింటికి 0-3-0 వంతున ప్రభుత్వమువారు చార్జీచేస్తున్నారు. House consumption వచ్చేసరికి Municipalities 0-5-0 లేక 0-4-6 వసూలు చేస్తున్నప్పుడు - అవి Local bodies గనుక Public purposes క్రింద వెచ్చిస్తాయి గనుక సరే ఆ సొమ్ము ఏ account క్రిందకు వస్తుంది? మనకు తక్కువ డబ్బు వస్తున్నదని, నష్టమువస్తుందని చెప్పకుండా, ఆ వచ్చేదానిని యీ యొక్కౌంటులో జమకట్టి తరువాత subsidy గా యిస్తే మంచిదిగదా! అప్పుడుమాత్రము ప్రభుత్వము electricity క్రింద కొంత సొమ్మును Municipalities కు subsidy యివ్వటానికి మాకేమి అభ్యంతరము లేదు. కాని దీనిక్రింద exact గా ఎంతవస్తుంది అనే దానిని తేల్చుకోటానికి మాత్రము లెక్కలు వేయవలసిన అవసరమువున్నది. ప్రభుత్వము యీ రేట్లు సరిగా గమనించి తగువిధంగా మార్చుతుందని ఆశిస్తున్నాను.

3 p. m.

ఈ డిపార్టుమెంటు ఎడ్మినిస్ట్రేషనులో చాలా అవకతవకలు వున్నాయి. నరసింగరావుగారు కూడా చెప్పారు. లేబరు యూనియన్నను రికగ్నయిజు చేయాలనేది ఈరోజున ప్రధాన సమస్యగా ఉన్నది. ముఖ్యముగా ప్రావిన్షియల్ ఎంప్లాయర్సు యూనియన్ అనేది వున్నది. కె. యల్. నరసింహము గారు, యం. పి. దానికి అధ్యక్షులు. నరసింహరావుగారు ఉపాధ్యక్షులు. కేవలము పార్టీ అభిప్రాయాలతో, పార్టీ రాజకీయాలతో సంబంధములేకుండా ఈ లేబరు యూనియన్ కార్మికుల యొక్క అభివృద్ధికోసం పాటుపడుతున్నటువంటి యూనియన్. అందువల్ల దీనిని గుర్తించాలని ఎప్పట్నుంచో ఆందోళన జరుగుతున్నది. కరస్పాండెన్సు మాత్రము ఉన్నది. కరస్పాండెన్సు మీద ఇంతవరకు ఫైనలు ఆర్డర్లు ప్యాసుకాలేదు. ఈ సందర్భంలో ఒక విషయము చెప్పవలసిన అవసరము ఉన్నది. ఇండియా మొత్తముమీద చూసుకున్నట్లయితే పోస్టు అండ్ టెలిగ్రాఫ్ యూనియన్లో ఔట్ సైడర్సు వున్నప్పటికికూడా ఆ ప్రమేయములేకుండా దానిని కేంద్రప్రభుత్వము గుర్తించి నడుపుతున్నది. అదేవిధముగా ఆల్ ఇండియా రైల్వే మెన్స్ ఫెడరేషనులో ఔట్ సైడర్సు వున్నారా, లేదా అనే ప్రమేయము లేకుండా దానిని వారు గుర్తించారు, మనముకూడా ఏవో కొన్ని షరతులు పెట్టి

Sri Pillalamarri Venkateswarlu] [29th July 1955

వప్పటికికూడా యన్. జి. ఓ. యూనియనును రికగ్నైజు చేయడము జరిగింది. అలాంటప్పుడు ఇండస్ట్రియల్ లేబర్ వున్నటువంటి యూనియను ఈ ప్రభుత్వము గుర్తించడానికి ఎందువల్ల తటపటాయిస్తున్నదో నాకు బోధపడడములేదు. అందువల్ల ఒకప్పుడు కార్మికనాయకుడుగా వున్నటువంటి మంత్రిగారికి లేబరు యూనియనును ఖచ్చితంగా ఎలాంటి షరతులు లేకుండా గుర్తించాలని మాత్రము మనవి చేస్తున్నాను. ఏదైనా ఒక విషయములో పట్టుదల వచ్చినప్పుడు మంత్రివర్గములోంచి బయటకు పోవడానికికూడా లచ్చన్నగారు వెనుదీయరన్న విషయము నాకు తెలుసు. అదేవిధముగా కార్మికుల విషయములో పట్టుదల చూపాలని నేను మనవిచేస్తున్నాను. అలా చేసినట్లయితే దేశము అంతాకూడా, కార్మికవర్గముకూడా వారి వెనుక వుంటుంది. గిరిగారు బ్యాంకు అవార్డుమీద అభిప్రాయభేదములు వచ్చినప్పుడు కొన్ని విషయాల్లో ఏకీభవిస్తున్నప్పటికి ఏ విధముగా రాజీనామా యిచ్చి బయటకు వచ్చారో, లేబరర్ల విషయములో లచ్చన్నగారుకూడా అంతపట్టుదలతో పనిచేస్తారని నేను పూర్తిగా విశ్వశిస్తున్నాను. ఆ యూనియనువారు ఇచ్చినటువంటి మెమోరాండము మంత్రిగారిదగ్గర ఉన్నది గనుక దానిమీద ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. దాంట్లో రెగ్యులరైజేషన్ ఆఫ్ సర్వీసెస్ అని వున్నది. కొందరు ఏడు సంవత్సరముల నుంచి, పనిచేస్తుంటే వాళ్లను ఇంతవరకు రెగ్యులరైజు చేయలేదు. ఎలక్ట్రిసిటీ మనము ఇంకా డెవలప్ చేయాలని అనుకొంటున్నాము. ఇదేవిధముగా పనిచేస్తూ వుంటారు. వాళ్లకు ఇవ్వవలసిన అన్ని ఫెసిలిటీస్ ఇచ్చి వారిని రెగ్యులరైజు చేయ్యాల్సిన అవసరము ఉన్నది. మామూలుగా ఏ సంజీవరెడ్డిగారో, ఏ గోపాలరెడ్డిగారో చెప్పినటువంటి వాదనను తీసుకువచ్చి లచ్చన్నగారు చెప్పడము ఏమీ బాగాలేదని మాత్రము వారికి నేను తెలియజేస్తున్నాను. తరువాత వేజస్ విషయం వచ్చినప్పుడుకూడాను చాలా డిస్అడ్వాన్ టేజిస్ వున్నాయి. పేమెంటు ఆఫ్ వేజస్ యాక్టుకూడా ఖచ్చితంగా అమలు జరగడములేదు. అవన్నీ కూడా తప్పకుండా అమలు జరుపమని యూనియనువాళ్లు ఆందోళన చేస్తున్నారు. కావలసివుంటే వాళ్ల యూనియనునుసమావేశపరచి మంత్రిగారు యత్నము చేసినట్లయితే వారి కష్టాలన్నీ వారు స్వయముగా తెలుసుకోగలుగుతారని మాత్రము వారికి విన్నవిస్తున్నాను. తరువాత ఓవర్ టైము పనిచేసినప్పుడు ఏమి జరుగుతుం

దంటే వెంటనే పేమెంటు ఆఫ్ వేజస్ యాక్టుప్రకారము డబుల్ రేట్సు ఓవరుటైముకు ఇవ్వాలి. ఓవరుటైము పని చేయించుకుంటారు, పనిచేయించుకున్న దానికి డబ్బు యివ్వరు. తరువాత ఎప్పుడో సెలవుయిచ్చాము పొమ్మని చెబుతున్నారు. ఇది ఫ్యాక్టరీ యాక్టుక్రింద రావలసినది. ఫ్యాక్టరీయాక్టు ఖచ్చితంగా అమలు జరపాల్సిన ప్రభుత్వము ఈ ఫ్యాక్టరీయాక్టును వయలేట్ చేయడము ఏమిమంచి పద్ధతో నాకు బోధపడడములేదు. బహుశ మంత్రిగారు రికార్డులు అన్నీ చూసి వుండరని నేను అనుకుంటున్నాను. ఇవన్నీ చూచి తప్పకుండా ఈ discrepancies తొలగిస్తారని పూర్తిగా విశ్వసిస్తున్నాను.

ఎలక్ట్రిసిటీని అన్నిచోట్లకుకూడా పెంచుతున్నారా అంటే, అన్నిచోట్లకు చేయడములేదు. కొన్నిచోట్లకు వేస్తున్నారు. ముఖ్యముగా వెనుకబడిన ప్రాంతానికి ఎలక్ట్రిసిటీ పెంపుచేయాలని మేముకూడా కోరుతున్నాము. 1944 వ సంవత్సరములో జగ్గయ్యపేటవరకు దీనిని పెంచమని సిఫార్సు ఉంది. జగ్గయ్యపేట వరకు దీనిని పెంచిఉన్నారు. కాని మధ్యన నైజాము ఏరియా కొంత వున్నది. దానితరువాత మునగాల పరగణా వున్నది. దానివిషయము ఎవరూకూడా పట్టించుకొన్నవారు లేకపోయారు. దేవుడుకూడా మరచిపోయాడా అనే భయము కూడా వేస్తున్నది. దానిని మునగాలదాకా వేయాలి. దాంట్లోనుంచి మనలైను తెలంగాణా ప్రాంతంలోనుంచి పోయినాగూడా మనకు నష్టములేదు. వాళ్లు మన వాళ్ళే. మన తెలుగువాళ్ళే కనుక ఆ ప్రాంతంలో నుంచిగూడా మనలైను తీసుకొని పోయి మునగాలవరకు తప్పకుండా పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మంత్రి వర్గమువారు ఇవన్నీ తప్పకుండా పరిశీలన చేస్తామని చెప్పి మాచేత కట్ మోషనులు వుపసంహరించుకునేట్లు చేస్తారని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

THE HON. SRI G. LATCHANNA:—అధ్యక్షా! వ్యవధి తక్కువ వున్నది. ఇవ్వవలసిన భోగట్టా చాలావున్నది. సాధ్యమైనంతవరకు పూర్తిభోగట్టా ఇవ్వడానికి ప్రయత్నము చేస్తాను. ఏదో విడిచిపెట్టానని గౌరవసభ్యులు ఎవరు అభిప్రాయపడకూడదని మనవి చేస్తున్నాను.

శ్రీ వెంకటేశ్వర్లుగారు "గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలెననే పాలసీ అయితే ప్రకటిస్తున్నారుగాని ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అంతా చూస్తే రెండువేల గ్రామాలకు మాత్రమే ఇవ్వగలుగుతామనేది స్పష్టంగాకనిపిస్తున్నది; అట్లాంటి పరిస్థితులలో మనము ఈఆశయము సఫలపరుచుకోగలినవారు అవుతామా" అని వారు ఒక ప్రశ్న వేశారు. దానికి సంబంధించినంతవరకు ఏస్థితినుంచి ప్రారం

భించామనేది మనము ఆలోచించుకొన్నట్లయితే, మనము సాధించుకొన్నది ఇతర రాష్ట్రాలతో పోల్చి చూచుకుంటే అది చెప్పుకోదగ్గ అభివృద్ధి అని తెలుస్తుంది. ఈనాడు సుమారు 400 గ్రామాలకుమాత్రమే విద్యుచ్ఛక్తి సరఫరా అవుతున్నది. ఈ నాలుగువందల గ్రామాలనుంచి 2,400 గ్రామాలవరకు మనము ఎలక్ట్రిసిటీ సరఫరా చేసుకొనే అవకాశం మనము కల్పించుకుంటున్నప్పుడు ఈ అభివృద్ధి వారు గుర్తింపదలచుకోకపోవడం అంత న్యాయము అయినదికాదు అని మనవిచేస్తున్నాను. ఎలక్ట్రిసిటీ అభివృద్ధి విషయములో సభ్యులందరూ ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నదె గాని ఇంకా ఎక్కువచేయాలనే చెబుతున్నారు. కాని అభివృద్ధి బొత్తిగాలేదనికాదు. అభివృద్ధిలేదు అనే విషయాన్ని ఎవరూ అంగీకరించరు. అందుకు నేను వారందరినీ అభినందిస్తున్నాను. ఇకపోతే టారిఫ్ విషయంలో అందరూ ఒకవిషయాన్ని ఇప్పుడు స్పష్టంగా చెప్పారు: "పరిశ్రమల విషయంలో రేటు తగ్గించవలసిన అవసరము లేదు. ఇంకా ఎక్కువచేయుడము అవసరము. ఎక్కువలాభాలు వారు పొందుతున్నారు. అందువల్ల ఇంకా అందరిమీద అదనపన్నులు వేయాలి. ఎక్కువ consumption వున్నప్పుడు దానిమీద తగ్గించేదానికంటే gradation పద్ధతిలో, ఎక్కువ ఆదాయమువచ్చిన అందరిమీద ఎక్కువ income tax వేసినవిధంగానే, ఎక్కువ ఎలక్ట్రిసిటీ వుపయోగించుకొన్న వారిమీద ఎక్కువ రేటువేయండి" అనే సిద్ధాంతాన్ని మన వెంకటేశ్వర్లుగారు తెస్తున్నారు. ఈవిద్యుచ్ఛక్తిరేట్ల నిర్ణయము మనము చేస్తున్నటువంటిది ప్రధాన సూత్రముగ గమనించాలనిమాత్రం మనవిచేస్తున్నాను. ఎలక్ట్రిసిటీ రేట్లను మనము నిర్ణయించడములో లాభం పొందాలనే ఉద్దేశం ఎంతమాత్రం లేదు. ఎలక్ట్రిసిటీ వుత్పత్తికి దానిసరఫరాకు అయినఖర్చును చూచుకొని దానిమీద ఆదాయమువుంటే మరికొంత అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశ్యమే గాని దానిమీద లాభాలు సంపాదిద్దామని కాదని తెలియచేస్తున్నాను. ఈనాడు 25 యూనిట్లకంటే తక్కువ వాడుకొనేవారికి వున్నరేటుకన్న 25 యూనిట్లహెచ్చు వాడుకొనేవారికి నిర్ణయించిన రేటు తగ్గడానికి కారణం డబ్బు వున్నవారికి లాభము చూపించాలని కాదు. ఎక్కువ కన్సమ్షను ఉన్నచోట్ల సప్లయిరేటు తగ్గుతుంది, అక్కడవారికి విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తున్నటువంటి ఖర్చు మొత్తము ప్రభుత్వానికి తగ్గుతుంది, కాబట్టి అక్కడ సరఫరా చేసే రేటుకూడా తగ్గుతుంది. కాని వారికి లాభాలు చూపించాలనే వుద్దేశ్యముమీద కాదు.

మేము చేసినది minimum rate. మామూలుగా ఈ small industries కు agriculturists కు minimum rate వగైరాలు

చేయాలన్నాము. Agriculture కూడా seasonal అయినప్పటికి దానికి minimum rate ఉండుట ఎందువలన, seasonal factory లకు minimum rate లేకపోవుట ఏమిటి అనుకొనవచ్చు. Minimum rate అని నిర్ణయించడములో ప్రధానమైన సూత్రము ఇదె వారికి electricity ఇచ్చిన తరువాత, వారు switch on చేసినా, చేయకపోయిన ఆ service ఇచ్చినందుకు, ఆ connection కు, దాని depreciation కు దాని maintenance కు Government కొంత ఖర్చు తప్పనిసరిగా భరించవలసి వస్తుంది. వారు వినియోగించుకున్నా వినియోగించుకోకపోయిననూ ఆ ఖర్చుతప్పదు. అందువల్ల minimum rate అనేది అవసరమై ఉన్నది. కనుక ప్రభుత్వము ఏదో సామాన్యులమీద నిర్బంధముగా పన్ను విధిస్తున్నారనే ఉద్దేశము పడవద్దు. అట్లు ఉద్దేశపడుటకు వీలులేదు అనికూడా మనవిచేస్తున్నాను. అయితే ఈ seasonal factory ల వారు తప్పనిసరిగా విద్యుచ్ఛక్తి వాడుకచేస్తారు కొబట్టి వేరే minimum అనే question లేదు. ప్రత్యేకముగా ఈ seasonal factories దగ్గరనుంచి మనం వేయదలచుకొన్న minimum rate కంటే 10 ఇంతలు 5 ఇంతలు మనకు రెవిన్యూవస్తూన్నది. Shop అయితేనేమి, చిన్న చిన్న agricultural sets అయితేనేమి వాటిని గురించి tabular forms నేను పరిశీలన చేసినాను. ఈ మధ్య tariff మీద వచ్చిన ఆందోళనవిన్నాను. కొన్ని కొన్నిచోట్ల సర్వీసుపెట్టుకొని కొన్ని కాలములలో ఒకరూపాయి డబ్బులుకూడా చెల్లించని ఘట్టనలుఉన్నవి. అందువల్ల ఈ minimum rate లేకపోతే అటువంటిచోట్ల loss వస్తున్నది. అందువల్ల ఆ service ను maintain చేయుటానికిగాను minimum rate అనునది తేబడిందికాని చిన్నవారిని నిర్బంధించడానికి, బాధించడానికి తేబడలేదని మనవి చేస్తున్నాను. అంతేకాని ఇందులో తారతమ్యములుపెట్టి హెచ్చురేటు తీసుకొనడములేదని మనవి చేస్తున్నాను.

ఇకపోతే, ఏఏ వ్యక్తులకు ఏఏ రకముల పరిశ్రమలకు, అనగా పెద్ద పరిశ్రమలకు, చిన్న పరిశ్రమలకు, వ్యవసాయమునకు మొదలగువాటికి ఇప్పుడు ఉత్పత్తి అవుతున్న electricity లో ఎంతెంత సరఫరా చేస్తున్నాముఅనే వివరములు కొందరు సభ్యులు కోరినారు. కాని అవి ఇప్పుడు ready గా లేవు. అందువల్ల మీకు ఇప్పుడు అందజేయలేకపోతున్నాను. త్వరలోనే ఇవన్నీ పరిశీలిస్తానని మనవి చేస్తున్నాను.

ఇక మన నరసింహారావుగారు అయితేనేమి వెంకటేశ్వర్లుగారు అయితేనేమి services గురించి ప్రసంగించారు.

Voting of Demands for Grants (Contd.)

Demand XXVII—Electricity

Sri G. Latchanna] [29th July 1955

ఈసర్వీసులు విషయము మొట్టమొదటగా ప్రభుత్వదృష్టికి తీసుకురావడము అనధికారులవల్లకాని, ఎవరివల్లగాని, నిన్నమాత్రమే జరిగినదని నిన్న ప్రశ్నలకాలములో చెప్పివున్నాను. ఈవిషయం ఎవరూ చెప్పకముందే Department లో enquiry చేయడము జరిగివున్నది. సభ్యులు ముఖ్యంగా ఒకవిషయం గమనించాలి. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రాలలో ముఖ్యముగా రెండుభాగములున్నవి: Operation అని construction అని. Construction కు సంబంధించిన department యొక్క employment పద్ధతివేరు. Operation కు సంబంధించిన employment పద్ధతి వేరు. Operation అనేది permanent గా ఉంటేది. Operation శాఖలో పనిచేస్తున్నటువంటి వారు ఎంతమంది వున్నారు అని నేను ప్రతి station నుంచి కోరినాను. ఆసమాచారం వచ్చినవెంటనే దానిని పరిశీలించి దాని మీద చర్యతీసుకొనుట జరుగుతుంది. Construction side లో వున్నవాళ్ళను ఎందుకు confirm చేయకూడదు అని అడిగారు. Construction ఈ రోజు కర్నూలులో జరుగుచున్నది. రేపు నంద్యాలలో జరుగుతుంది. Technical people కు సంబంధించినంతవరకు వారు ఒకచోట లేనప్పుడు మరొకచోటనుండి తీసుకురాకతప్పదు. కాని works అన్నీ complete అయిన తరువాత ఏమిచేయడము అనేది ఒకసమస్య. అది పరిశీలనలో ఉన్నది. రెండవది non-skilled labour గురించి ఈ non-skilled labour కు confirmation అనేది సాధ్యముకాని విషయము అని సభ్యులు గుర్తిస్తారని నా మనవి. కర్నూలులో జరుగుచున్న construction కు ఇక్కడ ఉన్నటువంటి unskilled labour కు అవకాశము యివ్వకుండా ఎక్కడనుండో బారువనుంచిగాని సోంపేటనుంచిగాని, ఇక్కడకు దిగుమతిచేస్తాము అంటే అంతకంటే అసభ్యమైనది, అసందర్భమైనది మరొకటి ఉండదని మనవిచేయవలసిన పనిలేదు. ఇప్పుడు దేశములో ఎక్కడకు వెళ్లినా నిరుద్యోగులున్నారు. ఇప్పుడు hostel లో ఉన్న సభ్యులకుకూడా ఈవిషయం తెలుసు. అనేకమంది రోజూ దరఖాస్తులు తీసుకొని వస్తున్నారు. అందువల్ల construction side న లెక్కలువేసి ఇన్నివేలమంది unskilled workers ఉన్నారు అని చెప్పడములో లాభములేదు. ఈ యదార్థాన్ని గుర్తించాలి. కాని చట్టరీత్యా ఈ సర్వీసులలో ఉన్నవాళ్ళకు ఎవరికైనా వారికి కావలసిన సౌకర్యములు తప్పకుండా ఈ ప్రభుత్వము కల్పిస్తుంది. వెంకటేశ్వర్లుగారుఅన్నట్లు ప్రభుత్వమునకు సంబంధించినంతవరకు Departments లో పనిచేస్తున్నటువంటి ఉద్యోగస్థులకుగాని గుమాస్తాలకుగాని, నౌకరులకుగాని, బంట్రో

తులకు గాని ప్రభుత్వమునకు ఉన్నటువంటి శక్తిసామర్థ్యములనుబట్టి సౌకర్యములు కల్పించవలెనని మా ఉద్దేశ్యము. అదేవిధముగా Electricity Deparment లో కూడా ఎవరిని ఉపేక్షించలేదు. ఎవరినికూడా అశ్రద్ధ చేయవలెననే ఉద్దేశ్యము ప్రభుత్వమునకు ఎంతమాత్రములేదు. అందుచేత construction side లో ఉన్న employment కు operation side లో ఉన్న employment కు ఉన్న తేడాను గుర్తించాలని మనవిచేయుచున్నాను.

ప్రధానముగా labour unions యొక్క recognition విషయమై నేను పరిశీలించాను. Recognition విషయాన్ని పరిశీలించి Chief Engineer గారు, Labour Commissioner గారు ఈ Employees Union యొక్క President గారు సమావేశమై ఒక agreement కు వచ్చామని ఆ agreement లోని షరతులు కొన్ని అమలుకాలేదని అన్నారు. Recognition అనే point ను పరిశీలించి సమాధానము చెప్పాలి గాని recognition లేదు లేదు అని బాధపడవలసిన అవసరము ఎందుకు కలుగుచున్నది నాకు అర్థముకావడము లేదు.

నరసింహా అప్పారావుగారు మాట్లాడుతూ వారి తాలూకాకు 1950 లో scheme వేశారని, కాని ఇంతవరకు రాలేదు, కాని సోంపేటకు thermal system వచ్చింది, బారువకు వచ్చింది అని ఊరికే ఆ వేదనపడి చెప్పారని నేను మనవిచేయుచున్నాను. ఇప్పుడు సోంపేట ప్రాంతంలో జరుగుతున్న line construction సోంపేట scheme కాదు, మాచ్ కండ్ electicity scheme అని వారు గుర్తించాలి. Power వచ్చినవెంటనే అది విస్తరింప చేయడానికి గాను మాచ్ కండ్ scheme లోని ఒక main line రేణిగుంటవరకు తీసుకువెళ్ళడానికి estimate sanction చేసుకొని ఇదివరకే సిద్ధముగా నున్నది. అదేవిధముగా ఇచ్ఛాపురంవరకుకూడా మెయిన్ లైన్ తీసుకు వెళ్ళి ready గా ఉంచుకోవడానికి ఏర్పాట్లు జరుగుతున్నది గాని అది local scheme కాదు. ఆవిధముగా దురభిప్రాయపడుట న్యాయము కాదని మనవిచేస్తున్నాను. ఇటీవలనే ప్రభుత్వము దగ్గరకు ఒక స్కీము వచ్చింది. దానిని Finance Department వారు scrutiny చేస్తున్నారు. తరువాత Standing Finance Committee కి వస్తుంది. అయితే వారుకూడా దానిని sanction చేస్తారని నా విశ్వాసము. అది ఒక్క పాలకొండకే కాక, రాజాము, పాంమూరులకుకూడా సంబంధించిన స్కీము. నేను రిపోర్టు చదివాను. దాని వల్ల 12% వరకుకూడా remunaration వస్తుంది. కనుక దానికి Standing

Voting of Demands for Grants (Contd.)

Demand XXVII—Electricity

Sri G. Latchanna] [29th July 1955

Finance Committee ఆమోదం తెల్పుతుందని నా విశ్వాసం. కనుక అప్పారావు గారు ఆవేదనపడవలసిన అవసరములేదు. ఇక మన ఆదోని సభ్యులైతేనేమి, వెంకటేశ్వర్లుగారు అయితేనేమి, రామబ్రహ్మంగారు అయితేనేమి ఈ రేట్లను గురించి చెప్పారు. ఇదివరకులేని నష్టము ఇప్పుడే ఎందుకు రావాలని వారి ప్రశ్న. ఇదివరకు composite Madras State లో ఉన్నప్పుడు అక్కడ చౌకగా ఉత్పత్తిఅయి సరఫరాఅయ్యే స్కీములున్నవి. అవి మద్రాసులోనే ఉన్నవి. పైకారా మొదలగునవి తక్కువ డబ్బుతో ఎక్కువ ఉత్పత్తిచేసి సరఫరాచేసి లాభము సంపాదించుకో గలిగిన electricity projects ఒకచోట ఉండటం బట్టి, నష్టమువస్తున్న ప్రాజెక్టులనష్టమును—ఎక్కువ ఖర్చుతో తక్కువఉత్పత్తి అయ్యేవాటివల్ల వచ్చేనష్టాన్ని—compensate చేస్తున్నదికనుక rates revise చేయవలసిన అవుసరము వెనుకటి మద్రాసురాష్ట్రమునకు లేకపోయింది అనే విషయము గుర్తుకు తెలుస్తున్నాను. అయితే ఇప్పుడు వేసిన rates అటు మద్రాసు రాష్ట్రమునకు ఇటు మైసూరురాష్ట్రమునకు పోల్చిచూస్తే ఇంతఘోరమా అంటారు. అవి pre-war schemes అని సభ్యులు గుర్తించాలి. ఇప్పుడు post-war schemes, భద్రాచలంగాని, ఇంకా దేనినిగాని తీసుకున్ననూ వెనుకటికంటె 10 రెట్లు ఎక్కువఖర్చు అవుచున్నది. అందువల్ల తప్పనిసరిగా ఖర్చు పెరిగినది. Maintenance ఖర్చు పెరుగుచున్నప్పుడు ఆ pre-war rates ను ఎందుకు ఉంచరు అనే వాదన న్యాయమైనవాదనకాదు, సబబైన వాదనకాదు. అయితే ఇప్పుడు చిన్న పరిశ్రమల, రైతాంగముయొక్క ఆందోళన ఎంతవరకు న్యాయమనేది ప్రభుత్వము నిష్పాక్షికంగా పరిశీలనచేస్తున్నది. కొన్ని proposals కూడా సిద్ధము చేసినది. ఆ సందర్భమైన విషయాలన్నీ సభ్యులకు తెలుసునని నా నమ్మకము. వీలైనంతవరకు రేట్లను తగ్గించాలనే proposals పెట్టినాము.

అయితే industries కు ఉండే రేట్లుగురించి చర్చించాలి. 6 industrial companies High Court లో writ file చేసాయి. వేసిన rates ఇప్పటికే అన్యాయంగా ఉన్నాయి, మాకు pre-war contract పద్ధతిలో rates ఉండాలని కొత్త rates రద్దుచేయాలని writ వేశారు. ఇది High Court పరిశీలనలో ఉన్న విషయంకనుక దానినిగురించి చర్చించడం, తర్కించడం న్యాయస్థాన సాంప్రదాయాలకు ధర్మాలకు విరుద్ధమైన విషయం

కాబట్టి ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు. రైతాంగానికి సంబంధించినంతవరకు revised rates cabinet సమావేశంలో చర్చించబడి ప్రకటింపబడుతాయని మనవి చేస్తున్నాను. Pre-war projects rates తో పరిశీలనచేసి, ఎక్కువగా ఉన్నాయని చెప్పడం అన్యాయం, అక్రమం. ఈనాడు ఎక్కడైనా post-war schemes పరిశీలనచేస్తే మనం తక్కువగానే ఉన్నాముకాని ఎక్కువగా లేము. అప్పారావునాయుడుగారు ఒకభావంతో మాట్లాడితే, చెంగలరాయనాయుడుగారు ఆవేదనపడి చిత్తూరుకు సంబంధించినవి 4000 poles సోంపేటలో పెట్టేసారు అన్నారు. సోంపేటలో స్కీములేదు, construction లేదు. ఈ అనుమానం వారికి కలిగి short notice question ఇస్తాము అంటే ఇమ్మన్నాను. మొన్న 15 వతేదీన ఆ question కు సమాధానం ఇచ్చాను. వారు చెప్పినచోట ఉన్న ఒక electric pole కూడా ఎక్కడకుtransfer కాబడలేదని Chief Engineerగారు వ్రాసినారు. వాటిని ఎప్పుడు ఎక్కడవుండగా, ఏ godown లో ఉండగా, ఏరాత్రి ఎవరు ఏ time లలో ఎత్తుకునిపోయారో వివరాలు తెలియచేస్తే open enquiry పెట్టడానికి నాకు ఏమి అభ్యంతరం లేదని చెంగల్రాయనాయుడుగారికి తెలియచేస్తున్నాను. ఇటువంటి బాధ్యతారహితమైన అభూతకల్పనలతో కూడిన ఆరోపణలను ఓపికపట్టి నిజమో అబద్ధమో తెలుసుకుని శాసనసభ్యులు మాట్లాడితే బాగుంటుందని మనవి. దానిని గురించి ఇంకా మాట్లాడడం బాగా ఉండదు. ఏ godown లో 5000 poles ఉంటే 4000 పోయినాయి, ఏరోజున పోయాయి ఆ వివరాలు చెబితే open enquiry conduct చేస్తాను.

Sri N. P.CHENGALRAYA NAIDU :— రావలసినవి రాకుండానే చేశారు అక్కడకు.

THE HON. Sri G. LATCHANNA:—వారు ఉదయం చెప్పినదానికి ఇప్పుడు చెప్పినదానికి తేడా వున్నది. మామూలుపద్ధతిలో తేడాలు ఉంటాయి అంటే చెప్పలేను. ఉదయం 5000 poles వస్తే 4000 ఎత్తుకొనిపోయారని చెప్పారు. కాస్త ఓపికపట్టి నిజం తెలుసుకోవాలని నా ఉద్దేశం. ఎక్కడ జరిగిందో నాకు తెలియదుకాని నందికొండ ప్రాజెక్టుగోడ్డు నిర్మాణం foundations ఏర్పాట్లుకోరకు నాలుగు diesel ఇంజన్లతో power station అత్యవసరమైన పరిస్థితుల్లో ఏర్పాటు చేయాలి. దానికిగాను విశాఖపట్నం నుంచి అక్కడకు మార్చబడినాయిగాని చిత్తూరునుంచి వెళ్లాయి అనుకోడం రాత్రి కలలుకని అనుకుంటున్నారేమో కాని మరొకటికాదు. అలా అనడం భావ్యమైన విమర్శకాదు, సత్యానికిదూరం. ఇటువంటి విమర్శలుచేసేటప్పుడు ఓపిక

పట్టాలని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. కంట్రాక్టర్ల విషయంలో హెచ్చు చేయడం జరిగింది. సెప్టెంబరు, అక్టోబరు నెలలలో ఈ స్కీము తొందరగా complete చేయవలసిందిగా ఈ నెలతాఖీదులు ఇవ్వడం జరిగిందని మనవిచేస్తున్నాను. వెంకటయ్యగారు మార్కాపురం, కంభం స్కీములు సంగతి ఏమైనాయి, ఎందుకు వెనుకబడినాయి, వెనుకబడిన ప్రాంతాల్లోఉన్న గృహపరిశ్రమలను అభివృద్ధి చేస్తామనే పాలసీ మాటలు చెప్పడం, మా చేతుల్లో వున్నది, అనే ధోరణిలో మాట్లాడారు. ఈ స్కీము విషయంలో నేను మనవిచేసేది ఏమిటంటే, మార్కాపురం, కంభం, గిద్దలూరు, ఈ మూడింటికి థర్మల్ పవరు సప్లయిచేయడానికి investigation జరిగింది. ఇది పూర్తిఅయిన supply cost ఎక్కువ అవుతుందనే ఉద్దేశ్యంతో, అక్కడవచ్చే రాబడి తక్కువ అనడంవల్ల, remuneration లేదని, డీసిలు ఇంజన్లద్వారా electricity సప్లైయిచేయడం మంచిదని Chief Engineer గారు అభిప్రాయం ప్రకటించగా దానికి investigation జరిగింది. గిద్దలూరు స్కీముకు ఇటీవలనే రు 9200 లు sanction అయినవి. 40 లక్షలు రూపాయలు విలువగల కంభం మార్కాపురం combined scheme కు preliminary detailed investigation జరుగుతోంది. ప్రభుత్వంవారు సత్వరంగా స్కీము finalise చేసి స్కీము అములులోనికి తెస్తారని మనవిచేస్తున్నాను. చెన్నయ్యగారు రేపల్లెస్కీము గురించి చెప్పారు. అది ప్రభుత్వపరిశీలనలలోనికి వచ్చింది. కొన్ని విషయాలు గురించి further clarification కావలసి ఉండడం చేత Chief Engineer గారికి తెలియచేయబడింది. అక్కడనుంచి వచ్చినతరవాత Standing Finance Committee ముందు ప్రవేశపెట్టబడుతుంది. ఆంతోనిరెడ్డి గారు గ్రామాలకు ఎంతవరకు అభివృద్ధిచేస్తారని అడిగారు. ఇదివరకు చెప్పిన దానిని వారు గమనించాలని కోరుతున్నాను. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో మొత్తం 40 కోట్లు రూపాయిలు electrification క్రింద ఖర్చుచేయడానికి ఒక proposal Planning Commission వారికి పంపిస్తున్నాము. Capital investment, machinery అంతా కలిసిందే ఇది. ఇది గ్రామాలలో స్కీములకు సంబంధించినదే. Rural electrificationకు గాను 11 కోట్ల 11 లక్షల రూపాయలు ఖర్చుచేసి విద్యుచ్ఛక్తి గ్రామీణ ప్రాంతాలకు సప్లయిచేస్తాము. గ్రామీణ ప్రాంతాలకు electricity supply చేయాలనే విషయంలో ప్రభుత్వ పాలసీ ప్రకటించినా ఆచరణలో ఉండదనే భయం అవసరంలేదు. గ్రామీణ ప్రాంతాలపట్ల చెప్పినదానికంటె ఎక్కువగానే శ్రద్ధవహిస్తున్నామని చెబుతున్నాను. మునుస్వామిరెడ్డిగారు తడ గురించి చెప్పారు. దానికి కూడా proposal వచ్చింది. కొన్ని particulars కోసం Chief Engineer గారికి

refer చేయబడింది. వచ్చిన తరువాత పరిశీలన జరుగుతుంది. సుబ్బారెడ్డిగారు 5000 K.W. supply చేయవలసిన sub station పూర్తి capacityకి ఎందుకు work out కాలేదు అన్నారు. 1954 కు పూర్వంవరకువుండే condition ప్రకారం. ఎవరికి supply కావాలనుకుంటారో వారు కొంత capital voluntary గా contribute చేయాలనే principle ను అనుసరించి, నెల్లూరు, కోవూరు ప్రాంతంలో ఉండే ప్రజలు voluntary contribution చేయకపోడం వల్ల full capacity కి improve చేయడానికి వీలులేకపోయింది. 1954 తరువాత ఈపద్ధతు తీసివేయబడింది. full capacity లోనికి improve చేయడానికి investigations జరుగుతున్నాయి, ఇది తొందరలోనే పూర్తి అవుతుందని మనవి చేస్తున్నాను.

3-30 p. m.

సత్యనారాయణ రాజుగారు రెండు ముఖ్యమైన points తీసుకొచ్చారు. వారు చెప్పినదానిలో ప్రత్యేకతవున్నది. గ్రామపార్టీలు కక్షల ననుసరించి ఒక మిల్లు వారికి electricity సరఫరా చేస్తూవుంటే దానికిపోటీగా మరొకమిల్లు పెట్టివుంటే దానికి electricity మంచి రేట్లలు విచారించకుండా యిచ్చినందువల్ల మిల్లు నష్టపడి వ్యాపారముపోతుందనేది వారు తెచ్చిన point. దానిని ఏ విధంగా Electricity Department సరిచేయగలదో వారు ఆలోచించాలి. ఒకరి మిల్లుకు Electrity Department service యిచ్చిన తర్వాత మరొకమిల్లు కట్టుకుంటే వారికి యివ్వకపోతే వారితో మీకు ఏమీ లాలూచీ అనే ప్రశ్న వెంకటేశ్వరులు గారు వేస్తారు. వేయరేమో ఇప్పుడేఅడిగి కనుక్కోవచ్చును. అందువల్ల యీ విధంగా electricity సరఫరా ద్వారా ఒక మిల్లుకు మరొకమిల్లుకు పోటీలేకుండా Electricity Department వారు చేయాలనేది ఆచరణలో సాధ్యముకాని పని. ఒకరికి service యిచ్చినప్పుడు ఆ condition ను fulfil చేస్తామని మరొకరు వచ్చినపుడు వారికివ్వవలసినవిధి యీ Department కు వుంటుంది. కాని వ్యాపారములో పోటీవస్తున్నారేమోనని enquiry చేస్తాము మీరు మాకు పంచాయితీ ముచ్చిలిక వ్రాసివ్వమని అడిగేదానికి యీ Department కు అవకాశముండదు. అందువల్ల ఆ గ్రామములో ఏవైనా పార్టీలు కక్షలువుంటే కలెక్టర్లకు లైసెన్సులు యివ్వడానికి ఎంతవరకు అవకాశముంటుందోగాని Electricity Department మాత్రము service యివ్వవలసిన విషయములో ఆ దృష్టిని పెట్టుకోడానికి అవకాశముండదని ఆ విధంగా దృష్టిని పెట్టుకుంటే తప్పకుండా పక్షపాతముక్రింద వస్తుందని దానికి ప్రజలందరుకూడా దురభిప్రాయపడడానికి అవకాశము ఉంటుందని మాత్రమే నేను మనవిచేస్తున్నాను. తర్వాత రుక్మిణీ దేవమ్మ గారు మాట్లాడినారు.

Voting of Demands for grants (Contd.)

Demand XXVII—Electricity

[29th July 1955

SRI M. SATYANARAYANA RAJU :—అనుమతి చేసినందువల్ల గవర్నమెంటుతో agreement కు రావలసివస్తుంది, Minimum guarantee ని గురించి ఉభయులకు తగిన అంగీకారం వుండదు. అప్పుడు మీకు agreement fulfil చేయడానికి కష్టముగా వుండదా ?

THE HON. SRI G. LATCHANNA :—మాకు guarantee యివ్వ గలిగినవారే యిస్తారు. లేకుండా ఒక మనిషి మరియొక మిల్లువ్యాపారము పడ గొట్టడానికి చేతిలోడబ్బు ఖర్చుపెట్టి మిల్లుకట్టి minimum guarantee కట్టి వాండ్లు నష్టపోయి మరొకరు నష్టపడాలనేందుకు ముందుకువచ్చిన పెద్దమనుష్యులు మనదేశములో వుంటే వారికొక దండము పెట్టాలి. అంతకంటే దానినిగురించి నేను చెప్పలేను. కాని ఆ విధంగా minimum guarantee నేను యిస్తాను, నాకు service యివ్వమంటే యీ Department యిచ్చితీరాలి. లేదు అనడానికి వారికి అవకాశములేదు. అందువల్ల ఇతరత్రా గ్రామాలలో సంప్రదింపుల ద్వారా వ్యవహారము చేయవలసినదే కాని Department ఆ విషయాలను deal చేయడానికి అవకాశములేదు. మరిపోతే రుక్మిణీదేవిగారు మాట్లాడుతూ మడకశిరా scheme ను గురించి చెప్పారు. ఆ scheme investigation పోతున్నది. Chief Engineer గారి report రావలసివుంది. వెంటనే దానినిగురించి చర్య తీసుకుంటామని మాత్రము మనవిచేస్తున్నాను. రామబ్రహ్మంగారు చెప్పిన విషయము నేను ఇదివరకే మనవిచేశాను. ఇకపోతే శ్రీరాములుగారు రేపల్లె, తెనాలి scheme ను గురించి మాట్లాడారు. అది సుమారు 26 లక్షల 75 వేల రూపాయల విలువకలిగిన scheme అప్పుడే అది. Government consideration లో వున్నది. రేపల్లె కొల్లిపర scheme కూడా గవర్నమెంటు consideration లోనే వున్నది. మరి sanctioned schemes ఇంకా తొందరగా పనికాలేదనేది ఒక point గా చెప్పుతున్నారు. పని అశ్రద్ధవల్ల జరగడముకాదు. అక్కడక్కడ కొన్ని పరికరాల supply విషయములో Department supply చేసే పూచీమీదనే contractors వస్తున్నారు కాని వాండ్లు independent గా poles, wires, తెచ్చుకొనేది కాదు. Poles materials అన్నికూడా Department విదేశాలనుంచి అనేక companies నుండి order చేసి, వచ్చింది store చేసి, వాటిని contractors కు supply చేసి, contractors లేనిచోట Department పనిచేసి యీ 1956 సంవత్సరము మార్చిలోగా రు. 6 కోట్ల విలువగల schemes పనిచేయవలసి యున్నది. అవన్ని అమలుకావాలి. అమలు కాకపోతే మన grant కూడా lapse పోతుందేమో అనే ఆందోళనచేత Department రాత్రిం బగళ్ళు దానిని గురించి

కృషిచేస్తున్నది కాని దానిమీద అశ్రద్ధ వున్నదనిమాత్రము ఎవరు అభిప్రాయపడడానికి అవకాశములేదు. విదేశాలనుంచి ఇప్పుడు రెండు ఓడలమీద material load అయి వస్తుందని Department కు information వచ్చినవెంటనే ఇప్పుడు sanction అయిన schemes ను చాలచోట్ల త్వరగా ప్రారంభింపబడుతాయని మాత్రము నేను మనవిచేస్తున్నాను. ఇకపోతే శ్రీ అప్పారావుగారు Kaikalur కు విద్యుచ్ఛక్తి హెచ్చుగా ఇచ్చే ఆలోచన ఏమైన వున్నదా అన్నారు. 6 లక్షల 59 వేల రూపాయల విలువగల scheme Government వారి consideration లో వున్నది. తర్వాత శాంతప్పగారు కళ్యాణదుర్గమునుగురించి మాట్లాడారు. 50 లక్షల విలువ గలిగిన scheme ను గవర్నమెంటిపుడు investigation చేస్తున్నదని దానిని త్వరగా పూర్తిచేయడానికి ప్రయత్నిస్తున్నామని మనవి చేస్తున్నాను. తిరుత్తని, నగిరి ప్రాంతాలలో National Extension Scheme blocks వున్నాయి కాబట్టి అక్కడ చెప్పకుండానే తప్పనిసరిగా వాటికి priority వస్తుంది. అందువల్ల 11 లక్షల 22 వేల రూపాయలు విలువగల schemes final investigation లో వున్నాయి. అవి investigation అయిన వెంటనే దానిని గురించి చర్య తీసుకోవడము జరుగుతుందని నేను మనవిచేస్తున్నాను. ఇప్పటికి కాలాతీతమైంది. మునగాల extension scheme ఇప్పుడు investigation జరుగుతుంది. జగ్గయ్యపేట, నందిగామ schemes ఇప్పుడు sanction అయినవి. 27 లక్షల 77 వేల 5 వందల రూపాయలు విలువగల schemes ఇప్పుడు sanction అయినవి. Construction కూడా ప్రారంభము అయింది. మునగాల extension scheme పరిశీలనలో వున్నదని మాత్రము నేను మనవిచేస్తున్నాను. తిరువూరులో ఒక scheme sanction అయింది. ఇకపోతే ఫిరంగిపురం ప్రణాళిక 9 లక్షల 77 వేల 970 రూపాయల estmated cost తో వున్నది. నరసారావుపేట ఫిరంగిపురము scheme 15-12-1952 వ తేదీన sanction అయింది. ఇందాక నేను చెప్పిన కారణాలవల్ల construction delay అయిందని మాత్రము నేను మనవిచేస్తున్నాను. Material రావడముతోటే పని ప్రారంభిస్తాము. అందువల్ల ఎవరికో priority యిస్తున్నారనడము సత్యము కాదని మనవిచేస్తున్నాను. ఇటువంటి అపోహాలు ఎవరు పడవలసిన అవసరములేదు. అందువల్ల దీనిని గురించి ఏలాంటి అపోహాలు లేకుండా సభ్యులందరుకూడ Cut motions ను withdraw చేసుకొని యీ డిమాండును ఏకగ్రీవముగా ఆమోదించాలని కోరుతూ విరమిస్తున్నాను.

[29th July 1955

SRI P. SUNDARAYYA :—Mr. Speaker, Sir, I beg leave of the House to withdraw the cut motions moved by me and other members of my party. We have decided not to press any cut motion.

All the cut motions were, by leave of the House, withdrawn.

MR. SPEAKER :— The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 1,16,00,100 under Demand XXVII - Electricity."

The motion was carried and the grant was made.

DEMAND XXIV - CIVIL WORKS - WORKS.

THE HON. SRI N. SANJEEVA REDDI :—Mr. Speaker, Sir, on the recommendation of the Governor, I move :

"That the Government be Granted a sum not exceeding Rs. 3,29,96,400 under demand XXIV—Civil Works—Works."

ఈ డిమాండును move చేస్తూ నేను ఎక్కువకాలము తీసికోను. నేనే ఎక్కువకాలము తీసుకుంటే మిగిలిన మిత్రులు యివ్వగలిగిన సలహాలు గాని సూచనలు గాని వినడానికి అవకాశముండదు. కాబట్టి అతిటూకీగా నేను చెప్పుతున్నాను. తర్వాత ప్రత్యుత్తరములో అవసరముంటే మిగిలినకాలాన్ని వినియోగించుకుంటాను. ఈమొత్తాలన్నికూడా ముఖ్యంగా రోడ్లకు, bridges కు buildings కు వినియోగింపబడుతున్నాయి. రోడ్లు, bridges మన రాష్ట్రములో ఎంతో అవసరము. మనరాష్ట్రము చాల పొడుగైన కోస్తాప్రాంతము. అందులో delta area లో రోడ్లువేయడము ఎంతో కష్టము. ఇన్ని నదులు కలిగినటువంటి ఆంధ్రదేశములో రోడ్లువేయడము ఎంతో అవసరమని చెప్పవలసిన అవసరములేదు అనుకుంటాను. ఇది నా మిత్రులకు అందరికి తెలిసిన విషయమే. మనరాష్ట్రములో National Highways క్రింద ఢిల్లీప్రభుత్వమువారి ఖర్చులతో మరమ్మతుచేయబడేరోడ్లు 937 మైళ్లు వున్నాయి. రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన Highways అంటు State Highways 1362 మైళ్లు. Major district roads 4382 మైళ్లు. తర్వాత Other district roads 2799 మైళ్లు. Village roads 8628 మైళ్లు. ఈ రోడ్లన్ని ప్రభుత్వ స్వాధీనములో లేకపోయినా, National Highways కు మాత్రము ఢిల్లీప్రభుత్వమువారు ఖర్చుపెట్టినా లేక village roads జిల్లాబోర్డువారి

29th July 1955] [Sri N. Sanjeeva Reddi

అధ్వర్యము క్రిందవున్నా రాష్ట్రప్రభుత్వమువారు చూచుకోవలసిన రోడ్లుమటుకు చాల హెచ్చు భాగముగా వున్నాయి. దాదాపు ఆరువేల మైళ్లరోడ్లు యీ ప్రభుత్వము మరమ్మతు చేయించడము, వాటిని సరియైన పరిస్థితిలో వుంచడము, తర్వాత క్రొత్త రోడ్లను స్వాధీనము చేసుకోవడము, యీరకంగా జరుగుతూ వుంటుంది.

మామూలుగా జిల్లాబోర్డు రోడ్లనుంచి ప్రభుత్వం కొన్నిరోడ్లను ప్రతి సంవత్సరం స్వాధీనంచేసుకుని State Highways క్రింద వాటి పరిస్థితిని బాగుపరచడం జరుగుతున్నది. కాని ఇప్పుడు రోడ్లపై హెచ్చుడబ్బు ఖర్చు పెట్టలేని పరిస్థితిలో యుండబట్టి ప్రతిసంవత్సరం కొద్దిభాగాన్ని, చాలాకొద్ది భాగాన్నిమాత్రమే మన ప్రభుత్వం స్వాధీనంచేసుకుంటోంది. ఆ కారణాన్నిబట్టి రోడ్లపరిస్థితి అంత తృప్తికరంగాలేదనిమాత్రం నేనే చెప్పవలసియుంటుంది. పూర్వపురోజులలో వేసినరోడ్లపైనపోతూయున్న ప్రయాణీకులసంఖ్య, లారీలు, బస్సులు ఇలాంటివి కొద్దిగా ఉండేది. ఈరోజున అంతకు నాలుగంతలో, ఆరంతలో హెచ్చుగా ప్రయాణీకులు, vehicles అంటే బళ్లు, లారీలు, బస్సులు పోతూఉండినా మనం repair లకుగాను ఖర్చుపెడుతోన్న డబ్బుమాత్రం పెంచలేదు. అదే పద్ధతిలో అదే సిద్ధాంతంలో మైలుకింత అని మనం ఇప్పుడుకూడా ఖర్చుపెడుతున్నాం. రోడ్లకు ఎంతో ఎక్కువగా ఖర్చుపెట్టి హెచ్చుమరమ్మతు చేయవలసి యుండినా, మనము ఖర్చుపెట్టలేని స్థితిలో యున్నాం కాబట్టి రోడ్లపరిస్థితి ఉండవలసినంత తృప్తికరంగామాత్రం లేదు.

ఇంక బిల్డింగుల విషయం. ఈసంవత్సరం మన ముఖ్యపట్టణమైన కర్నూలులో ఎక్కువఖర్చుపెట్టేస్థితిలో లేము గనుక పాతపనులు జరుగుతున్నవి. జరిపించుకుంటూ ఇంకాకొన్ని నెలలపాటు వీక్షించినతరువాత మళ్ళీ చురుగ్గా బిల్డింగుకార్యక్రమానికి పూనుకుంటాం, అని నిశ్చయించుకున్నాం. మొదట ప్రారంభించిన 500 బిల్డింగులూ పూర్తిచేయడమేగాక రెండవదఫా ప్రారంభించిన 500బిల్డింగులూకూడా ఇంకా ఒకటి రెండు రోజులలో పూర్తిఅవుతున్నాయి. ఏవోకొద్ది బిల్డింగులు అనగా నలభైయో, ఏభైయోమాత్రమే పూర్తికావలసియున్నవి. అవిపూర్తి అయి మిగిలిన Department ,లకు వాటిని స్వాధీనంచెయ్యడం తటస్థిస్తుంది. ఇప్పుడు second phase అనగా రెండవ batch of thousand houses కట్టడం వెంటనే ప్రారంభించడం అంత సులభసాధ్యమైన కార్యక్రమంకాదు. డబ్బు కావలసియుండడం ఒకటేగాక ఈ వర్షాకాలంలో క్రొత్తగా పనిప్రారంభించడం సులభమైన పనిగాదు. Assembly hall, hostel మొదలైనవన్నీ ప్రారంభించి ఈ బిల్డింగులూ ప్రారంభించి, ప్రక్కనే వేలకొలది ఖూలీలు కావలసివచ్చిన K. C. Canal పనికూడా

Sri N. Sanjeeva Reddi] [29th July 1955

ప్రారంభించి చెయ్యడం మొదలుపెడితే గడచిన సంవత్సరం ఇక్కడ మన అనుభవాన్నిబట్టి ఏ రకంగా మన పనులకు ఇబ్బంది కలిగిందో చూడడంవల్ల పెద్ద కార్యక్రమాన్ని ఒక్కసారిగా ప్రారంభించడం అంత మంచిదికాదనే ఉద్దేశ్యంతో కొద్దిగా నిరీక్షించడం, నిదానించడం జరిగింది. ఐనప్పటికీ ఈ బిల్డింగు కార్యక్రమంలో చురుకుతనం తగ్గించడమో, బిల్డింగులు కట్టడం మానుకోవడమో జరగదు. ఒకరకంగా వీలైనంత త్వరలోనే మన employees కు కావలసిన second batch of houses తీసుకోడానికి ప్రభుత్వం పూనుకుంటుంది. ఇంక bridges గురించి, అవి దేశానికి ఎంత అవసరమో, అదంతా చెప్పి అనవసరంగా మీ కాలం వృధా పుచ్చడం నా కిష్టంలేదు. ఆంధ్రదేశంలో ఇన్నినదులుఉండినా, కృష్ణ గోదావరి, తుంగభద్ర, పెన్న మొదలైన నదులు, ఇన్నెళ్ళపాటు మనం వాటికి bridges లేకుండానే కాలంజరుపుతున్నాం, ఎట్లా జరిపామో, దేశంపుట్టినప్పటి నుంచీ ఇప్పటివఱకూ కూడా ఆ రకంగానే ఉండినాము. అదృష్టవశాత్తు అఖిలభారత ప్రభుత్వంవారి సహాయంకూడా మనకు లభించడం, ఇప్పుడు కృష్ణానదిపై ఒక bridge కట్టడానికి పూనుకోవడం, తరువాత గోదావరిపైనకూడా bridge కట్టే ప్రయత్నం తుదిఘట్టంలోకి వచ్చి పని త్వరగా ప్రారంభించబడే అవకాశాలు ఏర్పడడం, తుంగభద్రపైనకూడా కర్నూలుదగ్గర bridge కట్టడానికి అఖిలభారత ప్రభుత్వంవారు అంగీకరించి మీరుపంపిన plans అన్నీ పరిశీలనలో యున్నాయని అక్కడ మంత్రిగారు నిన్ననే మనకు తెలియజేయడం, అక్కడ సభ్యులకుకూడా తెలియజేయడం జరిగింది. కడపదగ్గరనున్న పెన్నానదిపైకూడా bridge కట్టడమనే కార్యక్రమానికి కూడా పూనుకున్నాం. పనికూడా ప్రారంభమైంది. ఇప్పుడు పెద్దనదులమీద bridges గురించి చెప్పాను. ఇంకా చిన్నచిన్న నదులపై అక్కడక్కడ, పాలకొండ మొదలైన కొన్నిచోట్ల, bridges కట్టుటకు ప్రయత్నం జరుగుతోంది. పనులుకూడా చురుకుగా సాగిపోతున్నాయి. ఇవన్నీ అత్యవసరమైన కార్యక్రమాలు. ఏ దేశానికైనాసరే రోడ్లూ, బ్రిడ్జీలు, కావలసిన బిల్డింగులు ఇవన్నీకూడా అత్యవసరమైన కార్యక్రమాలు. ఆంధ్రరాష్ట్రములో యున్న ప్రత్యేకత ఏమిటంటే, ఏరాష్ట్ర ప్రభుత్వంకూడా తమ సిబ్బందికి బిల్డింగులిచ్చే ప్రయత్నం చేయలేదు. బిల్డింగులు యివ్వాలనికూడా పూనుకోలేదు. ఆపనికి మన ప్రభుత్వం పూనుకుంది. మనకువచ్చిన ప్రత్యేక పరిస్థితులలో చిన్నపట్టణమైన కర్నూలును మనం ముఖ్యపట్టణంగా నిర్ణయించుకోవడం తత్ఫలితంగా మనప్రభుత్వోద్యోగు లందరూ ఇక్కడకు వచ్చినప్పుడు వారికి వసతులు లేకపోవడం, ఈ ప్రత్యేకమైన పరిస్థితులలో ప్రభుత్వమే వారికి వసతులు ఏర్పాటు చెయ్యాలనే ఉద్దేశ్యంతో

29th July 1955] [Sri N. Sanjeeva Reddi

ఈ బ్రహ్మాండమైన కార్యక్రమానికి పూనుకోవడం జరిగింది. చట్టరీత్యా ప్రభుత్వం వారికి ఇళ్ళు ఇవ్వాలనే బాధ్యత, అగత్యం లేకపోయినా, వారికి వసతి సరిగా ఉంటే తప్ప ప్రభుత్వ కార్యకలాపాలు సక్రమంగా జరగవనే విశ్వాసంతో యీ కార్య క్రమానికి ప్రభుత్వం పూనుకుంది. ప్రభుత్వం ఇక్కడ ఏర్పాటుచేయబడినవెంటనే మదరాసులో అత్యున్నతమైన బంగళాలలో కాపురం చేస్తోండినటువంటి సెక్రటరీలు, లేదా జిల్లాలలో Collector లుగా యుండి పెద్ద పెద్ద రాజభవనాలలాంటి బిల్డింగు లలో యున్నటువంటి I. A. S ఉద్యోగులూ అందరూ యిక్కడకువచ్చి అందరూ సమానంగానే డేరాలలో కాపురం ఉండడం జరిగింది. కొద్దిమంది మాత్రమే ఎక్కడనో వీధులలోయున్నటువంటి చిన్న ఇళ్లు తీసుకొని ఉళ్ళో కాపురంచేస్తున్నారు. ఇప్పటివరకుకూడా I.A.S. Officer లు డేరాలలోనే ఉండినారు. ఈవిషయాన్ని గ్రహించే ప్రభుత్వం వెంటనే building కార్యక్రమానికి పూనుకుంది. బిల్డింగు కార్యక్రమానికి పూనుకోకపోతే బిల్డింగులు తయారుకావన్న విషయం మీ కందరకూ తెలిసినసంగతే. పెద్ద ఉద్యోగస్థులకు బిల్డింగులు కట్టడం ప్రారంభించకుండా చిన్న ఉద్యోగస్థులకు కట్టడంతో ప్రారంభించాము. మొదట A type houses అంటే ప్రత్యేకంగా peons కు మాత్రమే యివ్వబడుతున్నాయి. తరువాత B type houses, lower division గుమాస్తాలకుమాత్రమే ఇవ్వబడుతున్నాయి. తరువాత C type, అనికూడాఉన్నవి. అవి అంత పెద్దవని చెప్పడానికి వీల్లేదు. ఒక type కన్న ఇంకొకదానికి కొద్దిగా moving space ఎక్కువగాఉంటే ఉండవచ్చు. ఈC type quarters Superintendent grade లో యున్న వారికి యివ్వబడు తున్నాయి. ఇక 'D, type అనేవి కొన్ని మాత్రమే కట్ట బడ్డాయి. అవి Assistant Secretaries గా promote ఐనవారికి మాత్రం అంటే వాళ్లుకూడా ఇంతక్రితంవరకు N. G. O లే గనుక వారికిమాత్రం యివ్వబడు తున్నాయి. ఇంక Deputy Secretary లకు ఇళ్లు కట్టడానికి పూనుకోలేదు. ఇకమీదట జరిగే building కార్యక్రమంలో వారికికూడా కొన్ని ఇండ్లు కట్టించా లని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇంక Secretary ల విషయం, ఇతర పెద్దఉద్యో గస్థులు అనగా Departmental Heads విషయం ఈప్రభుత్వం ఇంకాఆలోచించ లేదు. వాటికివెంటనే పూనుకోవడం కష్టమౌతుంది. కాబట్టి ఇతర N. G. O. లకు, Deputy Secretary లకు కావలసిన వసతులు కల్పించడానికిమాత్రమే ప్రభుత్వం ఇప్పటికి ఆలోచిస్తోంది.

ఈ బిల్డింగులు కట్టడంకాని, ఇతర కార్యక్రమం కాని contract కు ఇచ్చేబదులు ప్రభుత్వమే చేస్తే చాలా లాభదాయకంగా ఉంటుందని మిత్రులు సుందరయ్యగారూ, మిగిలిన వారు కొందరు కూడా అభిప్రాయపడుతున్నట్లు

Sri N. Sanjeeva Reddi] [29th July 1955

కొన్ని Cut motions వల్ల నేను తెలుసుకొంటున్నాను. ఆ అభిప్రాయం సరియైనది కాదేమోనని నేననుకుంటున్నాను. ఆంధ్రరాష్ట్రం ఏర్పడక పూర్వం ఇక్కడికి పెద్ద ఉద్యోగస్థులను అనగా Chief Engineer నూ, ఒక senior I. A. S. Officer నూ పంపి ఈ కార్యకలాపాలు త్వరగా చేయించమని వారిని కోరితే అప్పుడు వారు departmental గానే కార్యక్రమాన్నంతా సాగించారు. ఆ సాగించిన కార్య క్రమమంతా త్వర త్వరగా departmental గా చేయవలసి వచ్చినందువల్ల ప్రతి చిన్న విషయానికీ మంచం మొదలు కుర్చీవఱకూ, లేదా డేరాలకు కట్టబోయే pegs వఱకూ, waste paperbaskets వఱకూ చిన్న contractor ల పైన ఆధారపడి చేయవలసివచ్చింది. కాబట్టే అమితంగా డబ్బు ఖర్చు పెట్టబడింది. రెండురూపాయిలు ఖర్చు పెట్టవలసినచోట నాలుగు రూపాయలు ఖర్చు అయింది. విధిలేనిపరిస్థితులలో ప్రభుత్వమే ఈ కార్యక్రమాన్ని సాగించినా, అంటే departmental గానే ఈ కార్యక్రమాన్ని నడిపినా, డిపార్టుమెంటుకు ఈ చిన్నవస్తువులు supply చేయుటకుగాను ఇతర చిన్న contractor ల పైనే ఆధారపడవలసి వచ్చింది. అందుకోసం సాధారణమైన పరిస్థితులలో అయ్యేడబ్బుగాక ఎక్కువడబ్బే ఖర్చయింది. తరువాత contractor ల ద్వారా building లు కట్టించాం. మీరెవరైనా private గా విచారించుకోవచ్చు. ఇక్కడ building contractors హెచ్చులాభాలు గడించలేక పోయారు. ఆ tender లు ఆ rate లు, ఆ estimates ఒకతూరి కాదు నాలుగు పర్యాయాలు Scrutinise చేసి, ఇంకా ఇతరమిత్రుల సలహాపొంది అనుభవజ్ఞులైనటువంటి non-official మిత్రుల సలహా కూడాపొంది rates తగ్గించి, plans మార్చి ఎన్నోరకాలుగా చేయడంవల్ల contractors ఎవ్వరూ ఈ A, B, C, D, Quarters కట్టిన contractors ఘనంగా, హెచ్చుగా సంపాదించారని చెప్పుకోడానికిమాత్రం వీలులేదు. ఈ బిల్డింగులమీద అయ్యేఖర్చుతగ్గించాలనే ఆశతో, ప్రభుత్వమే departmental గా చేసియుంటే మరింత హెచ్చుఖర్చయ్యేదని నా అనుభవంవల్ల నేనిప్పుడు చెబుతున్నాను. Department చేసినంత మాత్రాన్నే అన్ని కార్యక్రమాలూ లాభదాయకంగా ఉంటాయని అనుకోవడంకూడా పొరపాటేమోనని అనుకుంటాను. కాబట్టి ఇది విధిలేనప్పుడు, contractor లు రానప్పుడు, లేదా contractor లు అందరూ ప్రభుత్వానికేదో highrate లో tenders పెట్టడం ఇల్లాంటివి జరిగినప్పుడుమాత్రమే వారికిగుణపాఠం నేర్పడానికిగాను ప్రత్యేకంగా ప్రభుత్వం

field లోకి ఎంటరై departmental గా కార్యక్రమాన్ని సాగించడం జరుగుతుందేకాని ప్రతి చిన్న కార్యక్రమానికీ, ప్రతి Bridge వర్కుకీ, ప్రతిరోడ్డు వర్కుకూ, ప్రతిబిల్డింగువర్కుకూ ప్రభుత్వమే జరిపించడం సాధ్యంకాదు. ప్రభుత్వమే జరిపించడంఅంటే మనEngineerలు జరిపించాలి. ఎక్కడనో శ్రీకాకుళంలో, ఇచ్ఛాపురం తాలూకాలో చదువుకున్న కుర్రవాణ్ణి Assistant Engineer గా post చేసి కృష్ణాజిల్లాలో దివి తాలూకాలో roads వేయించమని అక్కడకెడితే అక్కడున్న కూలీలను సేకరించుకోవడం, వస్తుసామగ్రి సేకరించుకోవడం అక్కడున్న పరిస్థితులను గమనించి అర్థంచేసుకుని కార్యం సాధించడం, ఇదంతా అంత సులభమైన పని కాదు.

ఈ రకంగానే క్రిష్ణాజిల్లాలో ఉన్నటువంటి ఒక ఉద్యోగస్థుని హిందూపురమునకు మార్చినప్పుడు, అక్కడ ఒక bridge కట్టించడానికి కూలీలను సేకరించి ఆ కార్యక్రమం ప్రారంభించాలంటే సాధ్యముకాదు. అక్కడ పరిస్థితులు అతనికి తెలియవు. అప్పుడతను sub-contreators మీద ఆధారపడవలసియున్నది. ఆ sub contractors కు డబ్బు ఉండదు. వాళ్లకు advance ఇవ్వవలసియుంటుంది. Advance తీసుకొన్న తరువాత, ఎన్నిరోజులకు పనిచేస్తారో తెలియదు. Security of money లేదు. Security of work లేదు. ఇలాంటి అవకతవకలు జరగడమే కాకుండా, మనం అనుకొన్న time కు ఆ పని, అది bridge గాని, రోడ్డుగాని, ఏదైనాగాని, స్వాధీనం కాకపోవచ్చు. కాని tenders call for చేసి ఒకరికి contract ఇచ్చినప్పుడు ఆవిధంగాకాదు. Contract ఇచ్చేటప్పుడే ఈపని ఫలానా time లో ఫలానా తేదికి పూర్తిచేయకపోతే ఇంత penality వేస్తామని ముందుగానే చెప్పుతాము. అతను పనిచేయకపోతే ఆవిధంగా penality వేసి అతనికి ఇవ్వవలసిన డబ్బులో తగ్గించుకోవచ్చు. Departmental గా చేయిస్తే, ఆ విధంగా చేయడానికి వీలులేదు. Departmental గా చేసేపని ఆలస్యమైనా, జరగకపోయినా, దానికి కూలీలురాలేదని అది లేదనో ఇది లేదనో ఈ విధమైన కారణాలు చెప్పగలుగుతారు. మన మనుకొన్నట్లు పనిజరుగదు. అయితే contractors కు ఇచ్చేవిషయంలో, అతనికి conditions ఉన్నాయి. అతనికి penality వేసి డబ్బుపట్టుకోడానికి వీలుంటుంది. కాని Department వారే చేసేటప్పుడు చాలా ఇబ్బందులుంటాయి. Departmental గా చేసినంత మాత్రాన డబ్బు మిగులుతుందనే విశ్వాసం నాకులేదు. చాలాసార్లు నష్టంకూడ కలుగుతుంది. కాని ప్రత్యేకమైన పరిస్థితులలో ప్రత్యేకమైన శ్రద్ధతో పట్టుదలగా

Sri N. Sanjeeva Reddi] [29th July 1955

ఈ కార్యక్రమాన్ని ఇన్నిరోజులలో సాధించాలని దీక్షతో అక్కడేకూర్చొని small contractors ను పెట్టి ఆవిధంగా departmental గా చేయడానికి సాధ్యంకావచ్చును. కాని, అంత concentrated attention లో ప్రతి చిన్న కార్యక్రమాన్ని, ప్రతి building ప్రతిబ్రిడ్జి, ప్రతిరోడ్డు, ప్రతి పనిని చేసు కలుగుతామని నేను అనుకోను. ఇప్పుడు Krishna road regulator bridge ఉన్నది. దానికి tenders call for చేశాము. అది కోట్లుఖర్చు అయ్యేటటువంటి పెద్దపని. మనము అనుకొన్నదానికన్న 10 లక్షల రూపాయలు తక్కువకే టెండర్లు వచ్చాయి. భారతదేశంలో చాలా పెద్ద contractors అయినటువంటి గానన్ డంకర్లీవాళ్ళే దీనికి టెండరుఇచ్చారు. దానికి condition పెట్టారు. అందులో ఆపని ఇంతకాలములోపల పూర్తికావలెననే condition ఉన్నది. కాని departmental గా కట్టినటువంటి నెల్లూరుబ్రిడ్జి విషయం చూడండి. దాన్ని కట్టేందుకు 7 ఏళ్లు పట్టింది. ఏడు సంవత్సరాలు, Executive Engineer Superintending engineer, ప్రతి officer అందరు అక్కడే కూర్చొని కాలయాపన చేయడం జరిగింది. దీనివల్ల ఎంతనష్టం వస్తుందో ఆలోచించండి. అసలు అది Dry bridge. అటువంటప్పుడు దాన్ని కట్టడానికి ఇంతమంది Government servants ఏడు సంవత్సరాలు అక్కడ కూర్చొన్నారంటే ఎంతనష్టం వస్తుందో ఆలోచించుకోవచ్చు; కాని తుంగభద్రాబ్రిడ్జి, అట్లాగే కృష్ణమీద కడుతున్న road Regulator bridge చూడండి. నెల్లూరు బ్రిడ్జికంటె, కృష్ణా road regulator bridge చాలా పెద్దది. దాన్ని మూడేళ్లలో పూర్తిచేయాలని అనుకోకపోయినా మూడవవంతు పనిఅప్పుడే first year లోనే పూర్తిఅయింది. మిగిలిన రెండు భాగాలపని 1957వ సంవత్సరం జూన్ ప్రాంతానికి bridge work పూర్తిచేయగలమని ఆశిస్తున్నాము. Delay అవడానికి కారణంలేదనుకొంటాను. అయినా కొంచెము cautious గా చెప్పుచున్నాను. 1957వ సంవత్సరం జూన్ నెల ఆఖరుకు బ్రిడ్జిపైన మనం నడవగలుగుతామనే ఆశతో కార్యక్రమం జరిపిస్తున్నామని చెప్పుచున్నాను. ఈ విధంగా కంట్రాక్టు పద్ధతిద్వారా ఈపని చురుకుగా, జరుగుచున్నది. కనుక ఆయా circumstancesలో ఏ పద్ధతిఅయితే బాగుంటుందో దాన్ని అనుసరించవలసియుంటుంది. నేను మొదటలోనే చెప్పినట్లు ఎక్కడైన ప్రభుత్వానికి నష్టము కలుగుతుందని తోచినప్పుడు, కంట్రాక్టర్లందరు ఒక ring క్రింద form అయి ప్రభుత్వాన్ని మోసముచేయడానికి ఎక్కువ మొత్తానికి టెండర్లు పెట్టుకొంటే, అప్పుడు ప్రభుత్వమే ఆ పని department ద్వారా చేయించడానికి పూనుకొంటుంది. ఉదాహరణకు పార్వతీపురంలో రోడ్డుకు తారు వేయడానికి

tenders call for చేస్తే, అక్కడ contractors ఎవరు తెలిసినవాళ్లు లేక పోగా, East Godavari నుంచి contractors టెండర్లను 50% ఎక్కువగా పెట్టారు. అటువంటప్పుడు, ఆపని contract కు ఇవ్వడానికి ఎట్లావీలుంటుంది? 4, 5, వేలు ప్రభుత్వముచేస్తే అయ్యేపనికి, 50% ఎక్కువ టెండర్లువస్తే, వాటికి surrender కావడంకన్న Departmental గా చేయడం మంచిదని అనుకొని ఆ విధంగాచేసి, ఇంచుమించు estimated rates కే ఆ పని పూర్తిచేసుకొన్నాము. కనుక ఈ విధంగా ఒక set of circumstances ను అనుసరించి ఆ విధంగా పోవడం మంచిదిగాని అన్ని departmental గా చేస్తేమాత్రం చాలా ప్రమాదం ఉన్నది. దానికేమి check ఉండదు. కంట్రాక్టర్లయితే, 10 రూపాయలుపని 12 రూపాయలకిచ్చినా, రెండు:రూపాయలుమాత్రం నష్టంవస్తుంది, కాని ఆ పనే department చేస్తే 9 రూపాయలు అవుతుంది అనడానికి వీలులేదు, 15 రూపాయలు కావచ్చు. అలాంటి యిబ్బందులు కలుగుతాయి, ఇక, వీలైనంతవరకు competitive rates పెట్టి tenders ను పిలుస్తే ఒకరిపైన ఒకరు పోటీపడి ఒకరు 10 per cent less అంటే, ఇంకొకరు 20 per cent less అని ఈ విధంగా tenders వస్తాయి. ఆంధ్రరాష్ట్రం వచ్చినప్పటినుంచి ఒకటే నిశ్చయానికి వచ్చాము. ప్రత్యేక serious కారణాలుంటే తప్ప lowest tenderer కే contract ఇవ్వాలి. దీనిని ఏమాత్రం సంకోచించకుండా అమలు జరపాలి అని Chief Engineer తో చెప్పడం జరిగింది. ఈ principle లో ఏదైనా deviate అయితేనే నా దృష్టికి తీసుకురాండి, లేకపోతే నా దృష్టికి తీసుకురావలసిన అవసరంలేదు అన్నాను. ఈనాడు Krishna road regulator bridge కి టెండర్లు పిలిచినప్పుడు, అది ఎవరికి యిస్తున్నారో నాకు తెలియదు. అదేవిధంగా కడపదగ్గర బ్రిడ్జి కడుతున్నారు. ఆ పని ఎవరికి ఇచ్చింది, నాకు తెలియదు, ఆ tenderers ఎవరో నాకు తెలియదు. unless he is a condemned or such a useless man whereby I can say that by giving to him the State will lose or stand to lose అని మనం చెప్పగలిగితే తప్ప contracts అన్నీకూడ lowest tender కే ఇవ్వాలి అనే principleమీద చేస్తున్నాము. ఒకనాడు ఒకమిత్రుడు నాదగ్గరకు వచ్చి, "ఇతడు local man ఇతని విషయం ఇంకొక ముఖ్యమైన స్నేహితుడు చెప్పాడు, ఇతనికి contract ఇవ్వండి" అని చెప్పాడు. "Be careful, on your own responsibility" అని చెప్పాను. వెంటనే అతడు ఈ principleను జ్ఞాపకం తెచ్చుకొని, మీరు lowest tenderer కే ఇవ్వండి. ఎవ్వరు చెప్పినాసరే

ఈ సిద్ధాంతాన్ని deviate చేయవద్దండి అని చెప్పాడు. ఇంకొక పర్యాయం ఒక senior ఉద్యోగి lowest tenderer ను వదిలి పెట్టి, రాజమండ్రిలో గోదావరి కట్టల విషయమై ఎక్కువరేటు tenderer కు ఇచ్చినప్పుడు అతని explanation రాబట్టి వెంటనే అతనిని మద్రాసుకు revert చేశాను. కనుక contract పద్ధతిలో సాధ్యమైనంతవరకు దుబారా ఖర్చులేకుండా చూస్తున్నాము. P. W. D. అంటె మీకు తెలుసు. అందులో wastage లేకపోలేదు. కాని మీరు అనుకొన్నంతగా లేదు. అందువల్ల ఈ కంట్రాక్టుపద్ధతిని మారిస్తే బాగుపడుతుందనే విషయంలోగాని, లేక department చేస్తే save అవుతుందనే దాంట్లోగాని, నాకు విశ్వాసంలేదు. ఇవన్నీ ఆలోచించి ఏదైనా realistic గా సలహాలు చెప్పితే, అంగీకరిస్తాము. P. W. D. లో ఒక 10 మైళ్ళ రోడ్డువేయడానికి వెయ్యిరూపాయలు ఖర్చవుతున్నప్పుడు అదేడబ్బుతో ఇంకా 2 మైళ్లు ఎక్కువ చేయగలమంటె ఎవరకైనా సంతోషమే. కనుక convince అయ్యేటట్లు realistic గా చెప్పండి. ఇప్పుడు ఈ discussion లో మీకు ఏమీ తేలకుండాఉంటే, తరువాత, ఒక పదిరోజులువిడిచి, నాదగ్గరకు రండి. మీకు తోచిన సలహా ఏదో discuss చేస్తాము. మీరు చెప్పే దాంట్లో basis ఉండి, మీరు చెప్పింది బాగుందని నాకు తోస్తే, let us have a conference with the Chief Engineer and other Departmental Heads. మీరు చెప్పినప్రకారం ఇంకా మనం ఎక్కువ కార్యక్రమం చేసుకోగలిగితే, I am prepared to accept it. If I am convinced I will call for a bigger conference also. కాబట్టి అటువంటి నిర్మాణాత్మకమైన సలహాలు ఉంటే ఇవ్వండి. ఇప్పుడేకాదు, ఎప్పుడైనాసరే, ఏ పనివిషయంలోనైనాసరే అటువంటి సలహాలు యివ్వగలిగిన మిత్రులు ఎవరైనా ఉంటే, వారితో ప్రత్యేకంగా మాట్లాడి నిపుణులైన ఇంజనీర్లనుకూడ అక్కడికి పిలిపించి వారితో pros and cons ఆలోచించి ఆ సలహాలు మంచివైతే, అంగీకరించడానికి సిద్ధంగానే ఉన్నాము.

ఏఏ building కు ఎన్ని వేలరూపాయలు అయినవో ఇంక ఆ details లోకి నేను పోదలచుకోలేదు. అయితే అవన్నీ అవసరంలేదనుకుంటున్నాను. ఈసారి buildings చాలా కొద్దిగా కట్టాము. కర్నూలులో కూడా constructions యిప్పుడు జరిగేవితప్ప ఎక్కువతీసుకోవడము లేదు. ఇప్పుడు జరుగుతున్నవితప్ప కర్నూలులో Legislators' Hostel కట్టుతున్నాము. దీనికి 7,50,000 రూపాయలు శాంక్షను అయింది. గవర్నరుగారి రాజభవనానికి 2,50,000 రూపాయలు శాంక్షనుఅయింది. ఈవిషయము మీకందరికీ తెలుసు. మొన్న డిమాండు వచ్చినప్పుడు మనము అందరము చర్చించి ప్యాసుచేసినదే. తరువాత ఎసంబ్లీహాలుకు

యీ సంవత్సరము, అంటే యీ బడ్జటులో ఖర్చుపెట్టదలచుకున్నది 5,50,000 రూపాయలు. దీనికి estimated amount రు. 10·5 లక్షలు. ఇది నిర్ణయించింది గడచిన ప్రకారం ప్రభుత్వములోనే. కాని అంతా ఒక్కసారి ఖర్చుపెట్టలేమనే ఉద్దేశ్యముతో యీ సంవత్సరానికిమటుకు రు. 5·5 లక్షలు ఖర్చుపెట్టదలచుకున్నాము. తరువాత రు. 10·50 లక్షలు construction of quarters for Government servants కు యీ బడ్జటులో చూపించబడింది. A టైపు quarters కు అంటే servants కుగాను రు. 2·10 లక్షలు అని, B type quarters కు రు.3·75 లక్షలు అని యీమాదిరిగావున్నవి. అంటే యీమొత్తాలకే confine అయి అంతాపూర్తి చేస్తామనికాదు. ఇంకా ఏమైనా A. type quarters గాని, B. type quarters గాని. C. type quarters గాని, అక్టోబరులోపల ప్రారంభించి మార్చి లోపుగా యింకా ఎక్కువగా కట్టగలిగితే, supplementary demand మీవద్దకు తెచ్చిపెట్టుతాముగదా! వీటికిబదులు, అవి కట్టగూడదా అని సుందరయ్యగారు అంటారు, నాకుతెలుసు. ఇవికట్టితే అవి కట్టగూడదని ఎక్కడైనా వున్నదా? Legislators' Hostel కట్టితే, మిగిలినవి యేవి కట్టకూడదని ఎక్కడైనా వున్నదా? ఇవీ కట్టవచ్చు. అవీ కట్టవచ్చు. లేదా యివి తగ్గిస్తేనూత్రం, అవి ఎక్కువగా కట్టగలుగుతాము అనుకునేదానికి వీలులేదు. ఇదికూడ వుండవచ్చు. ఇవీ అవసరమే. నిజానికి opening ceremony రోజున యిక్కడ ఎంతమందిసభ్యులు విమర్శించారు? ఏమని? ఇక్కడ వుండటానికి తావులేదు. Flushouts లేవు. Decent living కు possibility లేదు. Hostel లో bath rooms లేవు. మంచము లేదు, గాలిలేదు, ఒక్కొక్కటి జానెడు రూమ్సుగావున్నవి. ఇందులో యిద్దరిద్దరు వుంటున్నారు. వారు వాళ్లయిళ్లలో ఏవిధంగా నివసిస్తున్నదిన్నీ నాకు తెలుసు. అలాంటి భవనాలలో ఉంటున్న మీరందరువచ్చి యిక్కడ యిటువంటి యిబ్బందులుపడుతున్నారని, నాకు తెలుసును. కాకపోతే మన కమ్యూనిస్టుసభ్యులు నవ్వితే నవ్వవచ్చుగాని, చాలామంది సభ్యులు యిక్కడవున్నవారు పెద్దపెద్ద భవనాలలో వుంటూన్నవారే. ఈవిధంగా నవ్వినవారికి యీమాత్రపుగదులు వున్నాయో లేవో నాకుతెలియదుకాని, చాలామంది మాత్రము మంచి యిళ్లల్లో వుంటూన్నవారే. నేను అందుకనే హాస్టలుకు రావడము మానుకున్నాను. వస్తే యీ యిబ్బందులు అన్నీ వాళ్లు చెబుతారు. నేను చూడవలసివస్తుంది. వస్తే ఏదో చెబుతారు. ఇక్కడ ఏదో కావలసివున్నదని అంటారు. ఇక్కడ lavatory లేదంటారు. Flushout అయినా కట్టించలేని ప్రభుత్వము, యిది యేమి ప్రభుత్వము అని అంటారు. ఇవన్నిటికి సమాధానము చెప్పవలసివస్తుందని, నేను హాస్టలుకు రావడము మానుకున్నాను. ఈ ఎలక్షనులు అయినతర్వ

వాత మరీ అధ్వాన్నముగా వున్నది. మెంబర్లసంఖ్య ఎక్కువ అయింది. హెచ్చు అయినా అదేపరిస్థితులుంటున్నవి. కాబట్టి ప్రతి మెంబరుకుగాను minimum needs, అంటే ఒకరూము, ఒక bath room, ఒక lavatory యిటువంటివి కలిగిన చిన్నవసతి ఏర్పాటుచేయాలన్న వుద్దేశ్యమేగాని, ప్రతివారికి ఒక పెద్ద భవనము యిక్కడనే కట్టిస్తామనిగాని, శాశ్వతంగా మేము యిక్కడ మంత్రులుగాను, మీరంత మెంబర్లుగాను యిక్కడవుండి సౌఖ్యపడటానికి యిక్కడనే యిళ్లు కట్టించడానికని కాదు. అంటే మనమందరము యిక్కడ శాశ్వతముగా వుండబోతామా? కాదు. Buildings మాత్రము వుంటాయి. అవి అన్నీగూడా గవర్నమెంటు property గావుంటాయి. ఎప్పుడైన ఏ legislator అయినా వచ్చినా ఆ building వుపయోగించుకోవచ్చు. కాబట్టి యీ ఖర్చు అంతా ఒక పెద్దఖర్చు కాదు.

ఇక ఎసెంబ్లీహాలువిషయము వున్నది. మన ఎసెంబ్లీ మెంబర్లు యిక్కడికి వచ్చినరోజునే ఎంతో విమర్శించారుగదా! ఏమనిఅంటే ఇదేమిహాలు? ఈకుర్చీలు యేమిటి? ఇంతకన్న మంచి భవనము కట్టించరాదా? యిక్కడికివచ్చి దాదాపు రెండేళ్లు అయిందే, ఇంకా యిదేబిల్డింగా? మనకు సభ్యులసంఖ్య పెరిగినప్పుడల్లా యీబిల్డింగు యింకా వాడిగించడమేనా? వేరేఒకబిల్డింగు కట్టించగూడదా? అని వుపన్యాసాలు యిచ్చారు. నిజమే కాబోలు, మెంబర్లు అందరూ యీ విధంగా అంటున్నారే, అని, వెంటనే Chief Engineer ను పిలిపించి, ప్లాను తయారు చేయించి, అంతా approval stage కి తీసుకుని వచ్చేసరికి యింతలోపల ఎందుకు యీ ఎసెంబ్లీ భవనము అనే ప్రశ్నలు వేస్తున్నారు. కాని యీ కార్యక్రమాన్ని మాత్రము చేయదలచుకున్నాము. ఈ ఎసెంబ్లీహాలును కట్టటము నిశ్చయముమే రు. 10.5 లక్షలు ప్రకారం ప్రభుత్వం శాంక్షను చేసింది. దీనికి Architect ను హైదరాబాదునుంచి, contract basis మీద రమ్మని పిలిచాము. అయితే ఆయన మనము అనుకున్న దానికిబదులు వేరేగా దాని shape కొద్దిగా మార్చాడు. ఇప్పుడు కట్టుతున్న హాస్టలుకు ఎదురుగా కట్టుతున్నారు. రెంటికి మధ్యా హంట్రీనని. అంతా కట్టినతరువాత చూస్తే ఒక beauty spot గా కనబడుతుంది. That must be a beauty spot not merely for legislators but for the whole town people to go there ఇంకను రెండుప్రక్కల park చేసి, lawns చేసి, K. C. కెనాల్ నుంచి కొంత నీరు అక్కడ నిలిచేటట్టుగా ఏర్పాటుచేస్తే, ఒక beautiful spotగా వుంటుంది. Townsman వచ్చి అక్కడ విశ్రాంతి తీసుకోటానికి వీలవుతుంది. కనుక ఇప్పుడు యీ Architect యిదివరకు plan కన్నా, యింకా కొంత

మార్పు చేశాడు. రూమ్సు మార్చలేదు గాని యింకా యీ place కు కొంత beauty వచ్చేటట్లుగా ప్లాను మార్చాము. అందువల్ల మరొక రెండులక్షలు ఎక్కువ అవుతుందే గాని అంతకన్న ఎక్కువ కాదని అనుకుంటాను. ఏదో కొద్దిగానో ఖర్చు పెట్టండి, యీ 50లక్షలకన్న ఎక్కువ ఖర్చు పెట్టవద్దు అంటే అట్లానే చేస్తాము. ఏదో రెండు కుర్చీలు, నాలుగు గోడలు వుండేటట్టు గాచాలు, కట్టించమంటే, అట్లాగే చేస్తాము. కాని కొంచెము యెక్కువగా ఖర్చుచేసి, కొంచెము artisticగా వుంటే బాగావుంటుంది. ఇప్పుడు ఇక్కడ కర్నూలులో ఎవరైనా పెద్దలువస్తే, కూర్చోటానికి చోటు కూడా లేదు. హాలు కట్టించుకునేటప్పుడు కొంచెము artistic గా కట్టించుకుంటే ఎవరైనా చూడడానికైనా బాగావుందని అనిపించుకోవాలి. అందువల్లనే Architect చెప్పినట్లుగా plans, estimates మార్చాము. ఇంతేకాదు. కుర్చీలకు నాలుగు లక్షలు అవుతుంది, సోఫాలకు నాలుగు లక్షలు అవుతుంది. మైక్రోఫోనులకు నాలుగు లక్షలు అవుతుంది. అయితే అవుతుంది. మైక్రోఫోను లేకుండా ఎవరైనా ఎసెంబ్లీహాలు కట్టించుకుంటారా ? కుర్చీలు లేకుండా ఎసెంబ్లీ హాలు వుంటుందా ? ఇవన్నీ అవుతాయి అంటే అవుతాయి. ఎవరైనా పెళ్లిచేసు కుంటే, భార్య, పిల్లలు, సంసారము మళ్లీ, వీరందరికి పోషణ, యివన్ని వస్తాయి. ఎసెంబ్లీ అని పెట్టుకుంటె, అవసరమైనవి దానివెంట వుంటూనే వుంటాయి. అందులో ఏమి పెద్దగా పెట్టుతున్నాము ? మైసూరు రాష్ట్రి ఎసెంబ్లీహాలు పోయిచూడండి. అది మనకన్న పెద్దరాష్ట్రిము కాదు. అదికూడా బి. స్టేటే. అక్కడి హాలు ఎట్లా వున్నదో! మనకన్న ఆస్టేటుకు ఆదాయము ఎక్కువ రాదు. ఒక చిన్న B. State లో చేరినదే. అక్కడ ఒక్క ఎసెంబ్లీహాలుకు ఒక కోటి ఇరవైలక్షలు ఖర్చుపెట్టు తున్నారు. మీరు దయచేసి ఒక్కసారి పోయిచూడండి. ఢిల్లీపార్లమెంటుతో పోటీగా కట్టుతున్నారు. ఇంతా చూస్తే అది B. State మాత్రమే. మనము యిక్కడ 12 లక్షలు వరకే ఖర్చు పెట్టుతూ వుంటే, యిది ఎక్కువ అని భావించవద్దు. మీరు యిచ్చిన cut motions ను చూచే, నేను సమాధానము చెప్పవలసి వుంటుందనే భావముతో, మిమ్ములను ఒప్పించగలను అనే ఆశతో ముందు గానే యివన్ని చెబుతున్నాను. కాని మిమ్ముల నందరిని ముందుగనే convince చేయగలను అనే ఆశతో ముందుగానే చెప్పితే, ఎక్కువ చర్చ చేయవలసిన అవసరము వుండదనే వుద్దేశ్యముతో ముందుగా చెబు తున్నాను. అందులో యీ డిమాండుకు యిచ్చింది రెండు గంటలే గనుక మనకు యింకా 1 గంట 20 నిమిషాలు వున్నది. కాబట్టి మీరందరు చర్చించండి. సలహాలు యివ్వండి. కాని cut motions అన్నీ ఉపసంహరించుకొని యీ డిమాండును ఫీక

Voting of Demands for grants (Contd.)

Demand XXIV—Civil Works

Sri N. Sanjeeva Reddi] [29th July 1955

క్రీవంగా ప్యాసు చేయమని, Speaker గారి ద్వారా ప్రార్థిస్తూ యీ డిమాండును ప్రతిపాదిస్తున్నాను.

MR. SPEAKER :—Motion moved :

"That the Government be granted a sum not exceeding Rs. 3.29,96,400 under Demand XXIV—Civil Works—Works."

SRI P. SUNDARAYYA :—Sir, I move :

To reduce the allotment of Rs. 3,29,96,400 for Civil Work—Works by Rs. ... 100

(రోడ్లు భవనాలు, ఎక్కువభాగము డిపార్టుమెంటే స్వయంగా నిర్మించడానికి బదులు, కంట్రాక్టర్ల ద్వారా చేయించి, ప్రభుత్వధనాన్ని దుర్వినియోగపరుస్తున్నందులకు.)

SRI P. SUNDARAYYA :—Sir, I move :

To reduce the allotment of Rs. 3,29,96,400 for Civil Works—Works by Rs. ... 100

(ప్రభుత్వ ఉద్యోగస్థులకు కావలసిన చిన్న ఇండ్లకు బదులు రాజభవనాలు, శాసనసభా సభ్యులహాస్టలు, హాలులు ముందుగా ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టి కట్టిస్తూ ఉంది కాన)

SRI. VAVILALA GOPALAKRISHNAYYA :—Sir. Imove :

To reduce the allotment of Rs. 3,29,96,400 for Civil Works—Works by Rs. ... 100

(సత్తెనపల్లి-అమరావతి, సత్తెనపల్లి,-అచ్చమ్మపేటరోడ్లను హైవేస్‌లో చేర్చవలెనని.)

SRI M. SATYANARAYANA RAJU :—Sir, I move :

To reduce the allotment of Rs. 3,29,96,400 for Civil Works—Works by Rs. ... 100

(To point out the negligence of this Government in developing the road communications in Srikakulam District, particularly in Cheepurapalli taluk).

MR. SPEAKER :—The main Demand as well as the cut motions are now before the House.

Now, we have only one hour twenty five minutes and the Hon. Minister may require half-an-hour for reply. As the Hon. Deputy Chief Minister wants to go at 5-30, I will have to put the question to the vote of the House precisely at 5-25 P.M. By that time the discussion must close.

SRI G. JAGANADHA RAJU :—అధ్యక్షా, మన Deputy Chief Minister గారు ప్రాంతీయ అభిమానంతో మాట్లాడవద్దు, చర్చచేయవద్దు అని అనేక సార్లుగా చెప్పుతున్నారు. దాని విషయములో నేను చెప్పేది యేమిటంటే, సభ్యులను సంబంధించినంతవరకు, సభ్యులు ప్రాంతీయ అభిమానంతో మాట్లాడకుండా వీలులేదు. నేను భీమునిపట్నం constituency నుంచి ఎన్నిక అయ్యాను కాబట్టి నేను ఆ constituency ని గురించి చెప్పవలసిందేకాని, కడమ constituency విషయము నేను చెప్పవలసిన అవకాశము లేదు. అవసరమూ లేదు. నావద్దనుంచి expect చేయటానికికూడా వీలులేదు. Members కు ప్రాంతీయాభిమానము వుండడము జరూరే.

THE HON. SRI N. SANJEEVA REDDI :—వారు అట్లా చెప్పితే, అది ప్రాంతీయాభిమానము కావేకాదు. చెప్పవలసిందే వారు.

SRI G. JAGANADHA RAJU :—ఈ విధంగా disturb చేస్తే యిది కుదరనే కుదరదు. నేను చెప్పేదాన్ని disturb చేయకుండా కొంతవరకు వినండి. కాబట్టి యిప్పుడు మెంబర్లకు ప్రాంతీయాభిమానంవుంటే తప్పులేదుగాని, మంత్రుల దగ్గరవుంటే తప్పు. ఇది దానికి సంబంధించిన position. కాబట్టి యీ విషయము మనస్సులో వుంచుకొని, కేవలం యీ రోజున ప్రాంతీయ అభిమానంతోనే నేను మాట్లాడుతున్నాను. దీనిలో సందేహము ఏ మాత్రము లేదు. మొట్ట

Voting of Demands for Grants (Contd.)

Demand XXIV—Civil Works

Sri G. Jaganadha Raju] [29th July 1955

కొందటి విషయము యేమిటంటే, యీ "Civil Works"లో "orginal works-buildings" క్రింద 21,36,300 రూపాయలు బడ్జెటులో provide చేశారు. దీనిలో మా విశాఖపట్టణమునకు ఎంత provide చేశారో చెప్పమని అడుగుతున్నాను. ఇందులో మూడు అయిటము లున్నవి. అందులో మొదటిది, గవర్నరు గారి బంగళాకు 43,000 రూపాయలు అని చెప్పారు. ఈ అయిటము వాస్తవముగా charged item క్రిందకు వస్తుంది. దీన్ని charged item గా యివ్వవలసిందే కాని, వరొక item గా యివ్వటానికి వీలులేదు. కాని charged-item తప్పించుటానికి కాకుండా Circuit House కడతాము అని చెప్పారు. అందువల్ల అది charged item కాకుండా తప్పించివేశారు. కాని అది న్యాయముగా districts యొక్క అవసరములకుగాను ఖర్చుపెట్టింది కాదు. గవర్నరు గారికోసము తయారుచేశారు. కాని అక్కడ డిస్ట్రిక్టులో అంత పెద్ద building అవసరము లేదు. ఈ circuit house కొరకు అంత డబ్బు ఖర్చు చేయుడ మెందుకు ? ఇదివరకే దానికి 43 వేలుఖర్చు చేశారు. దీన్ని కూడ చేర్చితే మొత్తము 1 లక్ష 66 వేల రూపాయలు దాని కోసము ఖర్చుచేశారు. కాని ఆ ఒక్క భవనంకోసము యింత పెద్ద మొత్తమును ఖర్చు చేయనవసరము లేదు. న్యాయము కాదుకూడా. అది గవర్నరుగారికోసం charged item క్రింద చేశారు కాబట్టి అందుకు మనము మాట్లాడటానికి వీలులేదు. కాబట్టి యీ సొమ్ము మినహాయించి, యింకా ఎంత సొమ్ము మా జిల్లాకు కేటాయిస్తున్నారో ఆలోచించండి. రెండు item లు మాత్రం provide చేశారు. పోలవరందగ్గర temporary sheds కట్టడానికి రు. 4,000లు. కేటాయించారు. వాల్తేరులో ఒక పిచ్చిఆస్పత్రివున్నది. అది ఒక్క వాల్తేరుకే కాక అందరికికూడా వుపయోగపడుతుంది. దానికి రు. 2000 లు provide చేశారు. మొత్తము రు. 21,36,000 లలో విశాఖపట్టణం జిల్లాకు provide చేసింది రు. 7,000 లు మాత్రమే. విశాఖపట్టణములో building కు necessity లేదేమో! దానికి ఎట్లా provide చేశారు. అనేదానికి ఒక ఉదాహరణచెబుతాను. మొట్టమొదట జిల్లాజడ్జీగారి బంగాళాను తీసుకొని గవర్నరుగారికి hand over చేశారు. ఆయనకొరకు ఆ బంగళాను కొన్నిమార్పులు చేశారు. జిల్లాజడ్జి అద్దె ఇంట్లోవుంటున్నారు. Judiciary ని saperate చేసిన తరువాత First Class Magistrate గారికిగాని, Stationery Sub Magistrate కు గాని

ఒక్క building కూడాలేదు. కాపురము వుండుటకు కాదు. కోర్టులకేలేవు. అద్దెఇండ్లలో వుంటున్నారు. ఈ rented houses లో offices ను hold చేసినట్లయితే obligations arise అవుతవి. ఆ obligation judiciary కి మనము ఇవ్వడము న్యాయముకాదు. Judiciary త్వరగా buildings provide చేయడము న్యాయము. మొన్న ఈ కర్నూలులోని buildings గురించి చెప్పాను. మళ్ళీ వాటినిగురించి చెప్పదలచుకోలేదు. నా duty ని నేను చేశాను. Servants కోసం buildings చెప్పిన అవలేదు. రెండు Item ల గురించి నేను చెప్పాను. ఒకటిహాస్టలు, రెండు అసెంబ్లీహాలు. హాస్టలుకుకూడా నేను ఎప్పుడూ press చేయడములేదు; అది చాలావరకు advance అయిపోయింది. Building ను Construct చేస్తున్నారు. ఈ stage లో మానేయమనడము సబబుకాదు. ఇప్పుడువున్న building అసెంబ్లీవారికి సరిపోయింది. ఇది temporary అన్నారు కాబట్టి, ఇప్పుడు క్రొత్తహాలు నిర్మాణము మానేయవచ్చును. మైసూరులో first class అయిన బిల్డింగు కట్టించారు, ఢిల్లీలో అంతకంటే first class అయి నది వున్నది. ఈ first class లను గురించి మనకు అవసరములేదు. ఇది temporary capital కాబట్టి దానికితగినట్లుగా building construct చేయాలి. ఫజల్ అలీకమిటీ రిపోర్టు సెప్టెంబరులోనో, అక్టోబరులోనో వస్తుంది కాబట్టి ఈ నాలుగు మాసములు మనము ఈ హాలు నే వుపయోగించుకుంటే, తరువాత ఆ నివేదిక ప్రకారం క్రొత్తహాలు కావాలో అవసరములేదో నిర్ణయించుకోవచ్చు కాబట్టి త్వొందరపడక కొంతకాలం ఆగవలసిందిగా మంత్రిగారికేకాదు మెంబర్లు అందరికి మనవిచేస్తున్నాను. Communications క్రింద రు. 15,20,600 లు provide చేశారు. దానిలో విశాఖపట్టణంజిల్లా కొఱకు ఒక దమ్మిడీకూడాలేదు. Repairs to communications క్రింద రు. 1,14,40,000 లు provide చేశారు. దీని తాలూకు details మనకు తెలియవు. వారి చిత్తము. ఒకజిల్లాలో 70 వేలు కావచ్చు, లేదా ఇంకొక జిల్లాలో 10 వేలు కావచ్చు. Details మన దగ్గరలేవు. కాబట్టి వాటిని గురించి అట్టే మాట్లాడానికి వీలులేదు. విశాఖపట్టణంజిల్లాలో రోడ్లు చాలా bad గా వుంటాయి. War time లో Military అక్కడ వుండేది. కాబట్టి చాలాచోట్ల roads construct చేశారు. District Board వాటి జోలికివెళ్ళదు. Government కూడా వాటిజోలికి వెళ్లడము మానేశారు. ఆ roads ప్రయాణానికి చాలా inconvenient గా వున్నాయి. అందుచేత

provisions విశాఖపట్టణమునకు ఎక్కువగా వేసుకోవడం అవసరము. Construction గురించి ఒక చిన్నవిషయము చెబుతాను. ఇక్కడనుంచి గుత్తికి ఒక రోడ్డువున్నది. దానిని National highway గా declare చేశారని విన్నాను. దానిలో అనుమానములేదు. దానిని నేను కళ్లారా చూశాను. రెండుప్రక్కల మెటలువేసి ఆ మెటలుమీద రాళ్లువేసి ఆ రోడ్డుపక్క రోడ్డుగా చేశారు. అందువల్ల అది Loose soil అయిక్రుంగిపోతోంది. దానికి 2 అంగుళాలో; 3 అంగుళాలో గ్రావెల్ provide చేయడం మామూలు. ఇక్కడ traffic లేదు. ఈ కొననుంచి ఆ కొనకు నేనువెళ్ళితే 30, 40, బండ్లు కనిపించవు. అంతా ఇరుకుగా వుంటుంది. దానికి తారురోడ్డువేస్తే బాగుంటుంది. అది మనసొమ్ము ఏమీకాదు. Centre సొమ్ముకదా? అది అంతా బాగుగా use చేయమని చెబుతున్నాను. అది నాకూ తెలుసు.

THE HON. SRI N. SANJEEVA REDDI:—పాపము simple things అయినా తెలియకపోవడము చాలా పొరపాటు. Government of India వారికి రోడ్లు ఎంత పొడవు, ఎంత వెడల్పు వుండాలో తెలుసు. దానికితగ్గట్లే డబ్బు ఇస్తారు. వేరే ఖర్చుపెట్టుకుంటామంటే వారు ఒప్పుకోరు.

MR. SPEAKER:—It is grant by the Government of India.

SRI G. JAGANNADHA RAJU:—అది Government of India సొమ్ము అయినాకూడ ఇష్టము వచ్చినట్లు ఖర్చుపెట్టుకోమని వున్నదా ఏమిటి? Development schemes కొన్నిటికి ఇస్తారు. విశాఖపట్టణముజిల్లాకు మూడు item లు ఇచ్చారు. వాటికి రు. 2,00,000 లు, 2,04,000, 1,19,000 లు ఇచ్చారు. Caltex కంపెనీ రావడముచేతను, harbour లో aditional berth arrange చేయడముకోసము, అసలు వున్నటువంటిరోడ్డు remove చేసి కొత్తరోడ్డు వేస్తున్నారు. ఆసందర్భంలో ఈ సొమ్ము కేటాయించారు. అది హార్బరుకొఱకు చేస్తున్నదిగాని విశాఖపట్టణంకొఱకు చేస్తున్నది కాదు.

MR. SPEAKER:—Time is over.

SRI G. JAGANNADHA RAJU :— I will finish in three minutes.

MR. SPEAKER :—The hon. Member had already seven minutes.

SRI G. JAGANNADHA RAJU :—మేజరు జిల్లారోడ్లమీదను కొంత ఖర్చుపెట్టుతున్నారు. మూడు సంవత్సరములనుంచి amount provide చేస్తున్నారుతప్ప వర్కు లేదు. మద్రాసులో మనము అందరము కలసివున్నప్పుడు అక్కడ అసలు estimate తయారు అయ్యేదికాదు. Estimates తయారు అయితే స్కీము sanction అయ్యేదికాదు. Scheme తయారైతే work అయ్యేదికాదు. Net result ఏమిటంటే మనకు ఏమీ work లేదు. 3 years అయినాకూడా వరుసగా అదే మొత్తము provide చేసికూడా work కాకుండా వుంది ఆ work ఎందుకు కాలేదు. అని అడుగుతున్నాను. తరువాత ఇతరజిల్లా రోడ్లువున్నాయి. అంటే అవి పల్లెలకు పనికివచ్చేవి అన్నమాట. ఎక్కువగా village roads అన్నమాట. ఆ రోడ్లకు provision లేదు. అవి ఎక్కువగా rural area కు పనికివచ్చేవికాబట్టి వాటికి provide చేయడం న్యాయము. నన్ను ఉపముఖ్య మంత్రిగారు "నన్ను జిల్లాలవారీ డబ్బు divide చేయమంటారా? ఎక్కడ పని అవసరమువుంటే అక్కడ నేను చేస్తానుగాని, ఇది ఎక్కడిప్రొపోజలు" అని అడుగవచ్చును. నేను వారికి ఒకటి చెబుతాను. Backward district అని విశాఖపట్టణమును declare చేశారు. కాని additional గా ఏమీ provide చేయము అంటున్నారు. కాబట్టి backward district గా treat చేసినప్పుడు సహాయం కనుపించదు. అది న్యాయముకాదు. మాకు ఒక భయము వున్నది. అది మంత్రిగారితో చెబుతాను. మా విశాఖపట్టణం జిల్లా మెంబర్లు అందరూ ఒక పార్టీకి సంబంధించినవారు రాలేదు. 9 మంది సోషలిస్టులు, 4 స్వతంత్రులు, 3 K. L. P., 4 కాంగ్రెసువారు వచ్చారు. నానా గోత్రములు వచ్చారుకాబట్టి

SRI G. Jagannadha Raju] [29th July 1955

ఒక పార్టీ అయినా strong గా లేదు అని, మంత్రిగారికి విశాఖపట్టణము జిల్లాకు ఏమీ చేసినా లాభము లేదని మనస్సులో ఎక్కడైనా వున్నాదేమో, అది వుండటము న్యాయము కాదు. మీకూ వారే డిప్యూటీమంత్రి గారు, మా పార్టీకి వారే డిప్యూటీమంత్రిగారు. కాబట్టి ఎలక్టు అయినదాకా పార్టీలు గాని, ఎలక్టు అయిన తరువాత మాకూ, మీకూ అన్నిపార్టీలకు మీరే మంత్రి అని జ్ఞాపకము వుంచు కోవాలని నా అభిప్రాయము. ఇంతటితో విరమిస్తున్నాను.

4-30 p. m.

* SRI G. RAMASWAMY REDDI:—అధ్యక్షా! Deputy Chief Minister గారు ప్రతిపాదించిన రు. 3,29,96,000 సక్రమంగా సద్వినియోగపరిస్తే ఈ highwaysకు civil worksకు చాలదని నా ఉద్దేశ్యము. ముఖ్యముగా దేశములో ఈవేళ కావలసిన civil works, రోడ్లు రవాణాసౌకర్యము ఎక్కువగా చేయవల సిన అవసరమున్నదనే విషయము మనకందరకు తెలిసినదే. తరువాత నేను నా నియోజకవర్గమును గురించి మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చుటకే నేను మాట్లాడుట తటస్థిస్తున్నది. నా నియోజకవర్గము సుమారు 70 మైళ్ళ పొడవు, 30 మైళ్ళ వెడల్పు కలిగివున్నది. దానిలో సరిగా రోడ్లు మెటల్ చేసినవి 12 మైళ్ళు మాత్రమే వున్నది. జిల్లాబోర్డు రోడ్డు metal చేసినది 12 మైళ్ళు ఉన్నది. సుమారు 2 వేల మైళ్ల వైశాల్యము కలిగిన యీ విస్తీర్ణములో 20, 30 మైళ్ళు మాత్రమే పక్కారోడ్లు వున్నవి. దీనినిబట్టి ఇది ఎంత వెనుకబడి ఉన్నదో మంత్రిగారే తెలుసుకోవలసినదిగా కోరుచున్నాను. దానిలో అమరావతి, సత్తెనపల్లి డిస్ట్రిక్టుబోర్డు రోడ్డును Highways లోకి తీసుకోనవలయునని మంత్రిగారికి నేను యిదివరకు చెప్పిఉన్నాను. దానిని గురించి ఆలోచిస్తాము అన్నారు. దానిని త్వరగా ఆలోచించి Highways కు తీసుకొనేటట్లు చూడవలసినదిగా కోరు చున్నాను. తరువాత మంగళగిరినుండి అమరావతివరకు దాదాపు 20 మైళ్లు ఉన్నప్ప టికి రాకపోకలకు వీలులేకుండా వున్నది. అదికూడా ఆలోచించవలసినది. ఈ ప్రాంతములో Railway Station కు వెళ్లాలన్నా bus stand కు వెళ్ళాలన్నా చాలా కష్టముగా నున్నది. తరువాత సత్తెనపల్లి అచ్చంపేట రోడ్లు ఎప్పుడో 20, 30 సం॥ల నాడు వేసినవి తప్ప మరల ఒక్క దమ్మిడీకూడా ఖర్చుపెట్టలేదు. అనేక వంతెనలు ప్రజల రాకపోకలకు అడ్డముగాఉంటూ ప్రజలకు చాలా inconveni- entగా ఉన్నదని మంత్రిగారు గుర్తించవలసినదిగా కోరుచున్నాను. మంత్రిగారు ఒక పర్యాయము విచ్చేసిన ఆ ప్రాంతము ఎంత వెనుకబడినదో వారికి తెలుస్తుంది. వెనుక

బడిన రాయలసీమ, శ్రీకాకుళంజిల్లా ప్రాంతములకన్నా ఏమీ ఇది తీసిపోదని మంత్రిగారు స్వయముగా తెలుసుకొని ఈ ప్రాంత అభివృద్ధికి తగినచర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI N. CHENCHURAMA NAIDU :—అధ్యక్షా! ఈరోజున డిప్యూటీ మంత్రిగారు civil works demandను Assemblyలో ప్రవేశపెట్టారు. వారి portfolioను public worksగాని, Home గాని, మన ఆంధ్రరాష్ట్రము ఏర్పడినప్పటినుంచి వారు కడుసమర్థనీయముతో నిర్వహిస్తూ అనేక రకాలుగా ఆంధ్ర దేశమును అభివృద్ధి పరచడానికి అనేక విధాలుగా తోడ్పడినందుకు వారికి నేను అభివందనలను తెలియజేస్తున్నాను. తరువాత ఈ civil works విషయములో ముఖ్యముగా అనేకచోట్ల జిల్లాబోర్డు రోడ్లలో గడచిన 5 సంవత్సరములలో మన ఆంధ్రదేశములో ముఖ్యముగా కరువు కాటకములకు లోనైన అనేక మెట్ట తాలూకాలలో, అనేక జిల్లాలలో రోడ్లువేయుట తటస్థించింది. కాని అటువంటిరోడ్లు పూర్తిచేయకముందు జిల్లాబోర్డులను special officersకు స్వాధీనము చేసి గవర్నమెంటువారు జిల్లాబోర్డులకు ఆర్థికసహాయము చేయకుండా ఈ రోడ్లను ఎట్లావున్నవాటిని అట్లా ఉంచి కనీసము మరమ్మత్తులకు ఒక దమ్మిడీకూడా ఈ 2 సంవత్సరముల నుంచి ఖర్చుపెట్టకుండా వాటిని నిర్లక్ష్యము చేస్తున్నారు. ముఖ్యముగా ఈరోడ్లు కరువు ప్రాంతాలలో వెనుకబడిన గ్రామాలలో చాలాచోట్ల వేయడము ఏర్పడింది. కరువురోడ్లను కరువురోడ్లుగా వదిలిపెట్టకుండా గవర్నమెంటు వారు కొంచెము కనికరించి జిల్లాబోర్డులకు తగు ఆర్థికసహాయముచేసి ఆ రోడ్లను సరి అయినస్థితిలో ఉంచుతారు అని విశ్వసిస్తున్నాను. ముఖ్యముగా నెల్లూరు జిల్లాలో కనిగిరి పొదలి దర్శి తాలూకాలలో అటువంటిరోడ్లు 200 మైళ్లు వేయడము నేనుజిల్లా బోర్డు ప్రెసిడెంటుగా ఉన్నప్పుడు జరిగినది. ఆరోడ్లు యీనాటికి ఒక్కమైలుకూడా జిల్లాబోర్డుగాని గవర్నమెంటువారుగాని సహాయముచేయక చాలాఅధ్వాన్నముగా ఉంచిరి. ఆమాదిరిగా మన ఆంధ్రరాష్ట్రములోకూడా చాలా రోడ్లను పోషించకుండా వెనుకబడినవి చాలాఉన్నవి.ముఖ్యముగా వెనుకబడినజిల్లాబోర్డులకు ఆర్థికసహాయము చేయాలని లేకపోతే కొన్నిరోడ్లను Highways కు మార్చి వాటి అభివృద్ధికి సహాయపడాలని నేను మంత్రిగారిని కోరుచున్నాను. Highways వారు అనేకచోట్ల వంతెనలు కట్టుచున్నారు. దానిలోకూడా వారు శ్రద్ధతీసుకొని పనిచేయిస్తున్నారు. ఇండియా గవర్నమెంటువారు ఒకకోటి రూపాయలు ఈ రోడ్ల మరమ్మతుకు యిచ్చినారు. కాని చాలవరకు ఆ మొత్తమును ఖర్చుపెట్టడానికి ప్రయత్నము చేస్తున్నారు కాని Highways Department,

Irrigation Department ఈ రెంటికి కలసి ఒకే Chief Engineer ఉండడము చేత కొన్ని works ఇంకా సమృద్ధిగా జరుగడానికి అవకాశము లేకుండా ఉన్నది. కనుక Highwaysను separate చేసి దానికి వేరే Engineer ను వేసి ఈ రెండవ పంచవర్ష ప్రణాళికలో India Government యిచ్చు మొత్తమును కూడా ఖర్చు పెట్టవలసినదిగా కోరుచున్నాను. ఆ విధముగా ఖర్చుపెట్టి డబ్బు lapse కాకుండా సక్రమంగా పనులు నెరవేర్చాలని కోరుతూ ఈ అవకాశము యిచ్చినందులకు అధ్యక్షులవారికి నమస్కరిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI RAJA SAGI SURYANARAYANA RAJU :—అధ్యక్షా! మన Deputy Chief Minister గారు ఈవేళ ఈ3 కోట్ల 13 లక్షల చిల్లర Demandను యీబడ్జెటులో ప్రతిపాదించారు అంటే వారిని తప్పకుండా అభినందించవలసియున్నది. అభినందించక తప్పదు. ఎందుకంటే మా పార్టీ లీడరుగారు గనుక వారిని తప్పకుండా అభినందించాలి. అందుచేత నేను మనవిచేసేది మా విశాఖపట్టణ జిల్లాగురించి జగన్నాధరాజుగారు సెలవిచ్చినట్లు, చీడిగుమ్మల బ్రిడ్జి, మూకవారిపేట బ్రిడ్జి 20. సం॥ల క్రిందట కట్టించారు. కాని అవి అప్పుడే వరదలువల్ల కూలిపోయినవి. నేనా విషయమై మూడు సంవత్సరములనుంచి ఆ అసెంబ్లీలోనూ ఈ Assembly లోను కూడా అనేకవిధాలుగా ప్రాధేయపడుచున్నాను. Five Year Plan అన్నారు. మరల Second Five Year Plan అంటున్నారు. కాని ఆ బ్రిడ్జీలు లేనందువల్ల లారీలు రావడము లేదు. రాకపోకలకు చాలా ఇబ్బందిగా నున్నది. ముఖ్యముగా ఈ కాలములో రైతులు చెఱుకుపంట ఎగుమతికి చాలా బాధపడుచున్నారు. కనుక దయచేసి నేను చెప్పితినని అనుకోకుండా ఈ సంవత్సరము అయినా ఒక బ్రిడ్జీ అయినా తయారుచేయవలసినదిగా కోరుచున్నాను.

MR. SPEAKER :—Time అయినది.

SRI RAJA SAGI SURYANARAYANA RAJU :—అయ్యా! నాకు ఇది life and death question కనుక మీరు తప్పక time యివ్వాలి. ఎందువల్లనంటే కర్నూలుకు రాజధాని తీసుకువచ్చారు. కాని మొట్టమొదట తీసుకు వచ్చినపుడు మేము చాలా చివాట్లు తిన్నాము. అసలు యిక్కడికి రాజధాని రావటానికి ఓటు చేసింది మన ఒక్క పార్టీయే. కాని మనము ఎన్ని చివాట్లు తిన్నా ఒక సంతృప్తితో ఉన్నాము. విశాలాంధ్ర వస్తుంది. విశాలాంధ్ర క్షేమము కొరకు రాయలసీమను బాగుపరచాలని మా నియోజకవర్గములో సంప్రతించి వాళ్లను సంతృప్తి

పరచి 1953 సం॥ నవంబరు 27 న ఉపన్యాసము ఇచ్చాము దీనికి ఓటు చేయుటకు అదే కారణము. ముఖ్యముగా ఇక్కడ ఇన్ని బిల్డింగులు కట్టారు. మన సంజీవరెడ్డిగారు ఉన్నారు కాబట్టి ఈ ఊరిలో 1000 బిల్డింగులు కట్టించారు. ఇంకే మంత్రిగారైననూ కూడా కట్టించలేరు. కనుక మన సంజీవరెడ్డిగారిని తప్పక అభినందించవలెను.

ఎందుచేతనంటే ఈ contractors, ఈప్రాంతాలు, ఈప్రజలు, ఈపరిపాలన రెండు సంవత్సరాలబట్టి చూస్తున్నాము కాబట్టి తెలుసును. నిజంగా అభినందించవలసిందే. ఒకందుకు మాత్రం విచారిస్తున్నాను. నేను ఆవేళ ప్రమాణంచేసి ఉన్నాను. అంతా చూస్తే నన్ను నిజంగా కర్నూలుకు బలియిచ్చేస్తారేమోనని భయంవేస్తుంది. అప్పుడు ప్రకాశంగారు ఉండేవారు. ఆయనధైర్యం, సాహసము, పట్టుదల నాకు బాగా తెలుసును. ఆయనను గురించి నమ్మిచేశాను. ఇపుడు ప్రభుత్వం అంతా రెడ్లమహిమ. ఇద్దరూ రెడ్లు వచ్చారు. అక్కడా రెడ్లే. వారు వీరు ఏకమై అక్కడా ఇక్కడా Chief Ministers గా ఉండవచ్చునని, అదీ ఇదీ కలిసిపోతే ఎవరు chief minister అవుతారో అనే భయంకొద్దీ విశాలాంధ్ర రావడానికి అడ్డుకోసము క్రొత్త Legislators Hostel, అసెంబ్లీహాలు కట్టించడానికి ఏర్పాటు చేస్తున్నారు. ఒకవిధంగా సంతోషమే. భవనాలనుంచి వచ్చినవారికి hostel. కాని మేమంతా కష్టపడుతాము; అందరిని కష్టపడాలని కోరుతాము. 1956 నవంబరు 27 వ తారీఖువరకు గడువు పెట్టారు. ఇంకా ఒక సంవత్సరం నాలుగు మాసాలు (రెండురోజులు తక్కువే) మాత్రం గడువు ఉన్నది. అంతవరకైనా ఆయుర్దాయం ఉన్నదనే ఆశ నాకు ఉంది. Headquarters ఆసుపత్రులో out patients లో చాలా కొట్టుకుంటున్నారు. దానికి లక్షా 50 వేలు ఖర్చుచేస్తే బాగానే వున్నది. సుందరయ్యగారు చెప్పినట్లు, అది చేయవలసిందే. వెనుకబడిన పట్టణాన్ని అభివృద్ధి చేయవలసిందే. Headquarters hospital అభివృద్ధి చేయవలసిందే. అక్కడఉంటే building కూడా తప్పకుండా improve చేయవలసిందే. రెండులక్షలు ఖర్చుచేసి సొగసుగా చల్లగా, వినోదంగా వుండేట్లు కట్టిస్తామన్నారే, ఆ హాస్టలు, Assembly Hall అవి ప్రస్తుతానికి విశాలాంధ్ర తేలేవరకు ఆపండి. అంతా చూస్తే కర్నూలు శాశ్వతం అయిపోతుందని భయంవేస్తోంది. నాయందు దయయుంచి మరొక సంవత్సరంపాటు ఆగండి. రెండు సంవత్సరాలపాటు ఎట్లాగూ కష్టపడ్డాము. విశాలాంధ్ర రాదు అనుకున్న తరువాతనే ఈ ఖర్చువిషయం తీసుకోవాలని కోరుతున్నాను.

SRI P. BAPAYYA :—అధ్యక్షా మహాశయా, తమద్వారాడిప్యూటీ ఛీఫ్ మినిస్టర్ గారికి రెండు, మూడు విషయాలు మనవి చేసుకుంటున్నాను.

Voting of Demands for Grants (Contd.)

Demand XXIV—Civil Works

Sri P. Bapayya] [29th July 1955

తిరువూరు బెజవాడ రోడ్డు ఒకటి ఉన్నది. తిరువూరుదగ్గర ఒక బ్రిడ్జి గత సంవత్సరం వరదలకు క్రుంగిపోయింది. వర్షాకాలం అటు బస్సులు అటునుంచి, ఇటుబస్సులు ఇటునుంచి నడుపుతూ వ్యవహరిస్తూ వచ్చారు. తరువాత ఒక side మాత్రమే వెళ్ళ వచ్చు నన్నారు. Load లేకుండా వెళ్ళవచ్చునని యిప్పుడు రెండువైపులా వదిలివేస్తు న్నారు. దీనివిషయమై ఈ బడ్జెటులో ఏమిలేదు. త్వరలో ఈ బ్రిడ్జి వస్తుందని ఆశిస్తున్నాను. అది రాకపోతే తిరిగి వరదలువస్తే బ్రిడ్జికాంతం పోతుంది. ఇంక ప్రయాణానికి వీలులేదు. తిరువూరు రాజవరం రోడ్డు వున్నది. దీనిని Highways వారికి అప్పచెప్పారు. ఈ రోడ్డుమధ్యలో ఒక పెద్ద వాగువున్నది. ఆ వాగువల్ల వర్షాకాలం అంతా ఎక్కడడ బస్సులు అక్కడే ఉంటాయి. ప్రయాణం సాగ డానికి అవకాశం ఉండదు. దానికి ఒక బ్రిడ్జి కట్టించాలని మనవిచేస్తున్నాను. విస్సన్న పేట ఫిర్కాలో నరసాపురంనుంచి పోలవరం మీదుగా తిమ్మిరేటివరకు 1936 సంవ త్సరంలో ఒకరోడ్డు ప్రారంభించారు. దీనికి యింతవరకు కంకరకూడా వేయలేదు. విస్సన్నపేట ఫిర్కాలో 25, 30 గ్రామాలకు ఈరోడ్డు చాలా అవసరమైన రోడ్డు. చింతలపూడి, ఏలూరు, తాడేపల్లిగూడెం వెళ్ళుటకు అవకాశం కలుగుతుంది, ఈ ఫిర్కాలో ఉండే గ్రామస్థులు మార్కెటింగ్‌కు ఏలూరు, తాడేపల్లిగూడెం వెళ్ళాలి. అక్కడవుండే రైతులకు, ప్రజలకు ఇది చాలా అవసరమైన రోడ్డు కాబట్టి దీనిని Highways వారు తీసికొనిఅయినా పూర్తిచేసి వారికి సదుపాయంకలిగించాలని మనవి చేస్తున్నాను.

*SRI K. VENKATARATNAM :—అధ్యక్షా, మహాశయా, ఈనాడు డిప్యూటీ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన Civil Works Demand ను బలపరుస్తూ కొన్ని విషయాలు మాత్రం చర్చించదలచినాను. అసలు, జిల్లాబోర్డుల క్రింద ఉన్నరోడ్లలో కొన్నిమైళ్ల limit దాటిన తరువాత తప్పనిసరిగా Highways వారు తీసికోవాలి. ఏనాడురోడ్లను జిల్లాబోర్డులనుంచి, Highways క్రింద విడతీస్తారో ఆనాడే 12 మైళ్ళ పైచిలుకు రోడ్లను తప్పనిసరిగా Highways Department వారు తీసుకోవాలి. హైవేసువారు తీసుకోక పోయినందున ఆరోడ్లను జిల్లాబోర్డు ఆర్థిక చిక్కులవలన మరమ్మతు చేయలేదు. కృష్ణా జిల్లాలో 20 మైళ్లకు పైబడిన రోడు ఇంకా జిల్లాబోర్డులక్రిందే ఉన్నాయి. ఈరోడ్లను పోషించాలంటే ప్రతిసంవత్సరం మైలుకు రు. 1600,2000 ల వరకు ఖర్చుచేయాలి.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Point of order, Sir, Civil Works మీద discussion జరుగుతోంది. మంత్రిగారులేరు. ఎవరికి ఉపన్యాసం ఇవ్వాలో తెలియదు.

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ఆయన చెప్పిన దానికి నేను నోట్సు వ్రాసి మంత్రిగారికి ఇస్తాను.

SRI K. VENKATARATANAM :—ఈరోడ్లు జిల్లాబోర్డులు పోషణ చేయలేరు. కనుక Highways వారు తీసికోవాలి. National Highways ను Central Government వారు తీసికోడంవల్ల వాటి మరమ్మత్తుకు provincial Government వారికి Central Govt వారు డబ్బు ఎట్లా ఇస్తున్నారో, అదేవిధంగా జిల్లాబోర్డులక్రింద ఉన్న 12 మైళ్లు దాటిన రోడ్లను maintain చేయడానికి జిల్లాబోర్డులకు డబ్బుయిచ్చుటగాని లేక Highways Department వారే maintain చేయుటగాని చేయవలెను. కృష్ణాజిల్లాలో తిరువూరునుంచి రాజవరంరోడ్డు 18 మైళ్లు, విస్సన్నపేటనుంచి తిరువూరురోడ్డు 13 మైళ్లు ఈ విధంగా ఆ జిల్లాలో చాలారోడ్లు ఉన్నాయి. వాటిని Highways Department వారు తీసికోవాలి, వాటిని పోషించాలి. ఇదికాక డిపార్టుమెంటులోనే కొన్ని బ్రిడ్జిలు వున్నాయి. జిల్లాబోర్డుడబ్బు ఇస్తుంది కాని వాటిని కట్టవలసిన బాధ్యత Highways డిపార్టుమెంటువారిది. వాటిని Superintending Engineer, ఆయనకు సంబంధించినవారు చూడాలి. 3, 4 సంవత్సరాలక్రితం foundations వేసిన బ్రిడ్జీలుకూడా ఇంకా కట్టలేదు. కొన్నింటికి సిమెంటు, ఇనుములేదు. సంవత్సరాలు జరిగినను bridges తయారుకావడంలేదు. కృష్ణా జిల్లాలో కోరుకొల్లు, కరకటూరు, గుండేరు మొదలైనచోట్ల లక్షరూపాయలు ఖరీదు చేసే bridges జిల్లాబోర్డు వారు పూర్తిచేయకుండాఉన్నారు. దీని వ్యవహారాలు నిర్వహించేవారు Highways వారు. కాని వాటిని వారు నిర్వహించనందుకు చాలా విచారపడవలసియున్నది. అక్కడ ప్రజలకు ఎంతో ఇబ్బంది ఉన్నదో ఆలోచించాలి. ఇంక Highways Department క్రింద కొన్నిరోడ్లు bridges ఉన్నాయి. జగ్గయ్యపేటనుంచి బోనకల్లుస్టేషనుకు మధ్యలో మునిఏరు ఉన్నది. పంచవర్ష ప్రణాళికలో ఆ bridgeకి డబ్బు provide చేసారు. ఇంతవరకు కట్టలేదు. ఇది Highways Department వారు కట్టాలి. మొదటి ప్రణాళిక పూర్తికావచ్చినను యింతవరకు ఆ బ్రిడ్జికట్టలేదు. చాలారోడ్లు ఈనాడు Highways వారు తీసుకుని maintain చేయువలసిన బాధ్యతఉన్నది. వాటిని Highways వారు వెంటనే తీసుకోవాలని కోరుతున్నాను. Sugarcane area లో 12 మైళ్ల రోడ్లుఉన్నవి. సెంట్రలు గవర్నమెంటునుంచి చెరుకు సెస్సుఫండునుంచి ప్రావిన్షియల్ గవర్నమెంటుకు డబ్బువస్తుంది. కాబట్టి షుగర్ కేన్ ఏరియలో దానిని ఖర్చుచేయవలసిందిగా మనవి చేస్తున్నాను.

5-00 p. m.

*SRI RAJA V.V. KRISHNAMRAJU BAHADUR :— అధ్యక్షా, ప్రస్తుతము ఈసభముందున్నటువంటి demandను బలపరుస్తూ అందులో కొన్ని సూచనలు నేను చేయదలచుకున్నాను. నా స్వంత జిల్లా అయిన తూర్పుగోదావరిని గురించి కొన్ని విషయాలు చెప్పుతున్నాను. ఇదివరకు సోదరసభ్యులు జగన్నాథరాజుగారు చెప్పారు. ఎవరిమట్టుకు వారు స్వంతవిషయాన్ని చెప్పుకోవడము తప్ప మరొకవిషయము కోరదన్నారు. ఆ ఉద్దేశముతోటి నా స్వంతజిల్లా అయిన తూర్పుగోదావరి జిల్లాలో ప్రస్తుతము వుండే రోడ్లమొత్తముపొడవు 18 వేల 33 మైళ్ళు. గ్రామాలుచూస్తే 18 వేల 36 వున్నాయి. జనాభాచూస్తే 24 లక్షల 20 వేల వరకు వున్నారు. అట్టి పరిస్థితులలో మొత్తమున్న రోడ్ల సంఖ్యచూస్తే గ్రామానికి ఒకమైలు చొప్పున కనిపిస్తుంది. ఈజిల్లాలోవుండే రాజకీయ వాతావరణముబట్టి చూచినా అక్కడవుండే ప్రముఖనాయకులయొక్క ప్రాబల్యతనుబట్టిచూచిన delta area లోనే ఎక్కువగా, 100-కి 90 పాళ్లు రోడ్లువేస్తూవున్నారు. Upland తాలూకాలైన రాజమండ్రి, పెద్దాపురం, పిఠాపురం తుని తాలూకాలలో, తాలూకాలలోమట్టుకు యీ రాజకీయచైతన్యము లేక బీదప్రజలువుండే పర్వత ప్రాంతముగా వుండుటచేత ఆ గ్రామాలలోవుండేప్రజలు గవర్నమెంటుతో చెప్పడానికికూడా అవకాశము లేనందువల్ల యింతవరకుకూడా గ్రామాలకు ఒకమైలు చొప్పున కూడా ప్రస్తుతము రోడ్లు లేకుండావుంది. ఇదివరకు రెండుమూడు దఫాలు బడ్జటులోకూడా యీవిషయాన్ని ప్రభుత్వదృష్టికి తీసుకొనివచ్చినాను. కాని యింతవరకు దాని విషయములో ఎట్టిచర్య తీసుకోకపోవడమువల్ల చాల విచారిస్తూ ఇంకొకసారి పునరుద్ఘాటిస్తున్నాను. అంతేకాకుండా 1952 సంవత్సరములో సమిష్టి మద్రాసురాష్ట్రములో వున్నప్పుడుకూడా ఈలాగే uplandలోని విషయాలు చెప్పతూవుంటే అప్పట్లోముఖ్యమంత్రి గౌరవనీయులు రాజగోపాలాచారిగారు గవర్నర్ Fundలో special grantను ఏర్పాటుచేసి పిఠాపురం, పెద్దాపురం తునితాలూకాలలో రెండులక్షలు సుమారుగా ఖర్చుపెట్టి కొన్నిరోడ్లు ఏర్పాటుచేశారు. కాని ఆ రోడ్లు యిదివరకు వేయకుంటే బాగావుండేది అని ఈనాడు పరిస్థితిపట్టి అనుకోవలసివచ్చిన ఈప్రాంతము అంతట గుంతలుగావుండి ప్రజలు వెళ్లుతూవస్తూవుండేవారు. కాని ఆ గ్రాంటువల్ల తాత్కాలికముగా మట్టిరోడ్లు వేయడము తర్వాత తిరిగిచూడకపోవడము రోడ్లు గండ్లుపడి వెళ్ళడానికి మార్గాలులేక పశువులు జనముకూడా చాల కష్టపడుతున్నారనే విషయము ప్రభుత్వము దృష్టికి తీసుకొస్తున్నాను. గవర్నమెంటువారు ఇదివరకు డబ్బు ఖర్చుపెట్టి

మట్టిరోడ్డు వేసివున్నారు గాని తిరిగీ రవుతులపూడి to కోటనందూరు, హోర్లవరం to వేమవరం, కాకరపల్లి to అల్లిపూడి రోడ్లు పూర్తిచేయించవలసిందిగా కోరుచున్నాను. కొన్నిలక్షలు ఖర్చుపెట్టి అయినా ఈ మెట్ట ప్రాంతానికి రోడ్లు వేయడానికి ప్రాధాన్యము యివ్వవలసిందని మనవిచేస్తూ యింతటితో నేను యీ స్వల్ప time యిచ్చినందుకు అధ్యక్షులవారిని అభినందిస్తూ విరమిస్తున్నాను.

Sri N. SRINIVASA RAO :—Mr. Speaker, Sir, I have to congratulate the Hon. Deputy Chief Minister under this Demand. For he is taking very much pains and also giving very much importance to construct several buildings and bridges, and also expedite matters. I have been repeatedly requesting him to visit my area and see for himself how backward it is. He has not been pleased to visit it so far. I understand now that he will visit it in five or six days. When he does come there and see for himself the condition of things, I daresay he will realise how for it has been neglected in roads, buildings, hospitals and the disabilities under which people suffer. May I remind him that there is a big hospital under construction. I mean, the Eluru Headquarters Hospital. Though it is being constructed in the West Godavari district, everybody there knows it is in the border of West Godavari and Krishna districts, and so it is of great importance. Government have also an idea of starting there nursing and compounders training centres attached to that hospital. Here I wish to mention to the House that it was proposed to construct this hospital at Eluru some three Pushkarams back. Now, half a Pushkaram has passed by since the starting of the hospital (Laughter) and perhaps it may take the other half of the Pushkaram to finish the hospital. (Laughter) So I request the Hon. Minister to expedite the construction by providing sufficient funds to complete the building; for, as I said earlier, it is a General Hospital for two districts.

Mr. SPEAKER :—The concerned Minister is not here.

Sri N. SRINIVASA RAO :—But it is this Minister who should give the necessary funds.

Sri N. Srinivasa Rao] [29th July 1955

My last request to the Hon. Minister is that the engineers now working at the construction of the hospital are all efficient; but, there are people interfering with their work by writing letters or by making representations to Government that these engineers are corrupt or inefficient and so on and so forth, and so, they should be transferred from there. I request Government not to pay any heed to those things. For what will happen if engineers are transferred from place to place is that the work will not progress. One engineer will prepare estimates, sketches and plans. His successor will come and say the blue print is bad, the sketch is not correct; this thing is not how it should be; that thing should be completely revised and so on and so forth with the net result, that the whole scheme will be at a stand still. So unless there is a strong representation from the local leaders or the representatives of the concerned constituency, no action should be taken against the engineers. As my time-limit is reached I resume my seat.

SRI K. APPA RAO :—అధ్యక్షా, కైకలూరునుండి ఏలూరుకు 12 మైళ్లు అందులో ఏలూరు ప్రాంతములో 5 మైళ్ల రోడ్డు పడినది. ఇక్కడ కైకలూరు ప్రాంతములోని ఏడుమైళ్లకు యీ సంవత్సరము budget లో కొంత కేటాయించారు. కాని పెద్దెడ్లగాడి చిన్నెడ్లగాడి గ్రామాలలో ఆ bridges కట్టే ప్రస్తాపన లేదు. కనీసము అది enquiry stage లో కూడ వున్నట్లు ఏమీ తెలియడము లేదు. అవి చాల అవసరమైనవి. మా తాలూకా జీవనాడి. వ్యాపారముగాని రాకపోకల సౌకర్యాలు కాని జరుగడానికి బ్రిడ్జి అత్యవసరము. ఉప్పుటేరుపైన వంతెన 6 సంవత్సరముల నుంచి కూడా యింతవరకు కట్టడము జరుగలేదు. ఆ దిమ్మెలు దిగపడి పోయాయనో లేక పగిలిపోయాయనో చెప్పుతుంటారు. కాని సరియైనటువంటి అజ్మాయిషీ దానిపైన లేదనే కారణంతో పని ఆగిందని అనుకుంటాను. రైతులకు ఏటేటా దీనినుండి కొన్ని లక్షల రూపాయలు నష్టమువస్తున్నది. ఈ పశ్చిమగోదావరిజిల్లాకు మా కైకలూరు తాలూకాకు మధ్య కనీసము బస్తాకు ఒకరూపాయ తేడా వుంటుంది. ఈ Bridge పూర్తికాకపోవడమువల్ల అనేకలక్షలు నష్టము రావడమే కాకుండా చాల వ్యయ ప్రయాసలకు లోనౌతువున్నాము. కాబట్టి యీ విషయములో వీరు శ్రద్ధ తీసుకోగల్గుతారని కోరుతూ విరమిస్తున్నాను.

29th July 1955]

SRI P. SUNDARAYYA:—అధ్యక్షా! ఈ మూడు కోట్ల 80 లక్షల పని మీద చాల చెప్పవచ్చును. అవన్నీ చెప్ప మొదలుపెట్టినట్లయితే కొన్ని రోజులవరకు చర్చించవచ్చును. 10, 15 నిమిషాలలో పూర్తిచేయవలసియున్నది. కాబట్టి కొన్ని సమస్యలుమాత్రమే మంత్రిగారి దృష్టికి తీసుకునివస్తున్నాను. రాజభవనము క్రింద 11,62,586 రూపాయలు గత 1½ సంవత్సరములో ఖర్చు పెట్టినట్లు bulget చూపిస్తుంది. ప్రభుత్వము ఖర్చుపెట్టవచ్చును ఖర్చు పెట్టవలచుకుంటే. ఎందుకంటే majority వుంది కాబట్టి. కాని President order క్రింద దానిని charged item క్రింద budget లో చూపింనారా? అటువంటి order వున్నట్లయితే తెలియజేస్తే చాల మంచిది. రెండవది. ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టిన private buildings వేలకొలది irepairs కోసమనో improvements కనో ఖర్చుపెట్టిన private buildings ను hostel కోసము కానివ్వండి మంత్రుల నివాసము కోసము కానివ్వండి offices కోసము కానివ్వండి తీసుకున్నప్పుడు ప్రభుత్వము enquire చేయవలసి వుంటుంది. లేకుంటే ఖర్చుపెట్టిన డబ్బంతా, ప్రజల డబ్బంతా కూడా దుర్వినియోగముక్రింద చెప్పవలసి వుంటుంది. తర్వాత Assembly Hall సంగతి వచ్చినపుడు మంత్రిగారు చాల చెప్పారు. ఎంతో ఎక్కువ కాదు. కోటి ముప్పైలక్షలు. ఈ సోఫాస్ అన్నికలిపినా, ఇండ్లస్థలాలతో కలిపినా పాతికలక్షలు 30 లక్షలు అంతకంటే ఎక్కువ ఖర్చుకాదు. తక్కువ ఎక్కువ అనేదానిని గురించి కాను నేనువి మర్శిం చేది. 20 లక్షలు పెట్టిన building ను ఎందుకూ పనికిమాలినదిగా కట్టమని ఎవరు కోరడములేదు. ఈ పట్టణానికి సౌందర్యాన్ని పెంపొందించేటట్లుగా కట్ట వచ్చును. కాని priority దేనికివ్వాలి? ముందువెనుక అనేదానిమీద నే బేధాభిప్రాయము తప్పితే 20 లక్షలు ఖర్చుపెట్టుతున్నారనే సమస్యకాదు. ఈ buildings officers కోసము కట్టామని అంటున్నారు. ఇంకా 6 వందలమంది tents లోనే వున్నారని వారు అంగీకరించారు. ముందు వీరికి కట్టండి. అవి ఇవి రెండు కట్టుతామంటూరు. ఈ రెండు బడ్జెటులో చూపినట్లయితే అప్పుడు అడుగవచ్చును Priority దేనికని? అంతేకాకుండా 1½ సంవత్సరాలైంది. మద్రాసునుంచి మన offices తీసుకురాలేదు. ప్రతి పర్యాయముకూడా మంత్రులు చెప్పేమాట ఏమి అన్నట్లయితే తగిన వసతిలేదని. ఈ ఉద్యోగస్థులకు వసతి కలుగజేసే దానికోసము కట్టితే ఎవరుకూడా అభ్యంతరము పెట్టరు. కాని వసతిలేదని offices అన్నీ మద్రాసులోనే కట్టుకుంటే ప్రతిమారు అడిగినా మా డిపార్టుమెంటులు మద్రాసులోనే వున్నాయి కాబట్టి సమాచారము లేదంటూరు, కాని ఆ buildings ను

SRI P. Sundarayya] [29th July 1955

కూడా డబ్బు sanction చేయడానికి పూనుకుంటేనే తప్ప ఆ offices ఇక్కడకు రావు. ఆ దృష్టితోనే offices ను మార్చమంటున్నాము. కాని కర్నూల్‌లో ఎక్కువడబ్బు పోతుందని కాని లేకుంటే Assemly Hall కట్టుకొనేటప్పుడు ఎందుకూ ఉపయోగము లేనిరీతిగా 2, 3 లక్షలు లోపించి కట్టమని మా అభిప్రాయముకాదు. విశాలాంధ్రకు వెళ్ళిపోతే అప్పుడు చక్కని buildings కట్టుకునే దానికోసము ఎవరైనా ఇప్పుడు అభ్యంతరము పెట్టేవాండ్లు వ్యతిరేకించవచ్చును. కర్నూల్ పట్టణము అభివృద్ధి కోసము మంచి buildings కావాలనుకుంటే దానిని మనము చక్కజేసుకొనే దానికి ఎవరి అభ్యంతర ముండదు. కాని offices ఇక్కడకు తీసుకురావడము ముఖ్యమైనపని కాబట్టి దానికోసము డబ్బు ఖర్చుపెట్టమని మేము కోరుతున్నాము. తర్వాత కొంత తీర్మానాన్ని గురించి మంత్రిగారు చెప్పారు. అంతయు Department ద్వారా చేయిస్తే తక్కువ డబ్బు పోతుందనే ఉద్దేశముతో మేము కొన్ని తీర్మానాలను యిచ్చినట్లు అభిప్రాయ పడ్డారు. మాకేమి అటువంటి అభిప్రాయాలు లేవు. మంత్రిగారు Department చేత చేయిస్తే ఇంకనూ నష్టపడుతామన్నారు. ఈ Department ఎంత efficient గా పనిచేస్తున్నదో వారు చెప్పతారేమోనని నేనీ కోత తీర్మానాన్ని యిచ్చాను. నాఆశకు తగినట్టు వారే చెప్పారు. ఈ డిపార్టుమెంటులో, కంట్రాక్టర్ ద్వారా రూపాయకు చేయించేపని వీరిద్వారా అయినట్లయితే 1½ రూపాయలు లేక రెండు రూపాయలకు కూడా పోతుంది. అదే నా చూకబేరము.

ఈ సంగతి ఒప్పకున్నందుకు మంత్రిగారిని అభినందిస్తూ, Department ని ఇంకా efficient గా పనిచేయించే దానికొరకు ప్రయత్నం చేయుమని కోరుతున్నాను. ఎక్కడో విశాఖపట్టణంలో నేర్చుకున్నటువంటి ఇంజనీరును తీసుకువచ్చి కర్నూలులో పనిచేయించమని కాదు. ఇక్కడ contractor ల సంగతిగాని, కూలీల సంగతిగాని, దాని management సంగతిగాని అతనికేం తెలుస్తుందని అంటున్నారు మంత్రిగారు. అట్లా అవకతవకగా ఎక్కడా ఏసందర్భం తెలియనటువంటి వాళ్ళనుగాదు తీసుకోవలసింది. మీ Department లను పెంపొందించుకోవడంలో Department లను organise చేయడంలో ఎక్కడ పనులు అక్కడ వాళ్లు సక్రమంగా జరిపేటట్లు చేసేదానికి, department efficientగా పని చేయించే దాని కోసమే మీరు ప్రయత్నం చేయవలసి యుంటుంది. అయితే అట్లా చెప్పడంలో ఉద్దేశ్యం యే పనీ కూడా ఏ మాత్రం కూడా contract కు ఇవ్వకుండా ప్రతి చిన్న పనికూడా Department

చేతనే చేయించమనీ, దానికి పెద్ద staff పెట్టమనీ మే మనడంలేదు. నేను ఈ సందర్భంలో కాకపోయినా, ఇరిగేషన్ Demand చర్చ సందర్భంలో ఇచ్చిన కొత్త తీర్మానంలో సాధ్యమైనంతవరకూ పంచాయితీబోర్డులు, సహకార సంఘాలు, labour contract societies, ఇటువంటి వాటిద్వారా పనిఇచ్చినట్లయితే, మరింత ఎక్కువపనులు చేసుకోడానికి వీలుంటుందని చెప్పాం, నిజమే. ఇక్కడ contractor లు కొంతమందిని విచారించాను ఎంతలాభం వచ్చిందనిచెప్పి పది లక్షల రూపాయలకు తీసుకుని, రెండు లక్షలు లాభం వస్తుందనుకున్నారు గాని, వచ్చింది లక్షరూపాయిలే. దానికి ఏమిటంటే సకాలానికి ప్రభుత్వం cement supply చెయ్యలేకపోవడం, ఇనుము supply చెయ్యలేకపోవడం, కారణం వారు చెప్పారు. ఏదోవాళ్ళ కారణాలూ వాళ్ళు చెప్పారనుకోండి. కాని ఒక్కసంగతి మాత్రం నేను మంత్రిగారి దృష్టికి తీసుకుని రాదలచాను. కర్నూలులో ఎంతయిందని కాదు ఇప్పుడు ప్రశ్న. నా కొత్త తీర్మానం కర్నూలులో contractor ల ద్వారా కాకుండా department ద్వారా చేయిస్తే ఇంకా మిగిలేదే ఆనే. సమస్యకాదు. ఆ వివరాల లోకి నేను పోదలచుకోలేదు. దాన్నిగురించి చెబితే ఇంకా లోతుగా వెళ్ళవలసి వస్తుంది. Contractors కు 10%, 25% వస్తే అదిఎక్కువా, తక్కువా అనే దాన్నిగురించికూడా కాదు. ఇప్పుడు చర్చ మొత్తం రాష్ట్రంమీద 3 కోట్ల 30 లక్షల రూపాయిలు ఈpublic works కూ, High ways కూ ఖర్చు పెడుతూయున్నప్పుడు ఇంకా ఎక్కువ రోడ్లు, ఇంకా ఎక్కువ బిల్డింగులు ఈ డబ్బుతోనే కట్టేదానికోసం ఇంకేమైనా మార్గాలున్నాయా లేవా అనే దృష్టితోనే ఆ కొత్త తీర్మానాలు ఇవ్వడమైంది. కర్నూలులోనో లేకుంటే ఇంకెక్కడైనా చేశారా అనే సమస్య కాదు. కొన్నికొన్ని ఉదాహరణలు నాకు తెలుసును. వెనుకబడిన ప్రాంతాలలో రోడ్లకుగాని, బాగా అభివృద్ధిచెందిన ప్రాంతాలలో రోడ్లకుగాని సగం జాతీయ విస్తరణ ప్రణాళికల క్రింద గ్రామస్థులిస్తే, మిగిలిన సగం మేమిస్తాం అని చెప్పి ప్రభుత్వం ప్రకటించిన సంగతి అందరకూ తెలిసినదే. కాని కొన్నికొన్ని స్థలాలలో స్థానిక ఇంజనీర్లుగాని, Government Engineers గాని, ఏ పలుకుబడి ద్వారాగాని, ఏమన్నా కానివ్వండి, ఒకపనికయ్యే ఖర్చుకన్న రెండురెట్లువేస్తున్నారు. ఆ గ్రామానికి సంబంధించి వనూలు కావలసినది 50% కాబట్టి, ప్రభుత్వం ఇచ్చినదానితోనే అంటే మిగతా50% తోనే పని పూర్తిచెయ్యడంకూడా సాధ్యమయ్యే ఘటనలు కొన్ని వున్నాయి. ఆ రీతి గా ఎందుచేత చెయ్యగల్గుతున్నారంటే, వాళ్ళు స్వతంత్రగ్రామం కాబట్టి ప్రభుత్వందగ్గరనుంచి కొంత grant ఎక్కువ తెప్పించుకుంటే, తాను తక్కువ డబ్బుతో దాన్ని పూర్తిచేసుకోడానికి వీలవుతుందనే ఉద్దేశ్యంతో చేస్తున్నారు.

Sri P. Sundarayya] [29th July 1955

వాళ్ళను నే నేమీ అనను. ఈ పద్ధతి మీరు పెట్టినంత కాలం, వాళ్లు ఆ పద్ధతి అవలంబించడంలో తప్పేమీ లేదని నే నంటాను. ఐతే దాని అర్థం ఏమిటి ? అన్ని స్థలాలలో అందరు ఇంజనీర్లూ, అన్ని శాఖలూ అన్ని స్థాయిలలో, ఇదే ఏకంగా అయ్యేదానికన్న, రెండు రెట్లు అదనంగా ఖర్చుచేసి, గ్రామస్థులవద్ద నుంచి రావలసింది రాకుండా చేస్తున్నారంటే ఫలితం ఏమిటి? ఎక్కడో కొన్ని ఘటనలే ఉన్న సంగతి తీసుకుందాం. దీన్నుండి నేర్చుకున్న పాఠం ఏమిటన్నట్లయితే, ఒక గ్రామానికి సంబంధించిన రోడ్డు కానివ్వండి, ఒక school building కానివ్వండి, ఒక భావి కానివ్వండి, ఇటువంటి పనులు వచ్చినప్పుడు ప్రభుత్వం ఏమి చెయ్యాలంటే. "ఇదుగో మే మింత ఇస్తాం" ఒక plan వేసుకోండి అనిచెప్పండి. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించినంతవరకూ ఈ ప్రాంతంలో ఈ రోడ్డు కావాలి, ఈ ప్రాంతంలో ఈ స్కూల్ బిల్డింగు కావాలి. ఈ ప్రాంతములో ఇన్ని నూతులు కావాలి దానికి ఇంత ఇవ్వగలం అని చెప్పి అది తాలూకావారీగా పంచండి. తాలూకాలో వెనుకబడిన గ్రామాలకు ఇంతని కేటాయించండి. అది ఆ గ్రామస్థులకు వాళ్ళ పంచాయితీబోర్డుద్వారా లేక గ్రామస్థులందరూ కలసి ఎన్నుకున్న కమిటీకి ఇచ్చి, "ఇది మేము ఇవ్వగలిగింది, దీనితో మీరు ఎంతపని చేసుకుంటే అంతే ఈ సంవత్సరానికి, చేసుకోకపోతారా ఇంక మేము చేయగలిగింది ఏమీలేదు," అని మీరు ఖచ్చితంగా చెప్పినట్లయితే ఆ డబ్బుతో వాళ్లు పనులు పూర్తిచేసుకోడానికి ప్రయత్నం చేస్తారు. ఇంకా సహకారం కావాలంటే వాళ్లుచేసుకోనే దానిపై ఉంటుంది. అల్లాకాకుండా, ముందు మీరు సగం ఇస్తే మేము సగం ఇస్తామని చెప్పే ఈ సగం, సగం principle అనేది ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలకు ఏ మాత్రం వర్తించకూడదు. గన్నవరం తాలూకాలో ఒక ప్రక్క అభివృద్ధిచెందిన ప్రాంతం ఉంది. రెండో ప్రక్కన బాగా మెట్ట ప్రాంతం ఉంది. ఎన్నికలలో తిరిగేటప్పుడు వెళ్ళినచోటల్లా ఇదే అడిగేవారు. మా వెనుకబడిన ప్రాంతాలకు రోడ్లువేయమనీ, అడిగేవారు. సరే అధికారానికివస్తే చూస్తాం, లేకపోతే అధికారానికి వచ్చిన వాళ్ళకు చెబుతాం అనిచెప్పి చెబుతూవచ్చాం. అదేరీతిగా నిన్న ఎసెంబ్లీ నుంచి బైటకు వెడుతూయుంటే తేతంచెర్లనుంచి రంగాపురం మీదుగా దోనుకు రోడ్డువేయించాలనీ, ఏడెనిమిది ఏండ్ల correspondence తీసుకు వచ్చి,మా ఎసెంబ్లీ ప్రతినిధి దీన్నిగురించి ఏమీ శ్రద్ధపట్టించుకోవడంలేదు, మీరు Opposition Leader గా ఉన్నారు కాబట్టి కాస్త శ్రద్ధ పుచ్చుకుంటారా అని అడిగారు. మీ శాసనసభ్యుడు చెయ్యలేనిది. "నేనేమి చెయ్యగలను, ఉన్నది మీ

కాంగ్రెసు ప్రభుత్వం అందుచేత నేనుచెబితే వచ్చేదికూడా వెనుకకు పోతుందేమో, అందువల్ల నాకుచెప్పి నిరుపయోగం" అనిచెప్పాను. నేను చెప్పేదేమిటంటే, వెనుకబడిన ప్రాంతాలకు కొన్ని ప్రణాళికలువేసి, వాళ్లు ఎంతడబ్బు ఇస్తానంటే అంత తీసుకుని ఆ ఇచ్చేడబ్బు అక్కడున్న పంచాయితీలకు ఇచ్చినట్లయితే వారి స్వంతపని కాబట్టి ఎంతఎక్కువపని చేసుకోడానికి వీలుంటే అంతా చేసుకుంటారు. ఆ సిద్ధాంతాన్ని అవలంబించమని చెబుతున్నాను. ఈ highways సందర్భంలో కొన్ని లెక్కలువేసి చూచాను. Cement Concrete రోడ్లు వేసేదానికి మైలుకు లక్షరూపాయిలు మొదలు 2 లక్షల రూపాయిలదాకా అవుతోంది. అంటే అదివరకే మట్టిరోడ్డు పనిచేసి మెటల్ చేసి దానిమీద cement వేసేదానికోసం కొన్ని స్థలాలలో లక్ష, కొన్ని స్థలాలలో రెండు లక్షలూ, average మీద 150 వేలు అవుతోంది. లక్షకు తగ్గింది ఎక్కడా లేదు. Black topping చేసేదానికి 25 వేల నుంచి 30 వేల వరకూ అవుతోంది. మెటల్ చేసేదానికి ఆయా ప్రాంతాలనుబట్టి ఉంటుందనుకోండి. కేవలం క్రుంగిపోయేదగ్గర క్రింద రాయిపరచి తరువాత మెటల్ చేయవలసియుంటుంది. అక్కడ ఎక్కువవుతుంది. రాతిప్రదేశమైతే అక్కడ తక్కువవుతుంది. అందుచేత మెటలింగును గురించి నేను average లెఖ్ఖలుచెప్పడంలేదు. కేంద్రప్రభుత్వమైతే national highways కు black topping చేయమనో, cement concrete చేయమనో; అల్లాఐతేనే మేము డబ్బిస్తామని అంటారు. ఈ ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి చెప్పవలసిందేమిటంటే, "schools ముందా, నీటి సౌకర్యాలుముందా, ప్రజలయొక్క ఆరోగ్యంముందా, పారిశ్రామికంగానూ, వ్యావసాయికంగానూ ఉపయోగపడే వాటికిముందు ఇవ్వవలెనా, వీటికే డబ్బులేకుంటే రోడ్లకు cement concrete వేస్తే తప్ప లాభంలేదా" అని దానికికాదు ముందు ఇవ్వవలసింది. ఈ విషయములన్నీ మీరు కేంద్రప్రభుత్వానికిచెప్పి, ప్రజలకు ఏదిముందో నచ్చచెప్పి, దాన్ని తీసుకోవాలిగాని, రోడ్లు cement concrete వేస్తే తప్ప బండినడవదని చెప్పేతత్వంమాత్రం పోవలసియుంటుంది.

అయితే ఈ రోడ్లులేకుండానే పని జరుగుతుందా? పారిశ్రామికాభివృద్ధికి తయారుచేసినటువంటి వస్తువున్నీకూడా ఒక ప్రాంతంనుంచి ఇంకో ప్రాంతానికి తీసుకుపోవడానికి సరియైనరోడ్లు ఉండవలసిందే. ఆరోడ్లు సక్రమంగా సరిగా ఉండడానికోసం, దానికి కావలసిన staff కూడా ఉండవలసిందే. అయితే, మామూలు రాయితో metal చేసి, దాన్ని సరియైనరూపములో ఉంచడానికి ఏర్పాట్లుచేస్తే

Sri P. Sundarayya] [29th July 1955

సిమెంటు కాంక్రీటు లేకపోయినా పదిఏళ్లు ఈ metal road తో మనం కాలం గడపి తరువాత cement road వేసుకోవచ్చు, అంతటితోనే తృప్తిపడ నవసరంలేదు. దానితరువాత రబ్బరువస్తే రబ్బరురోడ్లుకూడ వేసుకోవచ్చు. అందు చేత ఈ priorities విషయంలోను డబ్బు ఖర్చుపెట్టేవిషయంలోను, పద్ధతులన్నీ తిరిగి ఆలోచించవలసియుంటుందని నేను కోరుతున్నాను. ఈ సందర్భంలో ఈ రోడ్లు maintain చేయాలనుకున్నప్పుడు, సిమెంటురోడ్లు అయితే తక్కువ maintanance ఖర్చులు పడతాయని అంటారు. నిజమే. పెట్టుబడి ముందు ఎక్కువపెట్టితే, తరువాత ఖర్చులు తగ్గుతాయి. పెట్టుబడికిలేకుండా బాధపడు తున్నప్పుడు, పెద్దపెద్ద సిమెంటురోడ్లు వేసేదానికన్న, రాయిదొరికే ప్రాంతాలలో metal roads వేసుకోవచ్చు. రాయి దొరుకుతుంది, మనుష్యులా పనిలేకుండా ఉన్నారు. అందుచేత మీ సిద్ధాంతం ప్రకారం labour intensity సిద్ధాంతం ప్రకారం, ఇప్పుడు సిమెంటు రోడ్లువేసి, తరువాత 20 ఏళ్ళకు మళ్లీ దాన్ని బాగు చేసుకోవచ్చు అనేదానికన్నా ఈమనుష్యులనే, railway gang men మాదిరి గానే మైలుకు ఇంతమంది అని road gang men గా పెట్టి ఎక్కడరాయి అక్కడ తీసి ఎప్పటికప్పుడు పనిచేసుకోవచ్చు. అప్పుడు దీనికన్నా ఎక్కువమందికి పని చూపించేందుకుకూడ మార్గం ఉంటుంది. ఈ సందర్భంలో, Highways కును, P. W. D. Buildings కు Establishment, Tools & Plants క్రిందగాను 60 లక్షలు ఖర్చుపెడుతున్నారు. ఒక Highways.Departmentకు మాత్రమే 70 లక్షలున్నా, P. W. D. కి 30 లక్షలున్నా ఖర్చుపెడుతున్నారు. అంటే దాదాపు కోటి, 60 లక్షల రూపాయలు ప్రతిసంవత్సరం Highways క్రింద, maintenance కే ఖర్చుపెడుతున్నారు. ఇది నిరంతరమైనఖర్చు. ఇది అద నంగా ఏదైన కొత్తపనులకుకాని constructive works కుగాని కాదు. ప్రతి సంవత్సరం ఈ విధంగా maintenance కుగాను ఖర్చు పెడుతున్నప్పుడు, ఎప్పటికప్పుడు రోడ్లు మరమ్మతుచేసుకోవలసి వచ్చినప్పుడు, అప్పటికప్పుడు కంట్రాక్టర్లకు ఇచ్చేదానికన్నా ఒక permanent staff పెట్టుకొని పని చేయిస్తే దుబారాఖర్చు ఉండదు. దీంట్లో ఏమి పెద్ద engineering skill అవసరంలేదు. పెద్ద కాంట్రక్టర్లకు ఇవ్వవలసిన అవసరములేదు. ఇది మామూలు routine work, కనుక దీనికి ఒక permanent staff ఏర్పాటు చేసి నట్లయితే ఈరోజు Highways emplyees కు జరుగుతున్నటువంటి అన్యాయాలు జరుగకుండా పోయేదానికి వీలుంటుంది. తరువాత buildings విషయం వచ్చి నప్పుడు, schools కు, hospitals కు priority ఇవ్వవలసియుంటుంది. రోడ్ల

విషయములో నేనొక సూచనచేస్తున్నాను. గ్రామాలకు సంబంధించి, రోడ్లకుగాను, ఆప్రజలకు ఇదిగో మీకు ఇంత ఇస్తాము అనిచెప్పి ఆవిధంగా తాలూకాకు ఇంత, జిల్లాకు ఇంత, అని, వెనుకబడినప్రాంతాలకు కొంచెము ఎక్కువగాను budget లో కేటాయించితే బాగుంటుంది. ఆవిధంగా కేటాయించి, ఇంతఖర్చు ఈసంవత్సరం ఉన్నది, మాకుఉన్న డబ్బు ఇది, ఫలానాపనికి priority ఇస్తున్నాము, education కు ఇంత, దానికింత, దీనికింత ఇస్తున్నామని ప్రాంతాలకు కేటాయించినదాంట్లో మీరేమిచేసుకొంటారో చేసుకోండి అని ఆవిధంగాచేస్తే బాగుంటుంది. అప్పుడు చేసుకోకపోతే, ప్రజలదే తప్పు కనుక ఆవిధంగా చేస్తారని ఆశిస్తున్నాను.

THE HON. Sri N. SANJEEVA REDDI :—అధ్యక్షా, పదిమంది సభ్యులు ఈ డిమాండు గురించి మాట్లాడారు. కాని నేను ఆశించినంత constructive సలహాలు ఏమిరాలేదు. రాజుగారు మాట్లాడుతూ, వారిజిల్లాలో రోడ్లు సరిగాలేవని చెప్పారు. వారు lawyer కాబట్టి అక్కడ జడ్జికి building లేదని చెప్పారు. ఎంతమంది buildings లేని ఆఫీసర్లు వున్నారో బహుశా వారికి తెలియదేమో. చాలా జిల్లాలలో Judges కు buildings లేవు. ఇక్కడ కర్నూలులో, Capital రాకముందు, కలెక్టరుకుగాని, జడ్జికిగాని buildings లేవు. విశాఖపట్నంలో building Governor's Guest House గా పెట్టినారంటె అది Governor's residence మాత్రమేకాదు, ఎవరైన పెద్ద State guest వస్తే అక్కడ పెట్టడానికి వీలువుండాలి అనే ఉద్దేశంతోనే ఆ విధంగా పెట్టి, దాన్ని Circuit House అన్నారు. ఆ విధంగా కాకుండా, Governor's house అన్నట్లయితే, అది మాకు sealed off అయిపోతుంది. ఎవరైన Central Minister గాని మరెవరైనా పెద్దవారువస్తే, Governor గారి అనుమతితో తప్ప అక్కడ దించడానికి వీలుఉండదు. గవర్నరుగారి guests మాత్రం ఉండవచ్చును. గాని Government guest వస్తే వీలుండదు. కాబట్టి దాని circuit house అనడంలో advantage ఉన్నది. గవర్నరుగారు అక్కడ చాలారోజులు ఉండబోరు. ఏ కొద్ది కాలము మాత్రమే ఉండబోతారు. మిగతా కాలములో ఎవరైనా Central Minister గాని, ఇంకెవరైన State కు honoured guest వస్తే అక్కడ వారిని దింపడానికి వీలువుంటుంది. కాబట్టి purpose గా దాన్ని Circiut house క్రింద పెట్టుకొన్నాము. దానికి ఒక లక్ష, 50 వేల రూపాయలు ఖర్చుపెట్టామని అంటున్నారు. అదేమి పెద్ద మొత్తముకాదు. దానికి

Voting of Demands for Grants (Contd.)

Demand XXIV—Civil Works

SRI N. Sanjeeva Reddi] [29th July 1955

పెద్దగా ఏమి చేయలేదు. ఉన్న బంగళాకే మేడపైన, guest ఎవరైన వచ్చినప్పుడు దిగడానికిగాను ఒకగది add చేశాము. కొద్దిగానే ఖర్చుపెట్టాము.

తరువాత గుత్తిరోడ్డు widening గురించి చెప్పారు. దానికి ఏమి ప్రత్యేకంగా సమాధానం చెప్పడానికికూడ లేదు. అది Government of India వారు చేసింది. అది Provincial Highways క్రింద వున్నప్పుడు మన measurementsకు తగ్గట్లు వెడల్పు చేసుకొన్నాము. కేంద్రప్రభుత్వంవారు ఈ మధ్యన దాన్ని National Highways క్రింద convert చేసి దానికి కావలసిన డబ్బు ఇచ్చారు. వాళ్లుడబ్బు ఇచ్చినప్పుడు వాళ్ళ specification ప్రకారం చేయవలసి వచ్చింది కాబట్టి ఇప్పుడు పక్కల్లో వెడల్పు చేయవలసి వచ్చింది. లేకపోతే, మొదటే National Highways గా దాన్ని convert చేసిఉంటే వాళ్ళకు కావలసిన size ప్రకారం చేసి ఉండేవారము. మనకు ఈ patch work వల్ల ఏమి advantage లేదు. మధ్యలో వాళ్లు convert చేసినందువల్ల మనము ఈ patch work చేయవలసి వచ్చింది.

ఇద్దరు, ముగ్గురు మిత్రులు, బాపయ్యగారు, సాగి సూర్యనారాయణరాజుగారు మాట్లాడారు. అధ్యక్షా, మీకు తెలిసియే ఉంటుంది. గడచిన అసెంబ్లీలో, సాగి సూర్యనారాయణరాజుగారు, "విశాలాంధ్ర రాకపోతే నా ప్రాణాన్ని త్యాగంచేసుకొంటానని చెప్పారు." కనుక అలాంటి మిత్రుడు పోతాడేమోనని నాకు చాలా గాబరాగా ఉన్నది. మేము అసెంబ్లీకట్టినా, అంత ఘనంగా కట్టము. అసెంబ్లీ కట్టడం విశాలాంధ్రకు అడ్డమురాదు అని చెప్పుచున్నాను. మనకు విశాలాంధ్రే కావాలి. అందరి కోర్కెకూడ అదే. విశాలాంధ్రవస్తే కర్నూలు Capital కావాలని ఎవరు కోరడంలేదు. కర్నూలులోవున్న చిన్న child ను అడిగినా కూడ, మాకు ఇక్కడవద్దు, విశాలాంధ్రే సంపాదించండి అని చెప్పుతాడు. కర్నూలు వాళ్లు మునిసిపల్ సన్మానం ఎవరికి యిచ్చినాసరే విశాలాంధ్ర కావాలనే అందులో కోరుతున్నారు: కాబట్టి ఆ విధంగా అనుకోవలసిన అవసరంలేదు. ఒక చిన్న హాలు కడుతూవున్నాము. దానికి ప్రకాశంగారి పేరుపెట్టాము. సుందరయ్యగారు దానికి 30, లక్షలు, 40 లక్షలు ఖర్చుపెట్టబోతున్నామని చెప్పినా, estimated amount ఇప్పుడు 12 లక్షలకు increase అయింది. మొదట రు. 10.5 లక్షలే అనుకొన్నది. ఇప్పుడు 12 లక్షలకు increase చేయబడింది. ఇంక furniture వగైరాలకు 4, 5 లక్షలు కావచ్చు. ఏమైనప్పటికి, furniture, lighting అంతాచేర్చి,రు.20 లక్షలకు మించకుండా ఉంటుందని వారికి assurance

ఇస్తున్నాను. ఇలాంటి hall ఒకటి ప్రతిఊరులోను, అవసరమని అనుకొంటాను. యిప్పుడు యిక్కడ ఏదైనా Government function గాని, public function గాని పెట్టాలి అంటే Coles Memorial High School కో లేక Usmania College కో పోవలసి యుంటోంది. పెద్ద guest ఎవరైనా వస్తే ఒక dinner గాని, lunch గాని ప్రభుత్వము ఇవ్వాలంటే private buildings కు పోవాలి. ఇప్పుడు Guest House లో 50 మందికి సరిపొయ్యేంతటి ఒక గది తయారు చేసుకొన్నాము. కనుక ఇలాంటి ఒక చిన్న hall సినిమా hall లాంటిది. రు. 12 లక్షలతో కట్టడంవల్ల విశాలాంధ్ర ఆగిపోదు.

